ఆంధ్రసచిత్రవారపత్రిక



14-4-72

50 పైసలు



ఉత్తరాలు

కథలు

'వీర' అనే కథ అంతం చూపించలేదు. కథ చాలా బాగుంది, కాని అంతంలేదు. మీరు అలానే వదలివేసినారా తెలియదు.

వి. నేతాజి (సి.ఎ.బి.) 86/6
కేరాఫ్ 56 ఏ. పి. వో.

* * *

శ్రీ సంజీవరావు గారి 'వీర' కథ చదువుతున్నంతసేపు మానసికమైన ఆవేశము అదుపులో లేకుండా పోయింది.

లతీఫోద్దీన్ అహమద్ (సుల్తానాబాద్)

* * *

ఈ వారం పత్రికలో వీర, నిరుద్యోగి కష్టాలు... మంచిమనసులు కథలూ బాగున్నాయి.

కాకినాడలో అడ్రసు లేకుండా అప్పయ్య ఇల్లు, నిరుద్యోగి నిత్యానందం పనుకొట్టపటం హాస్యాస్పదంగా ఉంది. ఇంటర్వ్యూ సమయంలో సంభాషణలలో కొన్ని మాటలు నవ్విస్తాయి.

లేడీస్ వస్తున్నారు పెద్దలు, ఇస్తూకుంటూనూ, కాని తరవాతైనా పురుషులంకు చూస్తున్నారా ముఖచిత్రం విషయంలో.

సి.వి.విజయకుమార్, దేవేందర్,
శ్రీనివాస్, శంకర్, థామస్ (హైదరాబాద్)

ముఖచిత్రం

కొందరు పాఠకులీ మధ్య ఆంధ్రపత్రిక ముఖచిత్రాలలో స్త్రీలను చూసి విసుగెత్తుతుందనీ, మగవారి బొమ్మలు ముఖచిత్రాలుగా వేయమనీ రాస్తున్నారు. ముఖచిత్రాలు స్త్రీలవి వేసినంత మాత్రాన ముఖం ముడుచుకునే 'మగవారు' ఉన్న మనదేశంలో స్త్రీ పురుషుల సమానత్వం ఏ నాటికి చూడగలమో కదా.....!?

ఎవరి బొమ్మలైనా సరే చూడగానే ఆకర్షించేట్లు ఉండాలి— ఈసంగతి గుర్తుంచుకొని ముఖచిత్రాలు ఎన్నిక చేయమని మనవి.

ఎ.బి.ఆర్. ప్రసాద్ రెడ్డి, (గుంటూరు)

వ్యాసాలు

ఇటీవల కొత్తకాంగ్రెసులో సంభవించిన రాజకీయ పరిణామాలవల్ల కొందరు కేంద్రమంత్రులు కొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించవలసి వచ్చింది. అందువల్ల యేర్పడిన ఖాళీలను భర్తీచేయుటకు ప్రధానమంత్రి శ్రీమతిగాంధీ తమ మంత్రివర్గములో మార్పులు చేయ సంకల్పించియున్నారు.

ఇట్టి సమయాన నేనుకోరునదేమనగా ప్రస్తుత కేంద్రమంత్రివర్గములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కాబినెట్ మంత్రి హోదాలో ఒక్కస్థానము కూడ లేదు.

అవును, యిది నిజం!

డస్ట్ టీలలోకెల్లా త్వరితంగా ప్రగతి చెందేలా రూబీ డస్ట్‌ను తయారుచేసింది వీరే!


రూబీ డస్ట్: విలువయిన రుచి, యింపైన రంగు, వెనువెంటనే యిచ్చే ఆహ్లాదము; ఇతర డస్ట్ టీలలోకల్లా ఎన్నో ఎక్కువ కప్పుల టీ.

లిప్టన్

రూబీ డస్ట్


ఇండియాలో
త్వరితంగా
ప్రగతి సాధిస్తున్న
డస్ట్ టీ

ప్యాకెట్లలో వున్న
టీ మాత్రమే
తాజాతనము,
సువాసన
నిలిచివుండును.
LIPTON
లిప్టన్స్
అంటే
మంచిటీ





LRDC-7/72 TEL



అందువల్ల ఈసారియైనా ఈ లోపమును సరిచేసి కాబినెట్ హోదాలో మంత్రి పదవి నిచ్చెద రని యెదురుచూస్తున్నాను.

గుడిమెట్ల చెన్నయ్య, (మదరాస్)

ఓం నమఃశివాయ

"ఓం నమః శివాయ" అయిపోవడం ఉగాది సంచిక ప్రత్యేకత యనుకుంటా.

యు. సరస్వతి, (కాన్పూర్)

శ్రీమతి సరస్వతీగిరిగారి 'నమఃశివాయ' పద్యాలు అయిపోయినందుకు మాకు కలిగిన ఆనందం వర్ణించ లేనిది. తెలుగు భాషలో ఉన్న మరో నాలుగు అక్షరా లతో ప్రారంభించే కందపద్యం వంటిది పంపు తున్నాం. అదిగూడ చేర్చితే ఆ మహాకావ్యం సంపూర్ణ మవుతుందేమో!

కం. ఆయకారడవు ఏవిధాయగల
'క్ష' తప్ప నీకునేను శంకర
యెప్పుడు లేని వాడ నమః
శివాయంటి దయజూడుశివా!'

చాలాకాలంగా సాహిత్యసేవ చేస్తున్న ఆంధ్ర పత్రిక, ఇటువంటి యతి లేని పద్యాల ప్రచురణ వల్ల, 'మా అభిమాన పత్రిక' అని చెప్పుకోవటం సిగ్గు చేటనిపిస్తుంది. ఆమె (శ్రీమతి గిరిగారు) తమ భక్తిని వెల్లడించు కోవడానికి కందపద్యమే కావలసి వచ్చిందా? యతీ, ఛందస్సు అవసరం లేని గేయ రచన చేయవచ్చే?

'ం' తో మొదలెట్టడానికియతడొచ్చింది
:తో వ్రాద్దామంటే ప్రాసడ్డొచ్చింది.
ఈ పద్యంవ్రాస్తే కవిసామ్రాట్ బిరుదొచ్చింది!
ఇది చదివిన వాళ్ళకి నవ్వొస్తుంది. ఈ ఉత్తరాన్ని ప్రచురించకపోయినా మాకొచ్చే నష్టమేమీలేదు. మా అభిప్రాయం మీరు గ్రహిస్తే అదే పదివేలు సెలవు.

మోహన్, రమణ, (విజయవాడ)

ఉత్తరాలు

విట్టకేలకు—నమశ్శివాయకం (పు) పద్యములు పూర్తి చేయించి నందుకు పాఠకుల తరఫున మిమ్ములను అభినందించుచున్నాను.

బి. సీత, (రాంచీ)

ధర్మపథం

శ్రీ బులుసు వెంకటరమణయ్యగారి 'ధర్మపథం' శీర్షిక నన్నెంతో ఆకర్షించింది. ఆత్మ జాగృతిని కలి గించి, ఆత్మ వికాసమును పెంపొందించి, ఆత్మా నందమును పొందే వుపాయాలను అతి సరళమైన శైలిలో మనస్సునకు హత్తుకునేటట్లు వ్రాయడం ఒక కళ. మనిషిని మనిషిగా జీవించేటట్లు చేసి, ఆధ్యాత్మిక చింతనపై దృష్టి మరల్చుటకు యీ శీర్షిక యెంతయో తోడ్పడుతుంది. సాధారణముగా పత్రికలలో యిటువంటి శీర్షికలు అరుదుగా వుం టాయి. రాను రాను కేటాయించిన పేజి కూడా పూర్తిగా ప్రచురించకపోవటమువలన, ముందు ముందు, ఆ కొంచెము కూడా కరువవుతుందేమోనన్న ఆందో ళనతో, 'ధర్మపథం' పైన వున్న అభిమానాన్ని తెల్పుతున్నాను!

శ్రీమతి అత్తిలి కస్తూరిబాయి, (తిరుపతి)


సినిమా

శ్రీ నాగేశ్వరరావుగారు సెక్సు చిత్రాలను, ద్వంద్వార్థ పాటలను ఖండించాలనిచెబుతూ ఆనటుడు వారినే ప్రోత్సహించుచున్నారని కొందరు (విజయ వాడ) సోదరులు వ్రాసిరి.

ఇటువంటివి చాలామంది నటులు చేస్తూ ఉన్నారు. ఉదాహరణకు వరకట్నము నిషేధించాలని ఆయా చిత్రాలలో నటిస్తున్నారు. కాని వారు పవిత్రమైన ఆ ఉద్దేశ్యాన్ని విస్మరించి వారి కుమారులకి కట్నం తీసుకుంటున్నారు!

కావున విజయవాడ సోదరులు వ్రాసినది భావ్యంగా లేదని నిష్పాక్షికముగా వ్రాయుచున్నా.

శాంతిప్రియ, (గుంటూరు)



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 14-4-72
(శ్రీ పరీధావినామ సం॥ అధికవైశాఖమాస॥ శు పాడ్యమి

సంపుటము: 64 సంచిక: 34

స్థాపితము:
1908

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి. మద్రాసు - 1

విడిప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక


పార్టీ ఆధిపత్యం
నరసింహారావు
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి
బాబూ తమరు నన్ను బాదేస్తున్నారు
ప్రజలు
బాంకు ఉద్యోగులు
పాతదైనా ఇదివరకే మళ్ళీ తీసుకొంటున్నా గానీ
పరిశ్రమలు
పన్నులు
గరీబీహటావ్ నినాదంతో ఆయన ఎన్నికలలో గెలిచాడు మంత్రి అయిన తర్వాత ఆయన దారిద్ర్యం వదిలిపోయింది


దేశోద్ధారకుని 34 వ వర్ధంతి

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి 34 వ పుణ్య వర్ధంతి మార్చి 26 వ తేదీన మదరాసు, హైదరాబాదు, విజయవాడ ఆంధ్రపత్రిక కార్యాలయాలలో జరిగింది.

మదరాసు, విజయవాడ కార్యాలయాలలో సంపాదకీయ బృందం, కార్యాలయ సిబ్బంది పంతులుగారి చిత్రపటాన్ని పుష్పమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో అంజలి ఘటించారు.

హైదరాబాదు కార్యాలయంలో జరిగిన సభకి శాసన మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులు శ్రీయుతులు అనగాని భగవంతరావు, జలగం వెంగళరావు, భాట్టం శ్రీరామమూర్తి, మూర్తిరాజు, హయగ్రీవాచారి, బసిరెడ్డి, ఎం. ఆర్. శ్యామారావు, జి. రాజారామ్ గార్లు, పలువురు శాసన సభ్యులు, వేలూరి సహజానందం, తెన్నేటి విశ్వనాథం ప్రభృతులు, పెక్కుమంది అధికార, అనధికార ప్రముఖులు సభకి హాజరై పంతులుగారు ఆంధ్ర రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక, మత సంబంధమైన రంగాలలో చేసిన సేవలు నిరుపమానము, చిరస్మరణీయము అయినవని, ఆయన తెలుగు జాతి ఔన్నత్యాన్ని, వైశిష్ట్యాన్ని దశ దిశల వ్యాపింప జేసిన మహామనిషి, నిస్వార్థ సేవా నిరతుడు, ఆదర్శపురుషుడని తమ తమ ప్రసంగాలలో పేర్కొని జోహార్లర్పించారు.

విజయవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సభకి శ్రీ నండూరి రామమోహనరావు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ దిమ్మాలపాటి రామారావు, ఆకాశవాణి స్టేషన్ డైరెక్టర్ శ్రీ బి. రజనీకాంతరావు, ప్రఖ్యాత యోగాసన నిపుణుడు శ్రీ యశ్వంత్ సిన్హా, గ్రంథాలయోద్యమ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గార్లు తమ ఉపన్యాసాలలో పంతులుగారు ఆంధ్ర సాంస్కృతిక ప్రగతికి ప్రథమ సోపానాలని నిర్మించిన మహానుభావుడని, ఆయన దివ్య చరిత్ర ఆంధ్రదేశంలో 50 సంవత్సరాల సాంస్కృతిక చరిత్రకి ప్రతిబింబం అని చెప్తూ జోహార్లర్పించారు.



హైదరాబాదులో దేశోద్ధారక వర్ధంతి సభలో వేదికమీద ఆసీనులైన మంత్రులు సర్వశ్రీ అనగాని భగవంతరావు, బసిరెడ్డి, మూర్తిరాజు, వెంగళరావు, భాట్టం, మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి, ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాధం.

పెద్దకథ:



అరిటాకు-ముల్లు

గొల్లపూడి రాజ్యలక్ష్మి

జానకి నవ్వింది.

తల వారగా వంచి పళ్ళు కన్పించకుండా —పెదాల్ని అందంగా సాగతీసి శబ్దం కాకుండా నవ్వింది. నవ్వినపుడు బుగ్గలు ఎరుపు రంగులు పులుముకుని— సొట్టలు పడినయి.

ఆమె బుగ్గల నిగ్గులు చూస్తూ పరవశించాడు మూర్తి.

'నవ్వు నీలో కొత్త అందాల్ని సృష్టిస్తోంది జానకీ!' అన్నాడు.

'పొగడ్తలొద్దు. పొద్దుపోతోంది. ఇక నే వెళ్తాను.' వాచీ చూసుకుంటూ అన్నది.

'ఇది పొగడ్త గాదు. నిన్ను పొగిడి ప్రసన్న పరుచుకోవాలనే దురభిప్రాయం నాకులేదు!' కొద్దిగా చిన్నబుచ్చుకున్నాడు.

'యు.... సిల్లీమూర్తీ! నా అందం— నా అంతస్తు నాకు తెలుసు. అదేదో గొప్ప విషయమైనట్లు నాకు తెలియనట్లు కామెంట్ చేస్తుంటే విసుగ్గా వుంటుంది. కోపంగా కూడా వుంటుంది. ఇంక ప్రపంచంలో మాట్లాడుకొనే విషయాలేవీ లేనట్లు అల అంటుంటే కృతకం అనిపిస్తుంది.'

మూర్తి మౌనం వహించాడు.

'కోపం వచ్చిందా?'

'ఊహు!'

'రక్షించావు! నిన్నెలా ప్రసన్న పరచాలా అని హడలి చస్తున్నా!' నవ్వింది.

'నాపై నీకు ఇంత మన్నితమైన అభిప్రాయం వుందన్న మాట!' ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు.

'అబ్బ! అదిగో.... పిచ్చి విస్తరమాడుతున్నావు. ఇంక నేను వెళ్తాను బాబూ!' లేచి నిలబడింది జానకి.

మూర్తి దూరంగా ఎటో చూస్తూ వూరుకున్నాడు.

'నువ్వు కాసేపు వుంటావా? మంచిది! మళ్ళీ ఎప్పుడు కలుద్దాం?' అడిగింది జానకి

'ఆ ప్రశ్న నేనూ వేయవలసింది!' అన్నాడు నవ్వటానికి ప్రయత్నం చేస్తూ.

'రేపు ఆదివారం కదా! ఈ వారం నుంచీ అశ్రద్ధ పడిన పనులన్నీ రేపటికి సిద్ధంగా వుంటాయి! ఇంక ఇల్లు కదలాలంటే తగని బద్ధకం అనిపిస్తుంది. సోమవారం మళ్ళీ ఆఫీసు మొదలు! వీలుంటే మంగళవారం

అరిటాకు—ముల్లు

సాయంత్రం ఇదే టైముకు! సరేనా? బై బై.' హైహీల్సు టకటకలాడించుకుంటూ వెళ్లిపోయింది జానకి. ఆమె కనుమరుగయే దాకా చూసి నిట్టూర్చాడు మూర్తి.

పడమటి దిశలో క్రుంగిపోతున్న, సూర్యుడు బంగారు రంగును పులుముతున్నాడు మేఘాలకు. నెమ్మదిగా— ప్రశాంతంగా ప్రవహిస్తున్న నదిలో అక్కడక్కడ కొంగలు ఆహారాన్ని అన్వేషిస్తున్నాయి. గట్టు మీద కూర్చునివున్న మూర్తిలో చైతన్యమంతా ఘనీభవించినట్లు స్తబ్దత ఏర్పడింది.

'అనేకసార్లు తన మనసును గాయపరిచింది జానకి. అయినా ఆమె సాంగత్యాన్ని దూరం చేసుకోలేకపోతున్నాడు. సాయంత్రం అవుతూనే— ఆఫీసు నుంచి ఈ నదిఒడ్డుకు రాకుండా వుండలేని బలహీనత ఏర్పడిపోయింది. జానకి తప్పకుండా వస్తుంది! అనే ఆరాటం మనసును డోలికలా వూపి—హాయిని నింపుతుంది! జానకి ఆగమనంతో తనలోని ప్రత్యణువూ నవచైతన్యంతో పొంగిపోతుంది. ఈ భావాలన్నీ జానకికి విప్పి చెప్పాలనిపిస్తుంది. అందమైన సాయంత్రాలు ఆమెతో మాట్లాడుతూ గంటల కొద్దీ గడపాలనిపిస్తుంది. ఆమె కళ్లల్లోని మెరుపులో తన ప్రతిబింబం చూడాలనిపిస్తుంది. ఆమె మధురమైన మందహాసంతో జతకలపాలనిపిస్తుంది. కానీ.... ఇవేమీ చెయ్యలేడు తను. కాదు.... కాదు.... జానకి అవకాశమివ్వదు. ఎక్కడికక్కడ తన ఉత్సాహాన్ని—ఆరాటాన్నీ— ఆసక్తినీ—ఆరాధన్నీ తెంపేస్తుంది. ఏదో ఒక పుల్లవిరుపు మాటతో మనసు నీరసంగా మారిపోయి— చెప్పాలనుకున్నవన్నీ ఏ మూలకో పారిపోతాయి. అడగాలనుకున్నవన్నీ గుర్తే వుండవు! అంతా శూన్యం అనిపిస్తుంది. అంతమటుకు జగత్తు అంతా కొత్త అందాలతోనూ— వింతసోయగంతోనూ— పలకరిస్తున్నట్లు పులకరించే తనకు— ఆ క్షణాన చైతన్యం లేని జడపదార్థం అనిపిస్తుంది. సౌందర్య రహితమనిపిస్తుంది. జానకి ఎందుకలా వింతగా ప్రవర్తిస్తుందో తనకు అవగాహన కావటంలేదు. తనంటే ఇష్టంలేదేమో అనే సంశయం ఎన్నోసార్లు వేధించింది కూడా. ఇష్టంలేకపోతే ఎప్పుడు కనిపించినా— నవ్వుతూ ఎందుకు పలకరిస్తుంది? ఆ నవ్వులో ఎన్నో అర్థాలు కనిపిస్తాయి. అన్నిటినీ మించి జానకిని చూడకుండా—ఆమెతో సాయంకాలాలు గడపకుండా వుండలేని పరిస్థితి కొచ్చాడు తను. ఆమె వస్తానన్నరోజు కోసం— వెన్నెలకోసం ఎదురు చూసే చాతకపక్షిలా ఎదురుచూస్తాడు. జానకి వచ్చే టైము దగ్గర పడుతున్నకొద్దీ— గుండె స్పందిస్తుంది. మనసు పులకరిస్తుంది, వూహలతో వుక్కిరిబిక్కిరిఅవుతుంది. ఇవన్నీ ప్రేమ లక్షణాలు కావా? ఎందుకు కావు? జానకిని మనసా వాచా ప్రేమిస్తున్నాడు. ఆమె కిష్టమైతే పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాడు. ఇవాళకాకపోతే రేపైనా ఆమెతో ఈ విషయాన్ని చెపాలి. ఆమె అభిప్రాయం తెలుసుకోవాలి.' అనుకున్నాడు ధృడనిశ్చయంగా మూర్తి. మనసు తేలికపడింది. హుషారుగా లేచి ఈల వేసుకుంటూ ఇంటి ముఖం పట్టాడు.

* * *

'ఊ!.... ఇంతకీ నీ వెంట మూర్తిని కుక్కలా తిప్పుతున్నావన్న మాట!' అన్నది సశిని.

'తిప్పటంలేదు! తిరుగుతున్నాడు' అన్నది సవరింపుగ జానకి.

"ఏద్దైతేనేం? ఇది మంచిపని కాద మ్మాయ్! నీ కిష్టమైతే ఇష్టమైనట్టు వుండు. లేదా నీ మనసులోని అభిప్రాయాన్ని క్లియర్‌గా చెప్పేయ్. అబ్బాయ్! ఇదీ సంగతి!! అని. అంతేగాని ఈ ముసుగులో గుద్దులాట ఎందుకు?"

"ముసుగులేదూ— ఏమీలేదు. ఎప్పటికప్పుడు ఉతని మాటల్ని త్రుంచివేస్తూ, 'నాకాట్టే నీ మాటలు ఇంపుగా లేవు.' అని తెలియ జేస్తూనే వున్నాను. పూర్‌ఫెలో! అర్థం చేసుకోడే?"

'నేనొకటి చెప్తాను వింటావా జానకీ?'

'వింటూనే వున్నాగా!...... చెప్పు!'

'నిన్ను అంత పిచ్చిగా ఉతను ఆరాధిస్తుంటే— కాదనటమెందుకు? ఉలాంటివాడినే చేసుకుంటే సుఖపడతావు కూడా!'

జానకి ముఖం ఎరుపురంగు పులుముకుంది. కళ్లల్లోకి తీవ్రత వచ్చేసింది.

'ఆ చవటాని చేసుకుంటే జీవితంలో థ్రిల్ చచ్చి వూరుకుంటుంది. అంతకంటే ఇలానే వుండిపోవడం హాయి!'


"అతనితో స్నేహం ఇంక పెంచుకోకుండా వుండటం శ్రేయస్కరం. ఈసారి కలుసుకున్నప్పుడు కుండబద్దలు కొట్టినట్లు కాక— కాస్త నెమ్మదిగా చెప్పు. అతనంటే నీ కయిష్టమని— షాక్ కాకుండా...'

'షాకా—పాడా! నేనుకాకపోతే మంరొకరు. చూస్తాందు ఈ మగవాళ్ల కల్లబొల్లిమాటలు నమ్మేదెవరు? అతివినయం నటిస్తూ— ప్రేమ ఒలకబోస్తూ మొదట్లో ఆకాశానికెత్తేస్తారు. ఈ ఆడపక్షులు కాస్త తబ్బిబ్బు పడగానే— అవసరాలు తీర్చుకొని నీ గతినీదే అంటూ కట్నాల పెద్దమ్మల్ని బుద్ధిగా ఒప్పేసుకుంటారు. ప్రేమమైకం తగ్గగానే తన జీవితం వో ప్రశ్నార్థకంగా కాగా— ఆ ఆడదానికి లోకం నీతిపాఠాలు వల్లెవేస్తుంది. 'ముల్లు అరిటాకు మీదపడ్డా— అరిటాకు ముల్లుమీద పడ్డా......' అంటూ. చివరకు చావును వరించటమో— లేక ఏ అనుమానపు జబ్బుగల మగవాడిచేతిలోనో పడి జీవచ్ఛవంలా బ్రతకటమో— ఇదే కథ! ఇదే ఇక్కడి ఆడదాని జీవితం!'

ఆవేశంగా మాట్లాడుతున్న జానకిని చూసి, నళిని నెమ్మదిగా నవ్వింది.

"నువ్వు కేవలం ఒకే దృక్పథంలోంచి చూస్తున్నావు—జానకీ. మగవాడికీ వున్నది కథ! మంచిగానీ చెడుగానీ— ప్రతిమనిషి జీవితంలో తప్పకుండా వుండి తీరుతాయి. ప్రకృతి దృష్ట్యా అయితేనేం— సంఘం అంటగట్టినదయితేనేం— ఆడది బలహీనురాలు అన్నారు. సుకుమారి అన్నారు. స్త్రీ కాలుజారితే ఆ ప్రభావం ఆమెమీద తీవ్రముగా వుంటూంది. అదొక్కటే లోపం. అదొక్కటే ఆమె జీవితం మీద పెద్ద అఘాతం సృష్టిస్తుంది. ఇప్పుడిప్పుడు స్త్రీ మేలుకొని జాగ్రత్త పడుతోంది. మగవాడికన్నా ఆడది ఎందులోనూ తక్కువగాదు అని నిరూపిస్తున్నారు. ముందు ముందు ఆడదానికి గొప్పప్రగతి కనిపిస్తోంది. నేననేది ఏమిటంటే ఒకరి ఆనందం—మరొకరి దుఃఖం కాకూడదని. మగవాళ్ళంతా కఠినులుకారు. ఆడవాళ్లంతా అబలలు కారు. అటూ—ఇటూ వుంటారు. హృదయం అన్నది అందరికీ వుంటుంది!"

"చూడటానికి మూగదానిలా కూర్చుం



టాప్రా—కానీ ఫర్వాలేదు. నువ్వూ ఆలోచిస్తావు" అన్నది జానకి నవ్వేసి.

'చెప్పానుగా!— ఆలోచించే శక్తి ప్రతి వాళ్లకూ వుంటుంది. అయితే పంథాలు వేరు.'

జానకి మాట్లాడలేదు. ఏదో ఆలోచనలో పడింది. చల్లదనాన్ని పులుముకున్న సాయం సంధ్య మనోహరంగా వుంది. జాజి పందిరి నిండా పువ్వులు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. కమ్మని సువాసనను మోసుకొస్తోంది గాలి. మంచంమీద వెనక్కివాలి ఆకాశంలోకి చూసింది నళిని. విరిగిపోయిన పాలులా తమాషాగా వుంది ఆకాశం.

"ఇంతకీ తప్పంతా నా దంటావు?" అన్నది జానకి వున్నట్టుండి.

జానకివైపు తిరిగి నవ్వింది నళిని.

"తప్పొప్పుల ప్రసక్తే మొచ్చిందిప్పుడు? తెలిసీ ఒక మనసును గాయపరచ వద్దన్నాను. సారీయ్! ఆ ఇంక విషయం వదిలేద్దాం!"

"అలా వీల్లేదమ్మాయ్! నాచేత అంతా వాగించి— ఆ విషయం ఏదో వో కొలిక్కి రాకుండానే వదిలేస్తే ఎలా? 'మంగళవారం సాయంత్రం కలుద్దాం' అన్నాను. కలవాలా అక్కర్లేదా?"

"బాగుంది. అది నువ్వు ఆలోచించుకోవాలి. మీ స్నేహం పూల పరిమళంలా భాసించాలంటాను — చెడుపరిణామాలకు దారి తీయకుండా. నే చెప్పేది అదొక్కటే. ఒకరిపై ఒకరికి సదభిప్రాయం— గౌరవం వుండాలి. అదే లోపించింది నీలో. నీతో పదిసార్లు మాట్లాడ్డాడని— నీతో తన గోడు చెప్పుకుంటాడని—నువ్వంటే వెంపర్లాడే అతను నీకు లోకువ. నా కెందుకో అత నంటే సానుభూతి కలుగుతోంది జానకీ! చాలామంచి వాడిలా అనిపిస్తున్నాడు."

"నువ్వో పిచ్చి మొద్దువి! నీకు అంతా మంచిగానే కనిపిస్తుంది."

"ఈ విషయాలు మీ యింట్లోవాళ్లకి తెలుసా?"

"ఇందులో ఏముందని తెలియటానికి?"

జానకి నిబ్బరానికి వింతగా చూసింది నళిని.

"ఇంక వెళ్తాను నళినీ! పొద్దుపోతోంది"

"వుండు! సన్నజాజులు కోసి ఇస్తాను." అంటూ లేచింది నళిని.

"చెట్టుకే వుండనివ్వు.... అందంగా

అరిటాకూ—ముల్లూ

వున్నాయి" అన్నది నవ్వి.

"రేపొద్దున రాలిపోయేవేగా!"

"పుష్పించివున్న కాసేపూ— పరిమళాన్ని వెదజల్లుతాయి. అది చాలదూ?"

"నిన్ను మాటలతో గెలవటం కష్టమే జానకీ!"

'మాట్లాడటం చేతగాదంటే సరిపోదూ'

"అబ్బ! సరేతల్లీ..... ఒప్పుకుంటున్నాను."

నవ్వుకున్నారిద్దరూ.

* * *

పచ్చగడ్డిమీద ఓరగా పడుకుని— నది లోకి పుల్లపెడ్డలు విసరేస్తున్న మూర్తిని ఒక్కక్షణం ఆగి చూసింది జానకి. తనూ మెల్లిగా కూర్చుంటూ—

"ఏమిటంత దీర్ఘాలోచన?" అడిగింది.

ఉలిక్కిపడి వెనుదిరిగిచూసి— సరిగ్గా కూర్చున్నాడు. తలవంచి గడ్డిపరకలు పీకుతున్న మూర్తి ధోరణి ఆమెకు వింతగా తోచింది.

"ఏమిటి మూర్తీ— మౌన వ్రతం పట్టావు" అన్నది మళ్లీ.

"జానకీ! నేనొకటి అడుగుతాను — సూటిగా చెప్పు! నన్ను గురించి నీవేమనుకుంటున్నావు?" అన్నాడు ఆమె కళ్లల్లోకి చూస్తూ. అతని కళ్లల్లో ఏదో పట్టుదల గోచరిస్తోంది.

"వున్నట్టుండి అలా అడుగుతున్నావేం?"

"జానకీ... నీకు పుణ్యముంటుంది— మాట తప్పించకు!"

"అయితే విను, నేనింకా ఏమీ అనుకోవటం లేదు."

"ప్లీజ్.... జానకీ...." దీనంగా వున్న అతని ముఖం ఆమెలో జాలికి బదులుగా కోపాన్ని రగిల్చింది.

"మిస్టర్ మూర్తీ! ఏమిటి నీ అభిప్రాయం"

వింతగా చూశాడు మూర్తి "అంటే?"

"అమాయకురాలైన ఆడపిల్లతోనాల్గు రోజులు స్నేహం చేసి — అదింకా బలపడకముందే — 'నా గురించి నీ వుద్దేశ మేమిటి?' అంటూ ఈ డొంక తిరుగుడు ప్రశ్నలేమిటి?' నిలదీస్తున్నట్టుగా అడిగింది.

గుడ్లప్పగించి ఆమెవంక చూస్తుండి పోయాడు.

"మంచిది మూర్తీ!— నాదే పొరబాటు. నువ్వు ఒక మగవాడివనీ— నీది ఒక మగ బుద్ధి అనీ— మరిచిపోయి నీతో కలిసి తిరిగాను. అయినా మించిపోయిందేమీ లేదు. ఇప్పటికయినా నీ బుద్ధి బైటపెట్టావ్. నిర్మలమైన మనస్సుతో చేసే స్నేహమే ఎక్కువ కాలం నిలబడుతుంది.' నీలా ఇలాంటి కుచ్చితమైన ఆలోచనలు కడుపులో పెట్టుకుని పైకి అమాయకత్వం నటించే మగాళ్లంటే నాకు పరమ అసహ్యం! ఏం? ఆడదానితో మామూలు స్నేహం. పనికి రాదా? ప్రేమమైత్రం వుంటేనే గానీ అది శోభించదా?"

'చాలు జానకీ! ఇంకేం చెప్పవద్దు!' వణుకుతున్న స్వరంతో అస్పష్టంగా అన్నాడు.


అతని ముఖంలోకి చూసింది.


"అరె! అదేమిటి? ఎందుకలా తెల్ల ముఖం వేస్తావు? పుస్తకాలు అన్నావా? తప్పుచేసినప్పుడే—దానివల్ల కలిగే కష్ట నిష్టూరాలను— భరించే శక్తి కూడా కలిగి వుండాలి. జీవితంలో ఎదురుదెబ్బలు ఎంత ఎక్కువగా తింటే అంత రాటుదేలుతాడు మనిషి. ఈ అనుభవంతో— నువ్వు మళ్లీ ఇలాంటి పొరపాటు పనులు చేయకుండా వుండు!" అన్నది ఆజ్ఞాపిస్తున్నట్టే.

మూర్తి అంతరంగంలో అలజడి మొదలైంది. హృదయం మూలుగుతోంది.

"ఇది పొరపాటా జానకీ?.... జానకీ ఎందుకిలా నన్ను చిత్రవధ చేస్తావు? నేను నీకేం అన్యాయం చేశాను? ప్రేమే నేరమా? నేనేం నిన్ను మభ్యపెట్టలేదు. మోసగించ లేదు. కళ్లుగప్పి నా అవసరాలు తీర్చుకోవాలని— తొందరపడలేదు. నిష్కల్మషంగా మనసు విప్పి చెప్పి నీకు అంగీకారమైతేనే— నిన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడితేనే నా జీవితాన్ని సాఫల్యం చేసుకోవాలనుకున్నాను. ఇది తప్పా? దప్పికొన్న— కుచ్చితం అంటారా? జానకీ! ఎంత అమానుషంగా అర్థం చేసుకున్నావు! ఎంత నిర్దయగా మాట్లాడుతున్నావు!! చాలు జానకీ—చాలు. ఈ అఘాతం చాలు నాకు!" పైకి అనాలనే ప్రయత్నం విఫలమయింది. పెదవులు మరింత బిగుసుకు పోయినయ్. నరనరాల్లో—నిస్సత్తువ. కళ్లముందు అలుపు

విదేశపు రేడియోలలో మాత్రమే ఉండే సదుపాయాలన్నీ నెల్కో కప్రీలో మాత్రమే ఉన్నాయి అంటే మీరు నమ్ముతారా?





బ్యాటరీలు ఏ కండిషన్‌లో వున్నవి చెప్పే ట్రాన్సిస్టర్ రేడియో
దీని ఫ్రీక్వెన్సీ సెపరేషన్ మెకానిజమ్ ఎంత బలహీనమైన స్టేషన్ అయినా స్పష్టంగా వినబడేలా చేస్తుంది.
దీని లోపలి నిపుణమైన సర్క్యూట్ స్వచ్ఛమైన, స్పష్టమైన శబ్దాన్ని ఇస్తుంది.
అవును, నెల్కో కప్రీలో విసే అనుభూతి వేరుగా వుంటుంది. ఎందుకనంటే, మామూలు ట్రాన్సిస్టర్‌వలెగాక, కప్రి వేరుగా చేయబడింది.
ఒకసారి వినండి. ఆతేడా మీకు స్పష్టంగా కన్పిస్తుంది.

రూ. 385/-
స్థానిక పన్నులు అదనం

4 బ్యాండ్ల నెల్కో కప్రీ

టాటావారి ఉత్పత్తి

ది నేషనల్ రేడియో & ఎలెక్ట్రానిక్స్ కం. లిమిటెడ్
బొంబాయి ● కలకత్తా ● ఢిల్లీ ● మద్రాసు

Creative Unit

కారం: వున్నపాటుగా తనెక్కడికో అగాధానికి విసిరేసినట్లు ఒణుకు—ఇన్ని భావాల దుర్భ స్థాణువులా కూర్చుండిపోయాడు మూర్తి.

జానకి దూరంగా నదిలో వంటి కాలు తపస్సు చేస్తున్న— కొంగలవైపు చూస్తూ కూర్చుంది. చల్లనిగాలి ఆమె ముంగురులను ముఖం మీదకు తోస్తోంది. పాలరాతి నునుపుదనంతో మెరిసిపోతున్న ఆమె చెంపల మీద అందంగా నృత్యం చేస్తున్నాయి ముంగురులు. ఆమెవంకే చూస్తున్న మూర్తి మూగగా అనుకున్నాడు.

"జానకీ! నీ ఎదుట నేను మూగవాడినైపోతాను. చెప్పాలనుకున్నవన్నీ ఏ మూలకో పారిపోతాయి. నేను పిరికివాడిని. అందుకే నువ్విలా చులకన చేసి మాట్లాడుతున్నావు."

జానకి హఠాత్తుగా అతనివైపు తిరిగి "గుడ్‌బై మూర్తీ! నీకేకాదు— నీ స్నేహానికి కూడా. ఇక ముందైనా ఆడపిల్లల విషయంలో కేర్‌ఫుల్‌గా వుండు" అంటూ లేచి నిలబడింది.

మూగగా ఆమెవైపే చూస్తుండిపోయాడతను. జానకి వయ్యారంగా నడుము తిప్పుతూ వెళ్ళిపోతోంది. మూర్తి గుండె మండిపోతోంది. వళ్ళంతా ముచ్చెమటలు పోసినయ్.

"జానకీ.... ఇది మన ఆఖరి కలయికా? ప్లీజ్ జానకీ! నువ్వెంత దులపరించుకున్నా నిన్నసహ్యించుకోలేని దుస్థితిలో వున్నాను నేను. నిన్ను ప్రేమించటమేగానీ— ద్వేషించలేని స్థితినాది. వెళ్ళిపో జానకీ..... వెళ్ళిపో! నీ ఆశలు ఊహాలు ఎంతో ఎత్తయినవి. అవి ఆకాశపు అంచున విహరించేవి. అవి నేనందుకోలేనివి. అవి నేలమీదపడ్డా కూలి పోకుండా వుండాలని కోరుకుంటున్నాను. నీ ఆశయాలు పండి— నువ్వు సుఖంగా వుండాలని కోరుకుంటున్నాను. నాది భగ్న ప్రేమ.. గుడ్డిప్రేమ. నీపై అభిమానాన్ని పెంచుకుంటున్నప్పుడే నీ వుద్దేశాల్ని గ్రహించాల్సింది. నీ ఆలోచనల్ని అర్థం చేసుకోవాల్సింది. సంఘంలో ఒక విలువ వున్న వుద్యోగస్థుడిని. కాస్తో కూస్తో పరపతి వుంది. అనాకారినికాదు. అన్నిటినీమించి కట్టుకున్న భార్యను సుఖపెట్టగల స్థోమతు వుంది, మనసు వుంది. ఈ అహమే నా

అరిటాకు—ముల్లు

కళ్ళకు పొరలు కప్పింది. నువ్వు తిరస్కరించవనే భరోసా నిచ్చింది. నీ పట్ల నా ప్రేమకు వూపిరి పోసింది. ఇప్పుడు నువ్వు కనువిప్పు కలిగించావు. అహంకారంతో ఏదీ అందుకోలేనని— కొట్టినట్లు చెప్పావు.'

అతని కనులముందు జానకి రూపం అదృశ్యమైంది. సమస్తమూ పోగొట్టుకుని సర్వశక్తులా వుడిగిపోయిన వాడిలా అలా చాలాసేపు కూర్చుండిపోయాడు మూర్తి.

* * *

"వెరీగుడ్ నళినీ! పెళ్ళికూతురివవుతున్నావన్నమాట!" నవ్వుతూ అంది జానకి

"కాకపోతే తప్పేట్టు లేదు!"

"అంటే?"

"అవును..... ఇంకా కొన్నాళ్ళపాటు స్వతంత్రంగానే వుందామనుకున్నాను. కానీ, అన్నయ్య, వదినల బలవంతంతో ఒప్పుకోవాల్సి వస్తోంది."

"అదేమిటే? మధ్యన వాళ్ళ బలవంతం దేనికి?"

"అతను చాలా నిదానస్తుడట! మంచివాడట!— కాస్తో కూస్తో ఆస్తిపాస్తులున్నాయట!"

"నాన్సెన్స్! ఎంతసేపూ డబ్బూ... సంపాదన! ఇదేనా మనిషికి కావాల్సింది? ఇద్దరి మనసులు కలవాలి! ఒకరంటే ఒకరు పడి చావాలి. అప్పుడే ఆ జీవితం ఎంతో తియ్యగా వుంటుంది."

"నువ్వన్నది రైటే! కానీ ఆ పడి చావటం అన్నది ఎన్నో నాళ్ళు వుండదు. దరిద్రం— ఆకలి— పస్తులు— ఒకరిపై మరొకరికుండే ప్రేమ— మమకారాల్ని సమూలంగా తినేస్తాయి. మరి ప్రేమ కూడు పెడ్తుందా? నన్నడిగితే కడుపు నిండా తిండివున్న వాళ్ళకే ప్రేమ అలంకారంగా వుంటుంది."

"నా... అయితే అతనికి ఎంత మొక్కుబడి ఇవ్వాలి?"

"ఇంకా అందాకా రాలేదుగా!" నవ్వింది నళిని.

"ఆ మాట అనటానికి నీకు సిగ్గు వేయటంలేదూ?"

"సిగ్గుపడినా చేసే దేముంది? నువ్వన్నట్లు ఆ మొక్కుబడి చెల్లిస్తేగానీ— మోక్షం లేదుగా!"

"ఏం— అంతమోక్షం లేకపోతే బ్రతకలేవా?"

"బ్రతకలేనని కాదు— రక్షణవుండదు!"

"ఎందుకుండదు? ఎంతమంది ఆడవాళ్ళు వంటరిగా జీవించటం లేదు?"

"నువ్వెన్నైనా చెప్పు జానకీ!— అది అనుభవంలో చాలా కష్టం! దానికెంతో గుండె ధైర్యం కావాలి. నీకున్న ఆత్మవిశ్వాసం— స్థైర్యం నాకు లేవు. అన్నయ్యనీ— వదిన్నీ 'నా పెళ్ళి విషయం నాకొదిలేయండి!' అని గట్టిగా అడగలేకపోతున్నాను."

"ధైర్యే— సాహసే లక్ష్మీ' అన్నారు. ప్రయత్నం చెయ్. నీ కాళ్ళమీద నువ్వు నిలబడు. ఇప్పుడు మొతకతనంతో తల వంచి— చేసుకునే వాడికి లంచమిచ్చి . . . ఎందుకు? లక్షణంగా తనని పెళ్ళిచేసుకుని— తన జీవితానికి ఆలంబనగా నిలచి— తన అవసరాల్ని తీర్చి— తన ఇంటికి ఓ కాపలా కుక్కలా పడి వుండటానికి! అబ్బ! ఈ కట్నాల మాట నా చెవినబడిందంటే— వంటికి కారం రాచుకున్నట్లనిపిస్తుంది. తీసుకునే వాళ్ళను వరసగా నిలబెట్టి షూట్ చేద్దామన్నంత పిచ్చికోపం వస్తుంది. స్కూల్ ఫైనల్ పాసయితే చాలు! ఇంకా మగాడికి కట్నంతో పిల్ల నివ్వటానికి సిద్ధమవుతారు. కాబోయే భార్యను పోషించే స్తోమతుందా లేదా? అనే ఆలోచన వుండదు! ఇంతగుడ్డిగా ఎందుకు ప్రవర్తిస్తారో అర్థం కాదు."

"అర్థమైనా ప్రయోజనం లేదుజానకీ! అవివేకమూ— నిస్సహాయత— దారిద్ర్యమూ— సంఘభీతీ— వీటి వలయంలో పడి— మనిషి పిచ్చివాడిలా మారిపోతున్నాడు. ఎక్కడికక్కడ తన బాధ్యతల్ని వదుల్చుకోవాలన్న తపనలో— దానివల్ల కలిగే ఫలితాలను అంచనా వేసే పరిస్థితిని దాటిపోతున్నాడు. ఇప్పటి ఈ సంఘం— ఈ ఆచారాలు— అలవాట్లు మారాలంటే మరో వీరేశలింగమో— మరో మహాత్ముడో . . . ."

"పుట్టా లంటావు? నువ్వా— నేనా మనలాంటి వాళ్ళా— ఆ పుట్టబోయే మహాత్ములకోసం చేతులు ముడుచుకుని

ఎదురు చూడాలంటావు? అంతేనా? మనలాంటి ఆడవాళ్ల జీవితాలు నాశనమై పోతున్నా— మనం చేయగలిగేదేమీ లేదన్నమాట? ఆ మహాత్ముడెవరో పుట్టి పెరిగి— సంఘాన్నుద్ధరించేస్థితికి వచ్చేసరికి మనం ఎన్నిసార్లు పుట్టి— గిట్టాలో. ఎందుకీ వూక దంపుడుమాటలు నళినీ? చేతవుంటే మన జీవితాల్ని మనమే సరిదిద్దుకోవాలి!— లేదా అన్నిటికీ తలవంచి, మన జీవితాల్ని— భవిష్యత్‌నూ— చుట్టూవున్న వాళ్లకు వప్పజెప్పి— ఫలితంకోసం ఎదురు చూడకుండా— బ్రతకటం నేర్చుకోవాలి. ఎవరో వచ్చి ఏదో చేస్తారట— నిరీక్షించటంలో ఎంతో సోమరితనం వుంది."

"నువ్వు వట్టి ఆవేశపు ముద్దవు జానకీ! నువ్వూ—నేనూ తెగించినంత మాత్రాన తెగిపోయే సమస్యకాదిది!"

"నేనూ నువ్వేకాదు. ప్రతిఆడపిల్లా తనకుతాను సొంతంగా ఆలోచించుకోవాలి. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కోవాలి. చక్కని సమయస్ఫూర్తితో తన జీవితాన్ని తానే చక్కదిద్దుకోవాలి. అప్పుడే ఈ దురాచారాలన్నీ సమసిపోతాయి. ఆడవాళ్ల జీవితాలు వెలుగులోకి వస్తాయి."

"నువ్వు చెప్పేటంత తేలికకాదు ఈ సమస్య. అందరికీ ఒక్కలాంటి మనస్తత్వమే వుండదు కదా!"

"నువ్వీ పిరికి పాఠాలు మానేసేయి నళినీ! ఎప్పుడూ ఏవేవో భయాలు చుట్టూ అల్లుకుని ఎందుకలా బెదిరిపోయి మాట్లాడతావు? నువ్వు నీకోసం బ్రతకాలి నళినీ!" తీవ్రంగా అన్నది జానకి.

నళిని నవ్వింది.

"అబ్బ! ఇంక ఆ టాపిక్ వదిలేద్దాం! కోపాన్ని కూడా వదలగొడ్దాం!" అంటూ,

జానకీ నవ్వుతూ— "నీకు బుర్ర వుందిగానీ— ఆలోచించటానికి బద్దకం! కాని ఆలోచనలే మెదడుకు పదును పెడతాయి— తెలుసా?" అన్నది.

"ఔనౌను! వెర్రి మొర్రి ఆలోచనలు ఎక్కువగా చేస్తే పిచ్చి ఎక్కుతుందనీ తెలుసు!"

ముక్కు పట్టుకుని వూపుతూ— "కొంటెపిల్లా!— ఎదటివాళ్లని బోల్తా కొట్టించటం నేర్చావు!" అంటూ గలగల నవ్వింది జానకి.

"అమ్మయ్య! ఇప్పుడు మామూలు మూడ్‌లోకి వచ్చావు! ఊఁ . . . ఇంతకీ నీ ప్రేమికుడు ఏమంటున్నాడు?"

"విషాదగీతాలు పాడుకొంటూ— భగ్నజీవి అయిపోయి— దేవదాసు ఫోజులన్నా వేస్తూ వుండాలి!— లేదా పెళ్లికొడుకై— పీటల మీద కూర్చునేందుకు సిద్ధమవుతూ అన్నా వుండాలి! శలవుపెట్టి— ఎటో వెళ్లాడు. కనిపించటం లేదు."

"మరి నువ్వేం చేయదల్చుకున్నావు?"

"రెండు పూట్లా భోంచేయ దల్చుకున్నాను."

"అదికాదు . . ."

"ఏదికాదు?— ఏమిటీ పిచ్చి ప్రశ్న? ఏం చేస్తాను?"

"అబ్బ! నువ్వలా కోపంగా మాట్లాడతే . . . ."

"కోపం కాదు నళినీ . . . బాధ! నువ్విలా పసిపిల్లలా ప్రవర్తిస్తుంటే బాధగానే వుంది!"

తెల్లబోయింది నళిని. — "నేనేం చేశాను?" అంటూ.

"కాకపోతే ఏమిటి? మూర్తి తప్ప నా కింక ప్రపంచమే లేదా? భవిష్యత్తే లేదా? జీవితమే లేదా?"

"వుంది కనుకనే ఏం చేస్తావంటున్నాను?"

"ఏం చెయ్యాలో ఇంకా నిర్ణయించుకోలేదు."

నళిని మాట్లాడలేదు. జానకి ఆమెను చూసి నవ్వుతూ— భుజంమీద చెయ్యివేసి— 'కోపం వచ్చిందా నళినీ?' అన్నదిమెల్లిగా.

ఆశ్చర్యంగా చూసి —'కోపంఎందుకు?' అన్నది.


'క్షమించు నళినీ! నాది కొంచెంతీవ్ర స్వభావం! కూడదనుకుంటూనే ఆవేశానికి లోనౌతాను.'

'నీమాటలు—నీమనస్తత్వం నాకుతెలుసు. నీమాటలు నాలో ఆలోచనల్ని రేపుతాయి. అందుకే మధ్యలో మౌనంగా వుండిపోతాను.'

నళినివైపు అభిమానంగా చూస్తూ నిట్టూర్చింది జానకి.

* * *

పదిరోజుల తర్వాత నళిని— జానకిఇంటికొచ్చింది. ఆరు బయట వేపచెట్టు క్రింద



అరిటాకు-ముల్లు

మంచంమీద చేతుల్లో గడ్డం వుంచుకుని కూర్చున్న జానకిని చూస్తూ—

'హలో–జానకీ!' అంటూ పలకరించింది.

తపోభంగమైన మౌనిలా ఉలిక్కిపడి చూసింది జానకి.

'నువ్వా? రా...రా.. ఇలా కూర్చో. ఏమిటిలా దారితప్పి వచ్చావు?' అన్నది నవ్వు తెచ్చుకుంటూ.

జానకి ప్రక్కన మంచంమీదకూర్చుంటూ 'అబ్బ!ఇక్కడ ఎంతహాయిగావుంది జానకీ! ఆందులోనూ మీ ఇంటిముందున్న ఈవేప చెట్టు చల్లని గాలితో సేద తీరుస్తోంది.' అన్నది — ఆమెకళ్ళల్లోకిచూస్తూ.

'ఏదైనా మనం అనుకోవటంలో వుంది. మనసులో ప్రశాంతంగావుండి—ఉత్సాహం పురకలు వేస్తున్నప్పుడు—ప్రపంచమంతా సుందరంగా—నూతనోత్తేజంతో మెరిసి పోతు న్నట్టూ— ఈ సృష్టంతా మనకోసమే జరుగుతున్నట్టు అనిపిస్తుంది. అదే దెబ్బ తిన్న మనసైతే— తనమీద రోత—ప్రపం చంమీద కసి— ప్రకృతిలోని ప్రత్యణు వులో ఏదో నీరవత గోచరిస్తుంది. తను కష్టజీవి అనీ—మిగతా అంతా అదృష్టవంతు లనీ—ఇంకా అనేక రకాలయిన భావాలు. ఇంతకీనేను చెప్పేదేమంటే—మన మనసు లోని భావాలే—కళ్ళకలాగ కనిపిస్తాయి' అన్నది ఆలోచనగా.

నళిని మౌనంగా —జానకివంకచూసింది.

లేతగులాబీరంగు చీర—నల్లజాకెట్టు—నాలుజడ—జడలో తెల్లగులాబీ ... అదీచెవికి పక్కగా. ఆపోజులో జానకి మూర్తివంతంగా ఆర్టిస్టు శ్రద్ధతో గీసిన బొమ్మలా—కనుల నాకట్టుకుంటోంది. 'ఇంత చక్కని జానకిలో—ఎంత విపరీతమైన భావాలో...' అనుకుంది నళిని.

'వారంరోజుల్నించీ—ఆఫీసుకెళ్ళటం లేదా నువ్వసలు?' అడిగింది.

'అవును! ఏం అలా అడిగావు?'

'మరేంలేదు. రోజూ ఆఫీసుకెళ్తూ నీ కనిపించేదానివికదా! వంట్లో బాగాలేదేమో చూసిపోదామని వచ్చాను.'

'వంట్లోకాదు.ఇంట్లోనే అశాంతిగావుంది' కలవరపాటును అణుచుకుంటూ అంది.

'అదేమిటి?' ఆశ్చర్యంగా చూసిందినళిని.

'నేను ఉద్యోగం చేయకూడదట!—మానేసి బుద్ధిగా ఇంట్లో కూర్చుని—పెద్ద వాళ్ళన్నదానికల్లా గంగిరెద్దులా—తలూపుతూ వ్యక్తిత్వానికి తిలోదకాలివ్వాలిట! అంటే.. జీవచ్ఛవాన్ని కావాలన్నమాట!' అన్నది నెమ్మదిగా.

'జానకీ.. ఏమిటిది? నిజంగానా?'

'అరె! ఎందుకలా ఆశ్చర్య పడతావు? ఇలాంటి ముసలం మావాళ్ళలో పుడుతుందని నాకెప్పుడో తెలుసు. అయితే—అందరూ నాపై కత్తిగడ్తారనుకోలేదు.'

'ఏం చేయమంటారు ?'

'మగ అనబడే పదార్థానికి దూరంగా వుండమంటారు. దాని తాత్పర్యం—ఉద్యోగం రాజీనామా చెయ్యమనటం అన్నమాట!'

'నువ్వేం చేశావని?'

'పిచ్చినళినీ! ఆమాత్రం వూహించులేవూ? మూర్తితో స్నేహం అందరికీ తెలుసు. అదేదో—ప్రణయవ్యవహారమని మావాళ్ళ నమ్మకం. నిజంగానే ప్రేమలోపడితే—వీళ్ళ నెప్పుడూ లక్ష్యపెట్టననుకో. ఇంకపోతే నాదృష్టిలో ఆడవాళ్ళెంత స్నేహపాత్రులో—మగవాళ్ళైనా అంతే. అందుకే నాసహోద్యోగులతో చనువుగా వుంటాను. కానీ రంగుటద్దాలతో చూసే ఈ పెద్దవాళ్ళకు అలా ఎలా తోస్తుంది? నేనేదో చెడిపోతున్నాననీ నాకంటే ఎక్కువగా బాధపడి—రగడచేస్తూ నన్నుద్ధరించి—బాగుచెయ్యాలని చూస్తున్నారు. ఐడోంట్‌కేర్! కాకపోతే ఇక్కడి నుంచి ఎంతత్వరగా ట్రాన్స్‌ఫర్ వస్తుందా అని ఎదురు చూస్తున్నాను. త్వరలోనే వస్తుంది.'

'నేనొక్కమాట అడగనా జానకీ?'

'నువ్వడిగేది నాకు తెలుసు. ఇంతమందిని ధిక్కరించి—నీవు సాధించేది ఏమిటి? అని. అంతేనా?' నవ్వింది.

'అవును.'

'అయితే...నాజవాబు విను. నాకు ఇరవై ఏళ్ళు దాటినయి. చదువుకున్నాను. ఉద్యోగ ప్రపంచంలో అడుగెట్టి—లోకాన్నీ—మనషుల స్వభావాల్నీ స్టడీ చేస్తున్నాను. నాకు మంచీ—చెడు—విమర్శనా దృష్టితో—పరిశీలించే తెలివి వున్నది. నాజీవితాన్ని నాచేతులతో—నాభావాలతో— నానమ్మకాలతో—నా ఆశయాలతోనే మలుచుకోవాలనేది ఆదర్శం. ఇతరులకి తలవొగ్గి—కీలుబొమ్మలా నర్తించే అవసరం నాకు రానేరాకూడదు. వస్తే—ఆజీవితానికంటే చావే నయం! అనేది నాదృఢ నిర్ణయం. నాకేది మంచనితోస్తే—అదేనాకు వెలుగు— ఆదర్శం—ఆనందం... అనుసరణీయం!' ఆవేశంతో అన్నది జానకి. ఆమెకంఠంలో స్థిరత్వం—ముఖంలోపట్టుదల—కళ్ళల్లో నిశ్చయం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నాయి.

'అలాగని ఆడది ఒంటరిగా..ఈసంఘంలో' ఏదో చెప్పబోయింది నళిని.

'ష్! ఇంకనీ పిరికి కబుర్లు కట్టిపెట్టు! ఆడది తల్చుకుంటే—సాధించలేనిదేదీ లేదని చెప్పు!' సంతోషిస్తాను.

నిట్టూర్చింది నళిని.

'అయితే నువ్వు దూరంగా వెళ్ళిపోతున్నావన్నమాట. !'

'అవును !..దూరంగా... ఈ విశాల ప్రపంచంలోకి. నళినీ..నాకప్పుడప్పుడు అని పిస్తూంటుంది. పక్షినై పుట్టకూడదా అని. హాయిగా ఆకాశంలో స్వేచ్ఛగా ఎగురుతూ ఏ దూర తీరాలకో.... అబ్బ! ఆజీవితం ఎంత తియ్యగా వుంటుందీ.....'

'అవన్నీ మన వూహాలు అంతే! దానికితగ్గ సమస్యలు—దానికీ వుంటాయి.'

'నళినీ..నువ్వు వూహించుకోటంలోనన్నా మాధుర్యాన్ననుభవించ లేవు.'

'నిజమే. నాకెందుకో ప్రతిదాన్లోనూ—లోటుపాట్లు వుంటాయనిపిస్తుంది' ఒప్పుకుంది నళిని.

వరండాలో కొచ్చి నిలబడిన పదేళ్ళ తమ్ముడిని చూస్తూనే—కేకేసింది జానకి 'గోపీ. ఇలారా!' అంటూ వచ్చాడు గోపీ.

'నళినక్కకు కాఫీ పట్టుకురా!' అన్నది.

'ఒద్దు.. ఇంతకుముందే తాగేసి వచ్చాను జానకీ!' అన్నది వారిస్తూ.

'ఫర్వాలేదు...ఇది అతిథిమర్యాదకదూటోయ్ కాదనకూడదు!'

'ఏమర్యాదా వద్దు! రామాయణంలోపిడకల వేటలాగా—మధ్యన ఈ గొడవ ఎందుకు?'

'ఎందుకా? నాతో మాట్లాడాలంటే—అంటే వాదించాలంటే—అర్ధశేరు అన్నం తిని—ఆరుసార్లు కాఫీ త్రాగుతూ నత మతమై పోవాలిట! మా అమ్మఅంటుంది!' నవ్వింది గలగలా.

జానకివైపే మంత్ర ముగ్ధలా—చూసింది నళిని. ఎంతో బరువుతో—క్రుంగదీసే సమస్యల్లో చిక్కుకుని వున్నా—జానకి స్వచ్ఛంగా నవ్వగలదు! అది ఆమె ప్రత్యేకత! అంతేకాక ఆనవ్వులో వుబికేఅందం ఆకర్షణ చూసేవాళ్ళను పిచ్చివాళ్ళను చేస్తుంది.

గోపీ తెచ్చిన కాఫీ త్రాగుతూ—పొలోవ

నగా అన్నది నళిని.

'ఇన్నాళ్ళూ నీతో గడిపినకాలం ఈజన్మలో మరిచి పోలేను జానకీ!'

అంటే... వచ్చే జన్మలో మర్చిపోతావా? పునర్జన్మమీద నీకు నమ్మకముందన్నమాట'

'నాది హైందవ రక్తంకదా!' నవ్వింది.

'ఏరక్తమైనా—అసలు జన్మంటూవుంటే మళ్ళీ ఈ ఆడజన్మే కావాలి నాకు!'

'ఎందుకలా కోరుకుంటున్నావు?'

అవును! సృష్టిలో స్త్రీకంటే—సుందరమైనదీ—విలువైనదీ— ఆకర్షవంతమైనదీ మరోటిలేదు. కాకపోతే కొందరిస్వార్థపరుల వల్ల ఆడవాళ్ళ జీవితాలు నరకకూపాలయి పోతున్నాయి. అదొక్కటే వ్యథతప్ప ఆడదానికి సాటి ఏమున్నది? సాధించలేనిదేమున్నది?''

'నిజమే. ఒకధ్యేయంతో నిండబడాలేగాని జయించలేనిదేదీ లేదు— ఈ ప్రపంచంలో భయంకరమైన మృత్యువు తప్ప!'

'నాదృష్టిలో మృత్యువేమంత భయంకరం కాదు. కొన్ని కొన్ని—విషాదకరమైన — భీకరమైన అనుభవాలకంటే మృత్యువెంతో మేలైనది!'

ఖాళీగ్లాసు క్రింద పెడుతూ— నవ్వింది నళిని.

'మనంఎక్కడ మొదలుపెట్టి ఎక్కడికు వచ్చాం!' అంటూ.

'సరైన దోవలోనే వున్నాంలే! దేనికైనా ముగింపు మృత్యువేగా!' అన్నది జానకి.

కొంచెంసేపు వూరుకుని—'నాకు లెటర్స్ వ్రాస్తూవుంటావుగా!' అన్నది నళిని.

'ఎందుకు వ్రాయను? అయినానాకింకా ట్రాన్స్‌ఫర్ రాలేదుగదా!' అని కొంచెం సేపు ఏదో ఆలోచించి— 'నీకంటే నాకు ఆప్తులెవరున్నారు నళినీ? నామనసువిప్పి నీ ఒక్కదానికే చెప్పుకో గలుగుతాను. నాఆశయాల్ని—ఉద్దేశాల్ని—శ్రద్ధగా వింటావు—బోర్ కొడుతున్నా. అందుకే నువ్వంటే నాకిష్టం! ఏమనిషికైనా—మనసు విప్పి చెప్పుకునే స్నేహితులే కరువైతే పిచ్చి ఎక్కిపోతుంది తెలుసా?'' అన్నది.

జానకి కళ్ళల్లోకి ఆత్మీయతతో చూసింది నళిని.

(ముగింపు పైవారం)

సంసారులకూ—సన్యాసులకూ



బులుసు వేంకటరమణయ్య—ధర్మపథం.

సంసారులకూ సన్యాసులకూ ధ్యేయం మోక్షమనేది ఒక్కటే. దాన్ని పొందడానికి మునులు ప్రశాంత చిత్తతకోసం సర్వవిధాలా పాటుపడి కృతార్థు లవుతారు. గృహస్థులు శాంతికోసం ప్రయత్నిస్తారు కాని కృతార్థతను పొందడం దుర్లభమవుతుంది. ఎంత ప్రయత్నించినా వారి మనస్సు లౌకికాలవైపు పరుగెత్తడం మానదు.

సన్యాసులు అనుసరించిన పద్ధతులనే అనుసరించినా—విఫల మనోరథుడైన ఒక సంసారి యీ విధంగా పరితపిస్తున్నాడు—

'మునులు సర్వసములు కావడంవల్ల మానావమానాలను లెక్కచెయ్యకుండా ఓరిమి వహించి ఉంటారు. నేనూ మానావమానాలను సహిస్తాను. ఓరిమివల్ల కాదు—శక్తి లేనందువల్లనే.

వారు సాంసారిక సుఖాలను ఎంతో సంతోషంగా విడిచి పెడతారు. నేనో 'అయ్యో! వీటిని విడిచిపెట్టవలసి వస్తున్నదే!' అనే దుఃఖంతో విడిచిపెట్టాను

వారు తపోనియమాన్ని అనుసరించి ఎండను, చలిని, గాలిని సహించి ఘోర తపస్సుచేసి కృతార్థులౌతున్నారు. నేను ఎంతో శ్రమపడి వాటిని సహిస్తున్నాకాని వారివలె తపస్సు చెయ్యలేక పోయాను.

సన్యాసులు ప్రాణాయామం చేస్తూ రాత్రింబగళ్ళు 'శివ శివ' అంటూ భగవంతుణ్ణి ధ్యానంచేస్తారు. నేను రాత్రింబగళ్ళు తిరిగి తిరిగి ధనాన్ని గురించే ధ్యానం చేస్తున్నాను; శివుని నామాన్ని ధ్యానించలేక పోతున్నాను.

మునులు చేసే పనులే నేనూ చేసినా వారు తమ లక్ష్యాన్ని సాధించగలుగుతున్నారు కాని, నేను మాత్రం తప్పుదారుల్లో పడడంవల్ల నా కోరిక నెరవేరడం లేదు.'

ఈ అభిప్రాయాన్నే యీ శ్లోకం తెలియజేస్తున్నది—

'క్షాంతం న క్షమయాగృహోచిత సుఖం
త్యక్తం న సంతోషతః
సోఢో దుస్సహ శీత వాతతపన
క్లేశో న తప్తం తపః
ధ్యాతం విత్త మహర్నిశం నియమిత
ప్రాణైర్న శంభోఃపదం
తత్తత్కర్మ కృతం యదేవ మునిభిః
తైస్తైః ఫలైర్వంచితాః'.

ప్రశ్నావళి
....కె.రామలక్ష్మి....

వి. ఆర్, విశాఖపట్నం

మీకు చాలా గర్వం—చాలా కోపం అంటుంది నా స్నేహితురాలు లత. నిజమేనా?

మీ స్నేహితురాలు లతేకదా! అయితే ఫరవాలేదు. రెండూ తగినంత ఉంటే తప్పు కాదు. మితిమీరితేనే రాణించవని చెప్పండి— మీ స్నేహితురాలికి.

కె. ఎస్. ఎన్, కాకినాడ

భార్యా భర్తల మధ్య రాజీ కుదర్చపోతే...

భార్యాభర్తల దెబ్బలాటలు— వీటిని కత్తితో తెగ నరకడంలా వుంటుంది— మన జోక్యం అనవసరం.

పి. హెచ్. ఆర్, కాజీపేట

అందమైన నవలలు రాసే మీరు వృత్తి చెప్పదంటు సలహాలివ్వడం మాకు విచారంగా వుంది. పైగా జ్ఞాపకం వుంచుకోండి అని గర్వంగా వ్రాశారు కూడా. పనికిరాని జ్ఞాపకాలు సలహాలు మాని చక్కా విజయఢంకా మ్రోగించే నవలలు రాయండి...

రాసినంత సేపూ నవలలు రాయడం నా తరం కాదు బ్రదర్. నేను సరదాగా అన్నీ రాస్తాను. నా దృష్టిలో— యీ చిన్న చిట్కాలు ఎంత ముఖ్యమో అడపాతడపా ఓ నవల రాయడం అంతే.

పి. బి. ఆర్, టాటానగర్

రామలక్ష్మిగారూ...ప్రేమ విలువ ఎంత?

ఇచ్చినంత!

ఈ కాలంలో చదువుకున్న స్త్రీకి విలువ ఎంత?

ఉద్యోగం వుంటే ఉద్యోగం లేని మగవాడికంటే విలువ ఎక్కువగానే పలుకుతోంది— పెళ్లిళ్ల మార్కెట్లో, లేకుంటేనే— కట్నం పాట మూడు నాలుగు వేలలో ప్రారంభం అవుతోంది. దానికి అంతు— లేదు.

ఎమ్. ఆర్, అలంపూరు

మధుర మంజుల మనోజ్ఞ దివ్యచిత్రం అంటే ఏమిటి?

సినిమా వారి పరిభాషలో— మక్కికి మక్కీ కాపీ చిత్రం అని.

జి వి. ఎల్. ఎన్. ఎస్, బరంపురం

కె రా గారిని చూసిన ప్రేమనగరం అమ్మాయిలు ఒక సందేహంలో పడ్డారు— మీ కుడిచేతికి గాజు వుందా లేదా అని...

కుడిచేతికి లేదు. ఎడంచేతికి వుంది— రాగి కడియం!

మీరు చెప్పిన మినీ ఉపన్యాసం మెచ్చుకోతగ్గది. ప్రశ్నావళి పాఠకులకు రచయితికి మధ్య చక్కని వంతెన.

థాంక్స్.

డి. వి. యు. కె, ఖుర్దారోడ్

తీరిక సమయాల్లో మీరేం చేస్తూ వుంటారు?

పిల్లల బట్టలకి చిన్న చిన్న రిపేర్లు, బూజులు దులపడం, ఇంట్లో సామాన్లు అటునుంచి ఇటో యిటు నుంచి అటో మారుస్తూ వుండడం, ... ఇలాంటివి సవాలక్ష పన్లు ఉంటాయి.

బాలకృష్ణన్, బొబ్బిలి

రామలక్ష్మిగారూ ఒకసారి పత్రిక ముఖచిత్రంగా మిమ్మల్ని చూడాలని ఉంది. మా కోరిక తీరుతుందా?

అది తీరని కోరికే బాలకృష్ణా! సంపాదకులకు భయంగా వుంది!

పి. డి. ఆర్, సికింద్రాబాదు

దేవునిపై మీ అభిప్రాయం?

మంచివాడని!!

వి. జె ఎస్, బరంపురం

మీది 'బాబ్డు హెయిర్' అని, బొట్టు పెట్టుకోరని ఒక్కమాటలో చెప్పాలంటే, భారత స్త్రీకి వుండవలసిన లక్షణాలు కొంచెం తక్కువ అని విన్నాను కాని మిమ్మల్ని మా కళాశాలలో చూసినప్పుడు ...నాకలా కన్పించలేదు.

అందుకే 'విన్నదంతా నమ్మేయ్' కూడదంటాను.

జి. ఎమ్, విజయవాడ

మగవాడు చెడిపోయినా బాగుపడినా ఆడదే కారణం అంటాను. మీరేమంటారు?

నిజమే నంటాను.

టింగు, పన్నాపల్లి

కార్టూనుతోపాటు బొమ్మలు కూడా మేమే వేసి పంపాలా? లేక పత్రిక వారు వేస్తారా?

కార్టూనంటేనే— నవ్వించే బొమ్మ కదటయ్యా టింగూ?! బొమ్మలేని నవ్వు పుట్టించే రచన— జోకు!

జి. ఎల్, సిరిసిల్ల

మనిషి ఎప్పుడో ఒకప్పుడు ఛస్తాడు కదా. అటువంటప్పుడు దౌర్జన్యంచేయవలసిన అవసరం ఏమిటి?

వాడు కాలంమూడి చచ్చేదాకా ఆగే ఓపిక లేక!

ఎస్. డి. ఆర్, తెనాలి

కొన్ని సమయాల్లో ధనవంతులు మరీ ధనవంతులు అవుతూ వుంటారు. బీదవాళ్ళు మరీ బీదవాళ్ళు అవుతూంటారు. ఎందుచేత?

ధనవంతుడికి పెట్టుబడి వుంది. అది ధనాన్ని పెంచుతుంది. బీదవాడి పెట్టుబడి— దినదినం తరిగి— తగ్గుతూ వస్తుంది..

కె. ఎస్. డి, పిఠాపురం

నేర్పు, నేర్పు అంటారు. అంటే ఏమిటి?

మైండ్ రీడింగు అన్నమాట!

ఎమ్. ఎమ్. డి, రెడ్డిపాలెం

... ప్రతి పెళ్లి సంబంధంవాళ్ళు అమ్మాయి పొట్టి అంటున్నారు. పొడుగయ్యే మార్గం వుందా?

లేదు. అయినా అప్పుడు 'అమ్మాయి పొడుగు' అనరని ఏమిటి నమ్మకం?!

ఎ. ఎమ్, రాజమండ్రి

ఆడదానిలో ఉండే ఈర్ష్య, ద్వేషం ఒకరు సుఖపడుతూంటే ఓర్వలేని తనం చాలా మటుకు మగవారిలో ఉండవనిపిస్తుంది......

ఉంటాయి. అవి ఆడవారిలోలా బాహాటంగా కనిపించవు.

టి ఎల్. ఎన్, విజయవాడ

తరుణ అంటే వయసుకత్తె అని సమాధానం చెప్పారు కదా, తరుణవయస్కుడు అనేచోట మీ జవాబెలా సరిపోతుంది?

అడిగిన ప్రశ్న తరుణ కదా? తరుణ వయస్కుడంటే— అప్పుడే చెప్పేవుందును— వయసుకాడని.

వై. ఎమ్. ఆర్, బెంగుళూరు

మీరు ఒక సినిమా నిర్మిస్తున్నారని విన్నాను. నిజమేనా?

ఆ— దాని టైటిల్ యిప్పుడు వినండి. 'పెళ్లాం మారాలి!' బాక్సాఫీసు టైటిలు కదూ?



ఎ.యస్.వి. ప్రసాద్

అనగా అనగా ఒక వూరు.

ఆ వూరి కొక కోర్టు.

కోర్టు లోపలా బయటా జనం.

సమయం ఉదయం పదకొండు.

ఎండా వాన ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయ్. 'ఎండా వానా కుక్కల నక్కల పెళ్ళోయ్—' బయట నేరేడు చెట్టు క్రింద పిల్లలు గంతులేస్తున్నారు.

నల్ల కారొకటి రివ్వున దూసుకుంటూ వచ్చి ఆగింది ఆవరణలో. తెలుసున్న వాళ్ళది జడ్జీగారిదని వెంటనే గుర్తించారు.

దవాళా బంట్రోతు ఆదరా బాదరా పరిగెత్తాడు.

ఠీవిగా కారు దిగాడు జడ్జి రాఘుచంద్ర రావు.

బట్టతల నొకసారి తడుముకొని తేరిపార చూశాడు.

వరండాలో పోలీసు జవాను అటెంక్షన్‌లో నిలబడ్డాడు.

సైలెన్స్. నిశ్శబ్దం అన్న కేకలు లోపలినుంచి వినబడ్డాయ్.

ఐదు నిమిషాలలో 'ఆడర్....ఆడర్.....' అన్న శబ్దంతో కోర్టు సద్దుమణిగింది. కోర్టు గుమాస్తా సాక్షుల్ని పిలవసాగాడు.

* * *

ఆరోజు ఫస్టు తారీఖు.

సమయం ఉదయం ఎనిమిది గంటలవుతుంది. సాధారణంగా ప్రతిరోజూ ఆ టయిమ్‌కే డాక్టర్ రావ్ తన హాస్పిటల్ రౌండ్సు ప్రారంభిస్తాడు. ముందు మేడ మీద పేషంట్లని చూస్తాడు. తర్వాత స్పెషలు రూములు. ఆ తరాత క్రింద వార్డుల్లో పేషంట్లని చూస్తాడు. క్రింద నున్న మూడు జనరల్ వార్డు రూములలో పని ముగించుకొని బయట టేబిల్ మీద పెట్టిన డెటాల్ నీళ్ళల్లో చేతులు వాష్ చేసుకుంటాడు. ఆరోజు కూడా రౌండ్సు పూర్తి చేసుకొని చేతులు వాష్ చేసుకుంటున్నాడు డాక్టర్ రావ్. అకస్మాత్తుగా 'లక్ష్మి' అనే పేషంటు వెనుకనుంచి వచ్చి పళ్ళు కోసుకునే కత్తిని డాక్టర్ వీపులో గుచ్చినది. వెంటనే రావ్ చిన్నగా అరుస్తు నేలపై పడిపోయాడు. వార్డు బాయ్ రాము కలియబడి లక్ష్మి చేతిలో కత్తి లాక్కున్నాడు. సిస్టర్ మేరి డాక్టర్‌కి ఫస్ట్ ఎయిడ్‌చేసి గదిలోకి చేర్చింది.

'దట్సాల్ యువరానర్' పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన సాక్షిగా ఆయా చెప్పిన వాంగ్మూలాన్ని రికార్డు చేయించాడు.

'నవ్ మై ఫ్రెండ్ కెన్ ఆస్క్ క్వెశ్చన్స్' ప్రతివాది ప్లీడరువైపు తిరిగి వంగి పల్కాడు.

'నో క్వశ్చన్ మిలార్డ్' ప్రతివాదిప్లీడరు సమాధానం.

* * *

యాజులు అంటే నిజాయితీకి మారు పేరని షాపులో అందరకీ నమ్మకం. తన బంగారు నగల వర్తకం నేడు యింత వృద్ధి అయినదంటే అది యాజుల నిస్వార్ధసేవ కారణమేనని శేట్ హీరాచంద్ నమ్మకం. అందుకే యాజులిని పనివాడిలాకాక ఒక ఆత్మీయుడులా చూసుకుంటాడు.

బుడబుడ పట్టిన చెమటని కండువాతో తుడుచుకున్నాడు యాజులు. అతని మొహంలో సంతృప్తి తొణికిసలాడుతోంది. తనకారోజు పండగ దినం. జీవితమే సార్థకమయ్యే శుభ గడియలు రాబోతున్నాయ్. శేఖర్‌తో చెప్పి ఈరోజు పెందరాళే యింటికి వెళ్లాలని నిశ్చయించుకొన్నాడు.

నలభయ్యవపడి దాటి యాభయ్యవపడిలో పడ్డాడు యాజులు. జీతపురాళ్లు తక్కువన్న చింతలేదు. సొంత కొంపా గోడూ లేదన్న విచారంలేదు. మనస్సులో పీడించేది ఒకటే దిగులు. అది తనకు వారసుడు లేడని. అతని వేడి నిట్టూర్పుల వెనుక నుండే వ్యథని ఎవ్వరూ గుర్తించలేరు. గుర్తించగల్గిన అర్థాంగి కాంతమ్మ చేసేది లేక గుడ్లనీరు కుక్కుకుంటుంది!

'వూరుకో కాంతం, దేముడు కరుణించకపోడు. అన్నిటికీ ఆ స్వామే వున్నాడు!' ఓదారుస్తాడు యాజులు. కాని అతని గుండెల్లో మంట నార్పే దెవరు.

* * *

'హల్లో....డాక్టర్ హవ్ ఆర్ యు....?'

'అయామ్ ఆల్‌రైట్, థాంక్స్' డాక్టర్ రావ్ మిత్రుడికి కుర్చీ చూపించాడు.

అతని రెండవ చెయ్యికి బ్లడ్‌ప్రెషర్ కఫ్ కట్టి పరీక్షించింది నర్స్.

'వాట్ రావ్. ఉదయం హైదరాబాదు నుంచి వస్తూనే ఈ సంగతి తెలిసింది. వాట్‌జ్ ది మేటర్—?' సానుభూతిగా అడిగాడు మిత్రుడు.

'నథింగ్ సీరియస్. ఏదో చిన్న అనుకోని సంఘటన. వెనక చిన్న గాయం. అయినా తప్పు నాదేనేమో?' తనలో తాను గొణుకున్నాడు.

'ఏమవుతుందంటావ్ ఈ కేసు. ఎంత ధైర్యం. డాకర్ ప్రాణాలకే ఎసరుపెడితే... మై గాడ్....యిల్లాంటి వాళ్లని వదలకూడదు బైదిబై అదిడ కేస్మైనా పిచ్చా!'

'నోనో షీఈజ్ ఆల్‌రైట్. నాకూ అర్థం కానిదదే. ఈ కేసులు, విచారణలు అసలు సంగతిని గుర్తించలేవు. కోర్టులకి చెవులేగాని కళ్లుండవ్. అందుకే నాకు అసహ్యం.'

'వాట్‌జ్ యిట్! నీ కామెపై కోపం లేదా?'

కుడి ఎడమైతే...?

'ఏంతమాత్రం లేదు. అసలు కేసు కూడా వద్దన్నా. కాని స్టాఫ్ అంతా పట్టుబట్టి కేసు పెట్టారు. నే నిలా నలుగురి నోళ్లల్లోను పడ్డా!' బాధగా అన్నాడు రావ్.

'నోనో.డోన్ట్ గెట్ ఎక్సైటెడ్ రిలాక్స్. నేను మళ్లీ కలుస్తా' మిత్రుడు నిష్క్రమించాడు.

* * *

కాంతమ్మ కథ వింటే గుండె కరుగని వారుండరు. 'ఉత్తమ ఇల్లాలు, సాధ్వి' అని అమ్మలక్కల వువాచ. యాజుల కామె రెండవ భార్య. ఆమె అక్కనే యాజులకిచ్చి మొదటి వివాహం చేశారు. కలరాతో ఆమె మరణించగా కాంతమ్మనిచ్చి రెండవ పెళ్లి చేశారు. ఇది ముప్పయి సంవత్సరాల క్రిందటిమాట.

అప్పుడే యవ్వనంలో అడుగు పెట్టిన కాంతమ్మ బంగారు కలలుకంది. రెండవ పెళ్లివాడన్న ధ్యాసేలేదు. పైగా యిరువురిమధ్యా పెద్దంత వయస్సు తేడాలేదు.

'బండెడు పిల్లలతో కలకాలం వర్ధిల్లు తల్లీ' పెద్దలు దీవించారు.

'ఛీ పొండి. నాకేమీ అక్కరలేదు!' సిగ్గుతో కుంచించుకుపోయింది కాంతమ్మ. అదే ఆమె పాలిటి శాపమయినది.

ఆమె గొడ్రాలుకాదు. ఆరు కాన్పులు పోసుకున్న తల్లే. కానీ ఒక్క బిడ్డా దక్కలేదు. అదే దిగులుతో కుమిలిపోతుంది

నివేదన

వ్రాలనా నీ మ్రోల
కుసుమాల మాలనై
పాడనా నీ పాట
వేణువై వీణియై
వెలుగనా నీ నుదుట
మందార సిందూరమై
నిలువనా నీ అధరాన
మధుర దరహాసమై
గ్రోలనా నీ పాద పద్మాల
మ(క)రందమును భ్రమరమై
కదలనా నీ గుండె లోతుల్లో
అందాల రాధనై

— రఘు&రూప.

కాంతమ్మ. పది సంవత్సరాలయింది. మళ్లీ కాన్పు మాటేలేదు.

'యింకేమి కాన్పు. నలభయ్యవ పడి దాటిపోతుంటే' అమ్మలక్కలు మూతి విరిచారు.

వాళ్ల మాటలు బాకుల్లా తగిలేవి. తాను గొడ్రాలు....గొడ్రాలు....కాదు. ఎన్నటికీ కాదు. ఆమె అంతరాత్మ నొక్కి పల్కిందా?

ఆమె మొక్కని దేముడులేడు.

నోయని నోము లేదు.

దర్శించని పుణ్యక్షేత్రంలేదు.

'ఏమండీ! పోని మీరు మళ్లీ పెళ్లి చేసుకోకూడదూ!' ఉండబట్టలేక భర్త నడిగింది కాంతమ్మ గుడ్లనీరు నింపుకొని.

'పిచ్చికాంతం! ఈ వయస్సులో మళ్లీ పెళ్లా! వెర్రి ఆలోచనలతో మనస్సు, ఆరోగ్యం పాడుచేసుకోకు. దేముడు మనకి అన్యాయం చేయడు'....ఆప్యాయంగా బుజ్జగించాడు యాజులు.

*

'మీ పేరు....?'

'రావ్. డాక్టర్ రాజశేఖరరావ్'

'మీ డిగ్రీ....'

'ఎం. బి. బి. యస్. డి. జి. వో.'

'అంటే స్త్రీల వ్యాధుల స్పెషలిస్ట్‌న్నమాట!'

'అవును'

'ముద్దాయి లక్ష్మిని మీరు పరీక్షించారా?'

'మా హాస్పటల్‌లో రోగులను నేనే పరీక్షిస్తా!'

'ఆన్సర్ టు ది పాయింట్ మిస్టర్.... సారీ డాక్టర్ రావ్'


'అవును. కాని లోపలి తణిఖీ మాత్రం మొగ డాక్టర్‌చేస్తే అంగీకరించరు. అది సిస్టర్ మేరీ చేసింది.'

'అంటే పూర్తిగా మీరు తణిఖీ చెయ్యలేదన్నమాటేగా!'

'అవును....'

'దట్సాల్ మిలార్డ్' ప్రతివాది ప్లీడరు కూర్చొండిపోయాడు.

'కాంతం. నువ్వు వెళ్లిపోతున్నావంటే ఒక ప్రక్క దిగులు నన్ను తినేస్తోంది. మరొక ప్రక్క ఆనందం ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. మన చిరకాలవాంఛ తీరబోతోందికదూ...'



సింథాల్
ఇచ్చే వాగ్దానం...
సంపూర్ణ లావణ్య పోషణ
నిత్య నూతన సౌరభం
సార్థక దుర్గంధ నివార్య రక్షణ
..నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
CINTHOL
సింథాల్ ఒక్కటే జి-11 కలిగియున్న సబ్బు.
ఈ అద్భుతమైన క్రిమి సంహారక పదార్థము, శరీర
దుర్గంధమును, చర్మ లోపములను కలిగించు
క్రిములను రూపుమాపుతుంది. ఈ విధంగా సింథాల్
మీ లావణ్యమును నిష్కళంకముగా వుంచి,
మిమ్ము రోజంతా తాజాగా వుంచుతుంది.

కుడి ఎడమైతే...?

శేర్‌కి ఈ వార్త చెబితే ఎంత సంతోషించాడో తెలుసా? తనకే కొడుకు పుట్టబోతున్నట్లు సంబరపడిపోయాడు—మన వాడికి బంగారు గొలుసొకటి బహుమతి యిస్తానని వాగ్దానం చేశాడు.'

'పుట్టకుండానే మనవాణ్ణి లక్ష్మి వరిస్తోంది. చూశారా' కాంతమ్మ కళ్లు మెరిశాయ్.

'అవును. మనవాడు అదృష్టజాతకుడవుతాడు.'

'ఊహూ....కాదు. కలెక్టరవుతాడు!'

'అబ్బో అప్పుడె గారి మేడలు కట్టేస్తున్నావే?'

'మీరే చూస్తారుగా....'

'అది అటుంచు. ఇంటికి వెళ్లేలోగా చుట్టుపక్కలవాళ్లకి పండు ఫలం పంచిపెట్టుకుంటానన్నావుగా....?'

'అవును. ఫలదానం చేసుకుంటే పండంటి కొడుకు పుడతాడు......!

'శుభం. సాయంత్రమేకానియ్.'

మొత్తానికి కాంతమ్మ గట్టిదే....

ఎలాగైతేనేం సాధించింది....

అంతా ఈశ్వరుడి లీల....

'గుమ్మడిపండువంటి కొడుకుని కని కలకాలం వర్ధిల్లు తల్లీ....'

హుఁ...గుడ్డి మనుష్యులు...గుడ్డి సంఘం...తనను గొడ్రాలంది.....చులకన చేశారు....తనకి తెలుసు.....తన అంతరాత్మకి తెలుసు. తాను గొడ్రాలుకాదు......ఎన్నటికీ.....

* * *

'యువరానర్! దిస్ యీజ్ ఎ సింపుల్ అన్డ్ స్ట్రెయిట్ ఫార్వర్డ్ కేస్. మార్చి ఒకటవ తారీఖు ఉదయం తొమ్మిది గంటలకు లక్ష్మి అనే ముద్దాయి డాక్టర్ రావు వీపులో కత్తి దింపి హత్య చెయ్యబోయింది. దీనికి ప్రత్యక్ష సాక్షులు నర్సు మేరీ, వార్డ్ బాయ్ రాము, ఆయా నరసమ్మ. హత్యా నేరానికి ఉపయోగించబడిన కత్తిపై (ఎక్సిబిట్ నెం 1)వున్న వేలిముద్రలు సదరు ముద్దాయి వేలిముద్రలతో సరిపోయినట్లు ఎక్స్‌పర్ట్ ఒపినియన్ చెబుతోంది. దీనితో ముద్దాయిమీద ఆరోపించబడిన నేరం బలపడుతోంది. దైవవశాత్తు డాక్టర్ రావ్ ప్రమాదంనుంచి తప్పించబడ్డారు అయినా హత్యా ప్రయత్న నేరంక్రింద సదరు ముద్దాయి లక్ష్మికి తగిన శిక్ష విధించవలసిందిగా కోర్టువారిని కోరుతున్నా...' ప్రాసిక్యూటర్ తన వాదాన్ని వివరించాడు.

కోర్టులో చిన్న అలజడి రేగింది. దానికి కారణం లేకపోలేదు. ప్రతివాది తరుపున వాదిస్తున్న శేషాచారి పేరుమోసిన వకీలు. ఆయన కేసు పట్టాడంటే గెల్చి తీరవలసిందేనని ప్రతీతి. కాని ప్రత్యక్షంగా పట్టుబడ్డ ముద్దాయి తరుపున ఈ కేసులో ఆయనెందుకు వాదిస్తున్నాడో బోధపడలేదు జనానికి.

'ఆడర్' . . . 'ఆడర్' . . . సుత్తితో బల్లమీద కొట్టాడు జడ్జి. క్షణంలో మళ్లీ నిశబ్దం ఆవరించింది.

జడ్జి రామచంద్రరావు కళ్లజోడుతీసి తుడుచుకున్నాడు. 'వెల్ మిస్టర్ ప్రాసిక్యూటర్. ఈ కేసు మీరూహించినంత సింపుల్ అనుకోను. ముద్దాయి ప్రత్యక్షంగా పట్టుబడింది. కాని హత్యా ప్రయత్నానికి కారణమేమిటో మీరు వివరించలేదు. వాట్ యీజ్ ది మోటివ్ బిహైండ్ యిట్?!

వాట్ ఈజ్ ది మోటివ్ . . . మోటివ్..! ప్రాసిక్యూటర్ క్షణకాలం మాట్లాడలేకపోయాడు.

'ఐ విల్ టెల్ యు. యువరానర్.' శేషాచారి గొంతు విశ్వాసాన్ని పుల్చుకుంటూ పల్కింది.

కోర్టులో మళ్లీ చిన్న అలజడి రేగింది.

"ఆడర్ . . .ఆడర్ . . . యూ కెన్ ప్రొసీడ్ మిస్టర్ చారి' కుతూహలంగా అన్నాడు జడ్జి.

'మన ప్రాసిక్యూటర్ మిత్రుడికి మోటివ్ ఎస్టాబ్లిష్ చెయ్యాలన్న సంగతి తెలియక కాదు. కాని ఆయనకి ప్లాసిబుల్ థియరీ లేదు. అందుకే కప్పదాటు వెయ్యడానికి ప్రయత్నించాడు' . . .

కోర్టులో హర్షధ్వానాలు . . . నవ్వులు.

'ఆడర్ . . . ఆడర్' . . . .

'ఇప్పుడు నేను ఎస్టాబ్లిష్ చెయ్యబోయే థియరీకి యిద్దరు వ్యక్తుల్ని పరీక్షించవలసి వుంటుంది. కోర్టువారి అనుమతి కోరుతున్నా' శేషాచారి కంచు కంఠం పల్కింది.

'యూకెన్ ప్రొసీడ్ . . .!

డాక్టర్ రావ్ . . . డాక్టర్ రావ్ . . . మూడు సార్లు పిలిచాడు కోర్టు గుమాస్తా.

'డాక్టర్ రావ్. మీరు లక్ష్మి అనే ఈ ముద్దాయిని మొదటిసారి ఎప్పుడు పరీక్ష చేశారు?'

ఫిబ్రవరి 28.

'అప్పు డామెకీ మీకూ మధ్య జరిగిన సంభాషణ క్లుప్తంగా సూటిగా చెప్తారా?'

క్షణకాలం మౌనం వహించాడు రావ్.

'నాకు గుర్తుంది. ముద్దాయి ఫిబ్రవరి 28 వ తారీఖున వుదయం 11 గంటలకు మొదటిసారిగా నా దగ్గరకి పరీక్షకి వచ్చింది. ఆమె కంప్లయింట్ ఏమిటనిఅడిగా. ఆమె చాలా సేపు సిగ్గుపడి చివరికిచెప్పింది. తనకి అయిదవ మాసమని. కడుపులో ఏదో తిరుగుతున్నట్లుందంది. ఉదయంపూట వాంతులవుతున్నాయంది నేను కేసుతాలూకు హిస్టరీ తీసుకొని పరీక్షచేశా. లోపలి తణిఖీకోసం ఆమెను వేరేగదిలో సిస్టర్ దగ్గరకు పంపా.' ఆగాడు రావ్.

పది నిమిషాలలో ముద్దాయి తిరిగి వచ్చింది. ఆమెచేతిలో కార్డుతీసుకొని పరీక్షించి సంగతి ఆమెకి చెప్తూ . . .

'వెయిట్ ఎ మినిట్. అప్పుడామె హావ భావాలు, ముఖావళి ఎలా వున్నాయో చెప్ప గలరా?'

'నర్టెన్లీ. ఆమె మొఖాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. వచ్చినప్పుడామె ఎంతో సంతో షంతో . . . సంతృప్తితో సిగ్గుపడుతూ వచ్చింది. ఆమె కళ్లలో మెరుపు చూడ గలిగా. నేను కార్డుచూసి విషయం చెప్ప గానే ఆమె ముఖం పాలిపోయింది. ఆమె ముఖావళి ఆకాశం విరిగి మీద పడిన ట్లుంది. కండ్లల్లో నీరు . . . నిరాశ . . జీవచ్ఛవంలా వుంది.'

'కారణం చెప్పగలరా . . ?

'ఆమె కార్డుమీద వ్రాసివున్న సంగతి ఆమె గర్భిణికాదని. ఆ సంగతే ఆమెకి చెప్పా!'

'నోటిట్ మై లార్డ్.' శేషాచారి గొంతు సవరించుకున్నాడు.

'మరొక్క ప్రశ్న డాక్టర్ రావ్ . . . ముద్దాయి చెప్పిన విషయాలు చూస్తే ఆమె గర్భిణి అనిపిస్తుంది. కాని పరీక్షల వలన తేలింది ఆమె గర్భిణికాదని. ఇది జరగడం సంభవమా? ఈజిట్ పాసిబుల్..?

'నర్టెన్లీ . . . దీన్నే 'సూడోసయోసిస్' అంటారు. బిడ్డలకోసం అతిగా కోర్కె వుంటే గర్భం దాల్చకపోయినా ఆ లక్షణా లన్నీ కనబడతాయి. ఈమె కూడా ఆ తర గతికి చెందచ్చు . . . .'

'దట్సాల్ మిలార్డ్'.

డాక్టర్ రావ్ బోనుదిగి బయటికి వచ్చాడు.

సిస్టర్ మేరీ . . . సిస్టర్ మేరీ . . .

'ఫిబ్రవరి 28 వ తారీఖున మీరు లక్ష్మి అనే ముద్దాయిని తణిఖీ చేశారా?'

'అవును. చేశాను.'

'ఈ కార్డుమీద వ్రాసింది మీరే కదూ . . .?'


'అవును.'

'దట్సాల్ యువరానర్ . . .' మేరీ బోను దిగింది.

'యువరానర్. నవ్ మై ధియరీ!' శేషా చారి గొంతు సవరించుకొన్నాడు.

కోర్టులో జనం చెవులు నిక్కబెట్టు కొని వినసాగారు.

'ప్రతి హైందవ స్త్రీ కోరుకునేది... మొక్కుకునేది ఒక్కటే. తాను మాతృ మూర్తి కావాలని. అప్పుడే ఆమె జన్మ సార్థక మవుతుంది. సంఘంలో స్థానం వుంటుంది. హుందాగా తలఎత్తుకుని బ్రతక గల్గుతుంది. ఈ కేసులో ముద్దాయి పూర్తిపేరు లక్ష్మీకాంతం. ఈమె పరువు మర్యాదలతో బ్రతుకుతున్న యూజాలు అనే మధ్య తరగతి వ్యక్తి ధర్మపత్ని. మిలార్డ్, హియ్యర్ యీజ్ ఎ వెరీ వెరీ శాడ్ యండ్ పాథటిక్ స్టోరీ. ఆమె సంతాన విహీనురాలు. కాని అసలు గొడ్రాలు కాదు. ఈమె కడుపున ఒకటి కాదు, రెండు కాదు. ఆరు కాయలు కాశాయి. అయితేనేం. ఒక్క గర్భం కూడా నిలవలేదు. అదే దిగులుతో కుమిలి పోయేదీమె. సంఘంలో జనం గొడ్రాలని వేలెత్తి చూపుతుంటే ఈమె నరకయాతన అనుభవించేది. ఒక సారి ఈమె నల్లులమందు మ్రింగి జీవితం కడ తేర్చుకోవాలని చూసింది. ఆమె జీవితం వ్యర్థమని ఆమె భావన. ఏళ్లు గడచి పోతున్నా, ఆమెలో ఆశ చచ్చిపోలేదు. ఏనాటికైనా తాను ఒక ఓడ్డకి తల్లి అవుతానని నమ్మింది. ఆ నమ్మకంతోనే బ్రతికింది. కానీ ఆమె ఆశ నిరాశ అయింది. నలభయ్యవ పడిలో పడిందీమె. మరి ఒకటి రెండు సంవత్సరాలలో తనకి మాతృత్వం పొందే అర్హత పోతుందే అన్న వ్యధతో కొంతకాలం మంచం పట్టింది. అటువంటి సమయంలో, యువరానర్, ఈమె నెల తప్పింది. ఈమె జీవితంలో వసంతాలు చిగురించాయ్. మరొక వంద సంవత్సరాలు బ్రతకడానికైన సిద్ధపడగలి బలం వచ్చింది. ధీమాగా సంఘాన్ని



చూడ గల్గింది. ఉన్నంతలో ఘనంగా వేడుకలు జరుపుకుంది.

మిలార్డ్!... అటువంటి సమయంలో డాక్టర్ పరీక్ష మూలంగా ఈమె గర్భవతి కాదని తెలిసింది. ఆమె నమ్మలేక పోయింది. ఆమె కట్టుకున్న గాలిమేడలు కూలిపోయాయ్. వంద సంవత్సరాలైనా బ్రతక దల్చుకున్న ఆమె పట్టుదల సడలిపోయింది.

ఏమని బ్రతక గలదూ...?

సంఘానికి ఏమని తన మొహం చూప గలదూ....?

ఆమె బ్రతుకుకి యింక వెలుగేమిటి..?

.... అర్థమేమిటి...?

విభ్రాంతికరమైన ఈ వార్త ఈమెని అల్లకల్లోలం చేసింది. ఆమెలో బలహీనత మళ్ళీ తలెత్తింది. ... బలహీనత ద్వేషంగా మారింది. ... తన బంగారు కలలకు గొడ్డలి పెట్టిందెవరు.? డాక్టర్... డాక్టర్ చెప్పిన విషయం.

యువరానర్... ముద్దాయి యిది వరలో ఏ నేరమూ చెయ్యలేదు. బిడ్డల కోసం ఈమెపడ్డ ఆవేదన వర్ణించ నలవి కాదు. ఆత్మహత్యకు కూడా తలపడిం వన్న విషయం ఈమె బలహీనతని, నిస్సహాయతని సూచిస్తోంది.

మిలార్డ్!... క్రైమ్ జరిగిన రోజు

కుడి ఎడమైతే..?

ఈమె తన వశంలో లేదు. ఏదో అదృశ్య శక్తి ఆమెపై పనిచేసింది. తన బంగారు కలలకి సమాధి కట్టిన డాక్టరుపై పగ తీర్చుకోమని ప్రేరేపించింది. నడిపించింది. ఈ ఘోరాన్ని చేయించింది. ఎట్ ది టైమ్ ఆఫ్ ది క్రైమ్ షి యీజ్ నాట్ యిన్ హెర్ ట్రూ కాన్షస్. ఆమె ఏం చేస్తోందో... దాని పరిణామాలు ఎలా వుంటాయో ఆమె కా క్షణంలో తెలియదు. మిలార్డ్. దిస్ కేస్ పెర్ఫెక్ట్లీ కమ్స్ అండర్ 'మెక్టిన్స్ లా'. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ క్షణంలో ఆమె యిన్‌సేన్ అంటే ఆమె పిచ్చిదయింది.

నేరానికి మరో మోటివ్ లేదు. పైగా ఈమె తన నేరాన్ని ఒప్పుకుంటోంది. ఈమెకి చెడు రికార్డు లేదు. దేర్‌ఫోర్ యువరానర్ ఐ రిక్వెస్ట్ హిజ్ హైనెస్‌టు కన్సిడర్ దిస్ కేస్ యాజ్ యిన్‌సేనిటీ అండ్ డూ జస్టిస్ టు మై క్లయింట్'. ....

కోర్టులో తీవ్రంగా చప్పట్లు మోగాయ్. ఆడర్... ఆడర్.... కోర్ట్ యీజ్ ఎడ్జర్న్డ్ ఫర్ టుమారో!

జడ్జి తన కుర్చీమీద నుంచి లేచాడు.

* * *

సమయం పదకొండు గంటలయింది.

కోర్టు రోజుకన్నా కిక్కిరిసి వుంది.

ఎవళ్ళమటుకు వారే ఆదుర్దాగా ఎదురు చూడసాగారు.

పత్రికా విలేఖరులు హడావిడిగా తిరగ సాగారు.

జడ్జి రామచంద్రరావు వచ్చి తనసీటులో కూర్చున్నాడు.

కోర్టులో సద్దు మణిగింది.

ఇంతలో ఒక కవరు తీసుకు రాబడింది. గుమాస్తా జడ్జికి అందించాడు.

కవరు విప్పి చదివి నిర్ఘాంతపోయాడు జడ్జి. అనుకోని సంఘటన. అది లక్ష్మీ కాంతం మరణవార్త.

కస్టడీలోనే ప్రాణం పోగొట్టుకుంది కాంతమ్మ!?

.... సంఘం యింక ఎంతకాలం ఆమెని గొడ్రాలని చులకన చెయ్యలేదు...

.... ఏ కోర్టు ఆమెని బోను ఎక్కించ లేదు... కాంతమ్మ చచ్చిపోయింది.

ఆమె ఆశలు... బాధలు... అవమానాలు... అన్నీ ఆమెలో చచ్చిపోయాయ్.

లక్ష్మీ కాంతమ్మ మరణవార్త ప్రకటించగానే కోర్టులో పెద్ద కలకలం రేగింది. ఇది ఎవ్వరూ వూహించని మలుపు. కొందరు పాపం అని జాలి పడ్డారు. కొందరు కంట తడిపెట్టారు. ... కొంద రామెకి నిద్రమాత్ర లెలా వచ్చాయని సందేహ పడ్డారు.

హాస్పటల్‌లో నిద్రపోవడానికని తన కిచ్చిన మాత్రలన్నీ దాచుకొని ఒకసారే మింగి ప్రాణాలు తీసుకుందన్న సంగతి వాళ్ళకేం తెలుసు!'

కాంతమ్మ శవాన్ని పోస్టుమార్టమ్ చెయ్యవలసిందిగా కోర్టు ఆజ్ఞాపించింది.

* * *

పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చింది.

అందర్నీ స్తబ్ధుల్ని చేసింది.

డాక్టర్ రావ్ అరచేతో నుదురు బాదుకున్నాడు.


నర్సు మేరీ సిగ్గుతో తలవంచుకుంది.


శేషాచారి కంట తడిపెట్టాడు.

వార్తాపత్రికలు దుమ్మెత్తి పోశాయ్.

రిపోర్టులో వున్న విషయ మిదీ.

'ఈమె గర్భవతి!' ●





ఏటేటా వచ్చే దురద

దానికి నివారణ ఏమిటి?




చెమటకాయలతో దురద, దురదని ఎంతో చికాకు పడతారు. గోకితే చర్మము పొరలు లేచి అసహ్యముగా ఉంటుంది. జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు మరియు ప్రిక్లీ హీట్ పౌడరు ఎండ వేడితో చెమట కాయలు రాకుండా త్వరగా రక్షణ కలిగిస్తాయి. అవి రెండూ చెమటకాయలనుండి రక్షణ విషయంలో నేడు లభిస్తున్న తయారులలో ఎంతో పొదుపైనవి.




మొదట, ఔషధములు చేరిన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బుతో స్నానము చేయండి. అది వాచిన చర్మ రంధ్రములకు ఉపశమనము కలిగించి, అంటురోగములను పోకనీయదు.


తరువాత, చెమ్మను పీల్చి చర్మమునకు హాయిని కలిగించే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరును ఒంటిమీద జల్లుకోండి. దానిలో చెమటకాయలనుండి రక్షణనిచ్చే ఒక ప్రత్యేకమైన అంటిసెప్టిక్ పదార్థముంది. దానితో వెంటనే గుణము కనిపిస్తుంది. చెమటకాయల బాధనుండి తప్పించుకొనే పద్ధతి యిదే.



జాన్సన్స్*
ప్రిక్లీ హీట్
పౌడరు మరియు సబ్బు



జాన్సన్ అండ్ జాన్సన్ లిమిటెడ్ *ట్రేడ్ మార్క్



జ రి గి న క థ

ఒక వ్యక్తిమీద అనేక అభిప్రాయాలు వున్నట్టే—ఆ ఆస్పత్రిమీద కూడా అనేకానేక మంచీ—చెడూ అభిప్రాయాలున్నాయి. సూర్యానికి ఆ ఆసుపత్రి అంటే ఒకరకమైన భయం. తీరా అతనుకూడా అందులోనే చేరాల్సి వచ్చింది. ఆ వార్డులో ఇంకా శెట్టిగారు, శ్రీనివాసు వున్నారు. ఆసుపత్రిలో చేరాక సూర్యానికి గతమంతా కళ్లముందు కదలింది. అతను యవ్వనంలో ప్రవేశించగానే మొట్టమొదటిసారిగా విశాలాక్షి మీదకి మనసు పోయింది. సూర్యం చెల్లెలు గౌరి. ఆమె జ్ఞాపకం రాగానే అతని కళ్ళలో నీళ్ళు నిండాయి. గౌరి భర్త గోవిందరావు ముక్కుసూటిగా ప్రవర్తించేవాడు. అతనితో ఎప్పుడూ గొడవే.

5

ఈమధ్య అప్పుడప్పుడూ యింట్లోనే వుంటున్నాడు. భార్య పన్లోకి వెళ్లమంటే శెలవు పెట్టానంటాడు. గౌరికి అనుమానం వేసింది.

'ఏం పేచీ తెచ్చుకున్నారు?'

'నేను పేచీ కోరునని ముద్రవేసుకున్నాను'

గౌరి పెద్ద నిట్టూర్చింది.

'నేనంటే విసిగిపోయావుకదూ? నన్నెందుకు పెళ్లాడావ్? యోధుని భార్య సుఖం గూర్చి తాపత్రయ పడదు. నువ్వు యెప్పుడూ సుఖం గురించే తాపత్రయ పడతావ్. మన యిద్దరికీ పొసగలేదు'

గౌరి కళ్లల్లో నీరు తిరిగిపోయాయ్. చీర కొంగుతో కళ్ళు వత్తుకుంటూ,

'మీనోట అనరాని మాటలు అంటున్నారు. నేనేం తప్పుచేసాను చెప్పండి? నేను మీకు తగని భార్యననితోస్తే నన్నెందుకింకా యిలా బ్రతకనిస్తారు? మీకులేని సుఖం నాకెందుకు? పదండి—మీరే అడవులకు రమ్మన్నా వస్తాను. మీరు ముందు—తరవాత సుఖం.'

గోవిందరావు నవ్వుతూ 'హాస్యానికి అన్నాను గౌరీ. నీ సంగతి నాకుతెలీదా?

'అవునండీ — హాస్యంతో అనవలసిన మాటలా యివి? కన్నవారింటికొచ్చి అసలే చులకనైపోయాను. మీరే చులకన చేస్తే యింకెవరు చెయ్యరు? పదండి. ఎక్కడో ఒక పాక చూడండి. మీకష్టంతో బ్రతుకుతాను'

'మళ్లీ వుద్యోగం దొరికేవరకూ యిక్కడే వుండాలి?'

'ఏం? యీ వుద్యోగం పోయిందా?'

'ఇంకా లేదులే — త్వరలో పోతుంది'

'ఏమైందండీ?'

'ముసలాడు కష్టపడి వ్యాపారం చేసాడు. వాడిలో కొద్దిగా న్యాయం వుంది. వాడు పిసినారనుకో. అలా పిసినారిగా సంవత్సరాల తరబడివుండి ఆస్థి కూడబెట్టాడు. ఈ కొడుకులు వెధవలు తలెత్తి వాడు యేభై సంవత్సరాల్లో గడించింది ఒక్క యేటిలో గడించాలని యేం చేస్తున్నారో తెలుసా?'

'ఏం చేస్తున్నారు?'

'నాచేతే దొంగ రాతలు రాయిస్తున్నారు. సోడా బుడ్డీలలో దొంగసారానింపి సోడా బుడ్లుగా అమ్ముతున్నారు. ఈ వెధవలు సంఘంలో లీడర్సుగా చెలామణి అయిపోతున్నారు. ఒక నత్తివెధవ మ్యునిసిపల్ కౌన్సిలర్. ఇంకో వెధవ చాలా పెంకి వెధవ — రౌడీ వెధవ — వాడు యూత్ ఫ్రంట్ లీడరు.'

'వాళ్లతో తగువు తెచ్చుకోలేదుకదా?'

'భయపడక నన్నెవరూ యేం చెయ్యలేరు.'

'రౌడీ వెధవ అంటున్నారు. నాకు భయం వేస్తోంది'

'వాడి కంటే మనం రౌడీ వాళ్లం'

'తొందరపడి యేం చెయ్యకండి. మీకు పుణ్యం వుంటుంది.'

గౌరి మనసెందుకో ఆందోళన పడసాగింది. ఇలాంటి ఆందోళన యిదివరకు లేదు. అన్నయ్యతో చెప్దామనుకుంది. చెప్పి అతని మనసు మరింత పాడుచెయ్యడమెందుకని వూరుకుందిగనీ మనస్సెందుకో సంక్షోభపడుతోంది. నెలాఖరు వారం. ఇంట్లో చాలా యిబ్బందిగావుంది. అప్పటికే రెండుసార్లు యెవరి దగ్గర అప్పు తెచ్చాడో రెండు పదులు తెచ్చింది ఖర్చు అయిపోయాయి. గోవిందరావు రెండు రోజులు పనికి వెళ్లలేదు. సూర్యం బావ పనికి వెళ్లలేదని ఆ వేళనే అతనికి వినిపించేటట్లు కొద్దిగా విసుక్కున్నాడు. ఆ విసుగు

యింట్లో డబ్బులేదని తెలిసాక వచ్చింది. అది పొరపాటున వచ్చింది. ఆ విసుగుబాటు విన్నాక కాఫీ త్రాగకుండానే గోవిందరావు వెళ్ళిపోయాడు. రాత్రి పది గంటలకుగాని రాలేదు. గౌరీతోపాటు సూర్యంకూడా ఆతృతగా చూసారు. గోవిందరావు త్రాగినవాడిలా జోగుకుంటూ వచ్చాడు. చీకట్లో అతని ముఖ భంగిమలు యెవరూ చూడలేదు. వచ్చి అంగట అరుగుమీద వాలు కుర్చీలో కూలబడ్డాడు.

'భోజనానికి లేవండి'

'ఆకలి లేదు.'

'మీకోసం చూస్తూ అన్నయ్య కూడ తినలేదండి.'

'చెప్పారా? ఆకలి లేదని' కాస్త గసిరాడు.

గౌరి దగ్గరగా వచ్చింది. ఒంటిమీద చెయ్యివేస్తే ఒళ్ళంతా వెచ్చగా వచ్చింది

'జ్వరం వచ్చిందన్నయ్యా' అంది.

సూర్యం గతుక్కుమన్నాడు. ఎప్పుడూ ఒక జబ్బు ఎరగని యితనికి జ్వరం యెందు కొచ్చింది?

'మందు తేనాండీ?'

'అక్కర్లేదు. లంఖనంతో పోతుంది. మీరు భోజనం చెయ్యండి.'

సూర్యం నాలుగు మెతుకులు నమిలి లేచిపోయాడు. గోవిందరావు రాత్రంతా జ్వరంతో మూలుగుతున్నాడు, మధ్యను కడుపులో నొప్పితో బాధపడుతున్నాడు. ఆ రాత్రంతా సూర్యంకు మగత నిద్రే. ఎన్నెన్నో ఆలోచనలు వస్తున్నాయ్. జీవితం మీద విసుగు పుట్తోంది. ఎంత సర్దుబాటు చేసుకుని బ్రతుకుదామన్నా యేవో చికాకులు, బాధలు వెంట తరుముకుని వస్తునేవున్నాయ్. ఈ వెంట తరుముకు వచ్చే బాధలపై బాణాలు ప్రయోగించడానికి ఆ డబ్బు బాణాలు తన దగ్గర లేవు. డబ్బు విలువ తనకు బాగా తెలిసింది ఈ రాత్రే. ఇంక యే మిత్రుని అడిగేపరిస్థితిలో లేడు. తన ఖర్చుకు తనే యేవగించుకున్నాడు. ఈ నెల సినిమాకు తనెందుకు వెళ్ళాలి? రాత్రి నిద్రపోయేముందు యీ కప్పు పాలు తనెందుకు త్రాగాలి? రెండు కూరలు బదులు ఆవకాయ ముక్కతో యెందుకు తినలేకపోవాలి? ఆఫీసులో పది గంటలకు టీ మానేస్తే కొంత మిగిలేదే? ఐనా తన స్వంతంకోసం యేం ఖర్చుపెట్టేస్తున్నాడు, తన తోటివారితో పోల్చిచూస్తే తన ఖర్చు చాలా తక్కువ. ఎవడో యాచిస్తే కాదనలేడు. ప్రతి ఆదివారం పాతిక మంది భిక్షకులికి బియ్యం యెందుకు వెయ్యమనాలి? ఏదో కీర్తి కోసం ప్రాకులాడి బ్రతుకుతున్నా ననిపించింది. ఎదుటి వాని నొప్పింపక తాను నొవ్వకోక ధన్యుడ నవ్వాలనే తాపత్రయమే తన్నిలా తన తండ్రిలా నత్తగుల్లను చేస్తున్నదేమోనన్న అనుమానం కలగసాగింది. తనను తను అసహ్యించుకుని గోవిందరావంకే అభిమానంతో చూడసాగాడు. ఎందుకో గోవిందరావులో నిజాయితీ తనకు నచ్చింది



గోవిందరావుకు డబ్బులేదు, హోదాలేదు, పదుగురిలో గౌరవంలేదు, పలుకుబడి అంతకంటెలేదు. అతను యీ సంఘంలో సాధారణ వ్యక్తి. అయినా తన వ్యక్తిత్వాన్నే ఒక బాణంగా చేసుకుని చెడుగును శిక్షించడానికి ప్రయత్నిస్తున్నాడు. నిరాధారంగా ఆధారంతో నున్నవాళ్లను కదుపుతున్నాడు.

ఇలాంటి వ్యక్తికి యీ జ్వరం కడుపు నొప్పి హృదయానికి తగ్గకపోతే డాక్టర్ని యింటికి పిలిపించే స్థోమతకూడా తనకు లేదు. సరియైన మందివ్వకండా అతని ఆరోగ్యం పాడవటానికి తను దోహదమైతే తన జీవితకాలం బాధపడ్తాడు. డబ్బు అప్పు సిగ్గువిడచి యెవర్ని అడగాలి? డబ్బున్న అభిమాన మిత్రులు తనకెవరూ లేరు. తనను గౌరవించిన వాళ్లు తనలాంటి వాళ్లే. అతను భయపడినట్లే హృదయానికల్లా గోవిందరావు జ్వరతీవ్రత హెచ్చింది. కొద్దిగా పలవరిస్తున్నాడు. మనిషిముఖం అప్పుడే పాడిపోయింది. ఏమీ తోచలేదు సూర్యానికి. గబగబ బయటకు ఆత్రుతగా వెళ్లి రోడ్డుమీద పడ్డాడు. అర్థం పర్థం లేకుండా యిటూ అటూ పదిసార్లు రోడ్డుమీదే తిరిగాడు. ఏం దారి? ఇంతలో ఒకాయన 'ప్రొద్దున్నే రోడ్డుమీద తిరుగుతున్నారు ఏమిటి విశేషం?'

'ఏమీ లేదండీ, మా బావగారికి జ్వరం ముంచుకొచ్చింది'

'పదండి చూద్దాం'

'హాఁ....పదండి....పదండి!' అంటూ ఆత్రుతగా ముందుకు నడిచాడు. ఆయన తన మిత్రుని బావమరది. ఏదో ముఖ పరిచయమేకానీ యిదివరకు అతని గురించి తొలిగా తెలియదు.

అతను పెద్దాసుపత్రిలో కంపౌండరుగా పనిచేస్తున్నాడు. కంపౌండరు గోవిందరావును చూసి

'పెద్దాసుపత్రికి వెంటనే తీసుకపోండి. ఇదేదో విషజ్వరంలా వుంది' అన్నాడు.

సూర్యంనోట మాటరాలేదు. 'సరే మంచిది' అన్నాడు. 'బయటకువెళ్లి రిక్షా తీసుకవచ్చాడు. తనదగ్గర మిగిలివున్న డబ్బులకు యిదివరకు యెన్నడూ బేరమాడనివాడు బేరమాడాడు. బావని రిక్షాయెక్కించి ప్రక్కన కూర్చున్నాడు. గోవిందరావుని తొలిసారి ముట్టుకోవటం యిదే. అందులో

నాలుగవపంచాలు

తను తలను సూర్యం భుజంమీద వాల్చాడు. ఎందుకో సూర్యం కళ్లల్లో నీరుపేరుకున్నాయ్. ఎన్నో చెడ్డ ఆలోచనలు మనసులో అడ్డూ ఆపూలేకండా కదిలాయ్. ఇతను లంచాలు తినే తన పై ఆఫీసరుకు బుద్ధి చెప్పబోయాడు. ఊర్లో పెద్ద రైతు అన్యాయాన్ని యెదుర్కున్నాడు. ఇంటావిడ దోపిడిని అరికట్టడానికి ప్రయత్నించాడు. ఈ కోట్టికొలువులో యేంచేసాడో? తనకు తెలియని యుద్ధం యెంతగా సాగించాడో? ఇన్ని యీ సామాన్యుడు చేసాడు. ఇతనికే అధికారంవుంటే యెన్నెన్ని మంచిపనులు జరిగేవి? ఎంతకుళ్లు కడిగేవాడు? ఎందరిని సన్మార్గులను చేసేవాడు? ఇతనెందుకు అధికారి కాలేదు? ఇతను చేసిన తప్పేమిటి? తెలివితేటలు, నిజాయితీలు వున్నంత మాత్రాన యీ లోకంలో ఉన్నతిగా బ్రతకలేం! ఏదో ఒక అజ్ఞాతంగానున్న వెలుగు మనుషుల వున్నతికి కారణమౌతుంది. అదే అదృష్టం అనుకుంటాను. అది లేనిది యెన్ని సుగుణాలున్నా వ్యర్థమే?' సూర్యం యిలా ఆలోచించుకుంటునే పెద్ద ఆసుపత్రి చేరుకున్నాడు. అంత వుదయం, కేజువాలిటీ వార్డుకు తీసుకవెళ్లాడు. వెళ్లేముందు బాత్రూముకు వెళ్లిన గోవిందరావు తోడు వుంటేగానీ తిరిగిరాలేక పోయాడు. అతనిని ఆసుపత్రిలో అన్ని అడ్డంకులు దాటి చేర్చేసరికి పదిగంటలైంది. ఈలోగా నోట్లో బుక్కెడుమందైనా పొయ్యలేదు. మనిషి మరింతగా నీరసం అయిపోయాడు. జనరల్ వార్డు లోపల యెక్కడా ఖాళీ లేదు. వరండాలో ఒకమూల మంచం దొరికింది. పైనుంచి గాలి వీస్తోంది. బాత్రూముకు ఆ చివరకు వెళ్ళాలి. వరండాలో క్రిందను కూడా రోగులు పడి వున్నారు. ఆశ నిరాశలమధ్య పెనుగులాడుతున్నారు. మంచంమీద పడ్డాక 'మీరు వెళ్లండి' అన్నాడు నీరసంగా. సూర్యం డాక్టరు వస్తాడేమోనని పదకొండు వరకు యెదురు చూసాడు. నర్సుతో చెప్పాడు యేదో మందివ్వండని. పెద్ద డాక్టరుగారు చూడంది యివ్వనందామె. 'మీరు వెళ్లండి. ఇక్కడ వుండకూడదు. రోగిని చూడాలంటే సాయంత్రం రావచ్చు' ముక్తసరిగా యీమాటలు విసుక్కుంటూనే చెప్పింది.

'వెళ్లండి, నాకేంకాదు' అన్నాడు గోవిందరావు.

సూర్యం కదిలాడేగాని మనస్సెంతో మహాసముద్రమైపోతోంది. మెల్లగా నడచుకుని యింటికి వెళ్లేసరికి పన్నెండు దాటింది. గౌరి ఆత్రుతగా యెదురు చూస్తోంది. ఆమెకు బాధ కలిగించకుండా వుండాలని 'ఏమీలేదు. జ్వరమే. రెండు రోజుల్లో నయం అయిపోతుంది.'

ఆమె జవాబు చెప్పలేదు. మౌనంగా వడ్డించింది. సూర్యంకు అన్నం వైపు చూస్తే డోకు వచ్చేంది. ఆ ఆసుపత్రి వాతావరణంనుంచి బయటపడలేదు. అక్కడ చూసినవే యింకా కళ్లకు కట్టుతున్నాయ్. ఎదురుగానున్న అన్నం ఈగలు, దోమల వలె అగుపించింది. ఏవో కదులుతున్న పురుగుల్లా వున్నాయ్. నెయ్యిగ, వాసన వేస్తున్న మందునీరులా అగుపించింది. మనసు మార్చడానికి ఒక పుస్తకం తీసాడు. అక్షరాలు సరిగ్గా కనుపించలేదు, ఎక్కడా ఆసుపత్రి రోగులూ వాళ్ళబాధలే అగుపిస్తున్నాయ్. ఓక్షణం పోయాక తను యెందుకో బలహీనుడయి పోయినట్లు సంశయించాడు. సర్వావయవాలు అదుపు లేకుండా సంచరిస్తున్నట్లున్నాయ్. నిస్త్రాణగా చాలసేపు పరుపుమీద యిటూ అటూ కదిలాడు. నాలుగుగంటలకు నిద్రనుంచి లేచాడు. అప్పటికే గౌరి ఆసుపత్రికి వెళ్లాలని కామోసు తయారైవుంది. ఆమెను చూడగానే సూర్యం మనసు విప్పుకుంది. అంతదూరం ఆమె నడచి వెళ్లలేదు. రానూపోనూ రూపాయైనా వుండాలి. ఎక్కడనించి వస్తుంది. ఒక స్నేహితుడు మరుచటిరోజు వుదయానికల్లా పదిరూపాయలు అప్పు యిస్తానని హామీ యిచ్చాడు. ఆమెను నడిపించలేను. ఎలాగో రేపటికి వాయిదావేస్తేగాని వీలు పడదు.

'నేను చూసివస్తానమ్మా రేపువెళ్ళొచ్చుగాని' ఆమాటలు నిస్సహాయతతో యెలా అన్నాడోగాని అక్కడ వుండలేక పోయాడు. గౌరి అమాయకంగా ఒకసారి చూసి వూరుకుంది. అతను కాళ్ళీడ్చుకుంటూ

ఆమె అతి సుందరంగా ఉంది ఎందుకని?



లక్మె వ్యానిషింగ్ క్రీమ్ ఇచ్చే ముక్తామయ ముఖ విలాసముతో

మీ చర్మములోనికి పోయి మాయమైనప్పుడు లక్మే వ్యానిషింగ్ క్రీమ్ ఏం చేస్తుంది? మీరు అందముగా కన్పింప చేస్తుంది-తక్షణం. కొంచెం రాసుకోండి. దాని సాటిలేని 'మౌక్తికరణ' చర్మ మెరుగును, మచ్చలను మసుపు చేస్తుంది. మీ ముఖానికి సుందరమైన ముత్యపు కాంతిని కలిగిస్తుంది.

కొంచెం లక్మే ఫేస్ పౌడరు ఇది తేలికైన ఆధారంగా, పైన అద్దుకోండి. ఇప్పుడు అద్దంలో చూసుకోండి...అది ఎంత అద్భుతంగా పనిచేస్తుందో మీకు చూడండి.

లక్మె వ్యానిషింగ్ క్రీమ్

ASP/L-95

Lakmé

ఆసుపత్రికి చేరేసరికి ఐదు దాటింది. గోవిందరావు మరీ పాలిపోయి వున్నాడు. సూర్యం దగ్గరకు రాగానే మెల్లగా గొంతుకతో 'గౌరి రాలేదేం ?'

ఈ ప్రశ్నకు జవాబివ్వకుండా ముఖం త్రిప్పేసాడు. సర్వేంద్రియాలు ఒక్కసారి వణికాయ్ అంతటితో వూరుకోక గోవిందరావు లోతుకుపోయిన కళ్ళు నిలబెట్టి 'ఎందుకొస్తుంది ? నేనంటే విసిగిపోయింది.'

'లేదుబావా...లేదు' చప్పున అని సూర్యం కళ్ళల్లో నింపుకున్న నీరు అతను చూడకుండా వుండాలని ముఖం దాచుకున్నాడు. 'నాలుగు ప్రాణాలు యెగిరిపోయినట్లయింది. కాస్సేపటివరకు యిద్దరూ మౌనంగా వున్నారు. ఇంకా గోవిందరావుకు జ్వరం తగ్గలేదు. తను అక్కడ వుండగానే వాంతులు చేస్తున్నాడు. గుండె పీకుతోంది అన్నాడు. అలా మంచంమీద పడుకోబెట్టి సూర్యం గుండెదగ్గర చేతితో రాస్తున్నాడు. కళ్ళుమూసి నిస్త్రాణగా గోవిందరావు చాలసేపటివరకు వున్నాడు.

ఇంతలో చీకటి పడింది. రోగులను చూడటానికి వచ్చినవాళ్ళు కదలిపోతున్నారు. కదలని వాళ్ళను వెళ్ళమని నర్సు శాసిస్తోంది వెళ్ళలేనివాళ్ళపై విసుక్కుంటోంది. ఆ కేకలువిని కామోసు గోవిందరావు కళ్ళు తెరచాడు. అలా సూర్యంవేపు చూస్తూ ఒక్కసారి అతని చెయ్యి పట్టుకున్నాడు. చేతి మండను నిమురుతూ 'బావా ! మీరు చెప్పింది అక్షరాలా నిజం' అన్నాడు.

'ఏమిటి చెప్పాను ?'

'పోరాటలేనిది శక్తిలేదు. శక్తిలేనిది పాపాలు కడగలేం ?'

'ఏం జరిగింది బావా ?'

'అబ్బే...ఏ...మీ...లేదు...నా యింట్లో తిని నా యింటి వాసాలే లెక్కపెట్టావురా అని...'

'అని...ఏం చేసారు ?'

'దేవునితో మొరపెట్టే దేముడే పీముడు రాసాడు'

'ఎవరాదేముళ్ళు ?'

'అధికారులు ! వాళ్ళదగ్గర డబ్బుతిని నన్నే నేరస్థుని చేసారు. నేనే అబద్ధం— వాళ్ళే నిజం'

నాలుగు మంచాలు

'ఇంతకీ మీకేం చేసారు బావా ? చెప్పండి. పై అధికారులను కలుసుకుంటాను'

గోవిందరావు చిరునవ్వు పెదాలమీద కదిలింది.

'ఏమిలేదు...,ఏమీలేదు' అని గొణిగి మళ్ళీ నిస్త్రాణగా కళ్ళుమూసాడు. అలా అతనివేపు చూస్తున్నకొద్దీ సూర్యంలో నిస్సహాయత వలన వుద్రేకం పొంగిపోయింది. కాస్సేపయ్యాక కళ్ళుతెరచి 'వెళ్ళండి. టైమయ్యింది' అన్నాడు.

'కాదు. ఏం జరిగిందో చెప్పండి'

'ఏమీలేదు. చెప్పినా మీరేమీ చెయ్యలేరు'

'లేదు చెప్పండి'

'మనుష్యులా న్యాయం పొందడానికి సాక్ష్యం కావాలండి బావగారూ! మీరన్న దైవశక్తికి మనుషుల సాక్ష్యం అక్కర్లేదు. ఆ శక్తిమీద నమ్మకం కలిగించారు. మీకు కృతజ్ఞుడ్ని'

ఆ తరువాత సూర్యం యెంత ప్రయత్నించినా అతనేమీ మాటాడలేదు. చివరకు—

'వెళ్ళండి.'

'ఈ రాత్రి యిక్కడే వుంటాను'

'నాకేం ఫరవాలేదు. నీరసం తప్పించి యింకేంలేదు. వెళ్ళండి. గౌరి ఒక్కర్తే రాత్రి వుండలేదు'

సూర్యం కదల్లేక కదిలాడు. సరాసరి యింటికి వెళ్ళలేకపోయాడు. నిస్సహాయత అతని శరీరమంతా ప్రాకిపోయింది, ఎక్కడలేని నిస్పృహతో మనస్సంతా నిండిపోయింది. ఏకాంతంగా సముద్రపుతీరాన కూర్చున్నాడు. సముద్రం హోరంతా అతనిలో యిమిడి పోటుపోటులను సృష్టించాయి. ఎందుకో సముద్రంలో దూకాలన్న విసుగు కలిగింది. నీరసంతో ఆవులింతలు రాసాగినయ్. గుండె దడ పట్టుకున్నట్లు కొట్టుకోసాగింది. తన దగ్గరే డబ్బువుంటే స్పెషల్ వార్డులో గోవిందరావునువేసి పదిమంది డాక్టర్లు యెల్లవేళల్లో వుండేటట్లు చూసేవాడు. అతనికి సరియైన ఆహారమైనా యివ్వగలిగే పరిస్థితిలో తనులేడు. గోవిందరావు అన్న మాటలు పదేపదే చెవిలో రింగుమంటున్నాయ్. గౌరిని వెళ్ళకుండా చేసిన తనను దేముడైనా క్షమించలేడనుకున్నాడు. ఆమెను నడిపించైనా తీసుకువెళ్ళవలసింది. ఎంతపని చేసానని విసుక్కున్నాడు. అతని తరవాత మాటలు వింటుంటే చేత తుపాకిలేకుండా రణరంగంలోదూకిన వీరునిలా గోవిందరావు అయిపోయాడు. అటునుంచి వచ్చే తుపాకి దెబ్బలను పౌరుషంవున్నా తట్టుకోలేని మనిషైపోయాడు. అతని నిస్పృహ అతనిని విరాగిని చేసింది. దైవశక్తిమీద ఆధారపడనిచ్చింది.

ఇంటికి చేరుకునే సరికి గౌరి యెదురు చూస్తూనేవుంది. రాగానే 'ఎలా వుందన్నయ్యా' అంది. వెంటనే జవాబు చెపక్పోతే అనుమానాలకు తావుతీస్తుందని

'కాస్త నయంగా వుందని' అబద్ధం ఆడాడు.

అలా అబద్ధం ఆడినందుకు ఆ రాత్రి అంతా బాధపడ్డాడు. 'అతనికి నిద్రపట్టలేదు. ఒంటిగా అంత నీరసంగానున్న మనిషిని విడిచిపెట్టి యెలా రాగలిగావని మనస్సు వేధిస్తోంది. ఒకోసారి వెళ్ళాలని లేచిపోయేవాడు. మళ్ళీ యీ రాత్రివేళ — అసలు తలుపే తియ్యరు. ఆసుపత్రి ఆవరణలోనికే వెళ్ళనివ్వరన్న నిస్పృహ పరుపుమీద వాలనిచ్చేది. రేపు డబ్బుదొరకకపోతే యెదురింటామె దగ్గర వేడ వడ్డీలకైనా డబ్బిమ్మని అడగా అనుకున్నాడు. ఆమె వడ్డీకి తనకివ్వడానికి ఒప్పుకోదు. అందుకు దగ్గర డబ్బు లేదంటుంది. అప్పుడు వాళ్ళయింట్లో, దొంగతనం

జంట

గుండెలోని గుబులంతా నీతోటి సెప్పితే
మనసులోని దిగులంతా దూదిలాపోతాది.
పూవులో రేకలన్ని నీవేనని నేనంటె
ఆ పూవులోని వాసనలు నేనేయనిఅంటావు.
మింటిలో వెలుగంతా నీ కంటిలో మెరుపంటె
ఆ మెరుపులోని తళుకంతా నేనేయని యంటావు.
ఒంటిగా యింటిలో తోచదని యిప్పంటె
మనసంతా మంచులా కరిగిపోతాది.
ఏ తాడకెల్లినా, ఏ వాడ కెల్లినా
చేతులో చెయ్యేసి, జంటగానే యెల్లాలి.
జంటగానే యెల్లాలి—

— వి. సీతారామారావు.



110 ML
HEWLETT'S MIXTURE
WITHOUT OPIUM
INDICATED IN PYROSIS INDIGESTION AND STOMACH AND BOWEL TROUBLES
THIS PREPARATION DOES NOT CONTAIN OPIUM
DOSE: 3.5 ml (one teaspoonful) in water three times a day after food
MANUFACTURING CHEMISTS
London EC 2
7/63

చేస్తైనా మా గౌరి మాంగల్యం కాపాడాలి. ఆమె మాంగల్య రక్షణకోసం తన బతుకేమైనా సరే ఫరవాలేదు. ఎన్నో అనుకున్నాడు. ఎన్నెన్నో మంచిచెడ్డలు వూహించుకున్నాడు. కొన్ని నిర్ధారించుకున్నాడు. ఆ నిర్ధారించుకున్న ఒక్క విషయం రేపు గోవిందరావు గురించి సరియైన చికిత్స చెయ్యించాలి. అలా చెయ్యాలంటే తను ఆ పెద్ద డాక్టర్ని యింట్లో చూసి పాతికరూపాయలు చెల్లించుకోవాలి. అతను అప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాడు. అతని శ్రద్ధచూసి వార్డులో నర్సులు శ్రద్ధ కనపరుస్తారు. ఇది అవినీతి అనుకున్నా నీతిగ వుండి దగ్గిర ప్రాణం పోగొట్టుకునే తెలివితక్కువవాడు కాడతను. ఈ నిర్ధారణకు వచ్చాక మాగన్ను నిద్దరపట్టింది. నిద్దర్లో యేవేవో కలలు వచ్చాయ్. అన్నికలలు జ్ఞాపకంలేవుగాని జ్ఞాపకంవున్న కలలన్నీ చెడ్డకలలే. అవి తలచుకుంటుంటే ఆతృత హెచ్చి గుండెదడ పట్టుకుంది. ఇంతలో ధనిమని శబ్దం వినిపించింది. తుళుక్కుపడి లేచాడు. కొబ్బరిచెట్టునించి కొమ్మొకటి రాలింది.

అలా పరుపుమీద నిద్రపోకండా కూస్సాడు తెల్లారుతుందా అని యెదురుచూస్తూ కూర్చున్నాడు. వేకువఝామునే 'కాఫీ పెట్టమ్మా' అన్నాడు. పక్కింటినుంచి ధర్మాసుఫ్లాస్కు అడిగి తెలతెలవారుతుండగా కాఫీ పట్టుకొని ఆసుపత్రికి పరుగెత్తాడు. అప్పడే తెల్లవారుతోంది. గేటు జవాను బతిమాలితేగాని వదల్లేదు. వార్డుమెట్లు యెగబ్రాకాడు. గబగబ వార్డు గదిలోనించి వరండావేపు నడిచాడు.

నాలుగవమంచాలు

మంచంమీద పరుపు లేదు. ఉత్తయినుప వూచలు అగుపిస్తున్నాయ్. ఆతృతగా ప్రక్కవాడ్ని 'యీయనేడీ' అన్నాడు.

'రాత్రిర పదిగంటలకు పోయాడు.'

'ఎక్కడికి ?' ఈ ప్రశ్న అప్రయత్నంగా అడిగాక కాళ్లు గజగజ వణికాయ్. అలా వణుక్కుంటూ వార్డులోనికి రాగానే ఒక కళ్ళద్దాలు పెట్టుకున్న పెద్దమనిషి.

'నీకు బుద్ధిలేదయ్యా. చదువుకున్నవాడిలా వున్నావ్. అంత సీరియస్‌గా వున్నవాడి దగ్గర రాత్రి యెవర్నీ వుంచకుండా పోతారా ?'


'ఆయనెక్కడ ?' సూర్యం యేం మాటాడుతున్నాడో యేమిటో తెలియటం లెదు.

'ఐసురూములో' అన్నాడతడు కోపంగా. ఇంతలో నర్సు దగ్గరకు వచ్చింది. మలయాళీపిల్ల ఇంగ్లీషులో,

'సారీ'

ఆమె విచారాన్ని వెలిబుచ్చి గోవిందరావు బట్టలు యివ్వబోయింది. ఆ బట్టలు అందుకోకండా సూర్యం గబగబ మెట్లుదిగి పోయాడు. దిగువ మెట్లుదిగాక మరి బలంలేక పోయింది. తనే అక్కడ పడిపోతా ననుకున్నాడు. ఇప్పుడేం చెయ్యటం ? ఇంటికెలా వెళ్లటం ? గౌరికెలా యీవార్త చెప్పటం ? ఆమె తన జీవితకాలం తనను క్షమిస్తుందా? ఏం దారి ? దారి తెలియకండా నడుస్తూ పోతున్నాడు. ఆసుపత్రంతా స్మశానంలా అగుపించింది. అందులో తనూ ఒకభూతమై సంచరిస్తున్నట్లు అయిపోయాడు. తను మనిషి రూపంతో లేడు. తన గుండె భూతమై కొట్టుకుంటోంది. యెండుటాకు గాలిలో కదలినట్లు కదలిపోయాడు. ఆసుపత్రి గేటుదాటాక కూలబడి పోయాడు. ఎలాగో 'యే రిక్షా' అని పిల్చాడు. రిక్షాయెక్కాక కూడా తల్లతిప్పేస్తోంది. ఇంటికెలా వెళ్తానన్నబాధ ఒళ్లంతా క్రమ్మి శక్తిలేకండా చేసింది. తనేదో అయిపోతున్నాన్న ఆలోచన మనసులో కలగగానే పాదాలు తాకాడు. చల్లగా మంచులా వున్నయ్. తన గుండె పని చెయ్యటానికి సుముఖంగాలేదని తట్టగానే తనగుండె అదరిపోయి జబ్బువచ్చిందేమో ననిపించింది. గౌరి గోలవిని తనగుండె ఆగిపోవచ్చున్న అనుమానం హెచ్చింది. గాబరాతో గుండె గడగడలాడింది. కడుపు అల్లల్లాడింది. నరాలన్నీ పీకిపోతున్నయ్. ఒక్కసారి రిక్షా ఆపమన్నాడు, ఫ్లాస్కులో కాఫీ పోసుకున్నాడు, కాఫీ వద్దేగాని ఆయాసం తగ్గలేదు. కాఫీ త్రాగాక కళ్లల్లో నీరు వుబకసాగింది. కన్నీరు తుడుచుకోలేదు. నిన్న యింతవేళకి అతనిని రిక్షామీద యీ త్రోవనే తీసుకవచ్చాడు. అతను తన భుజంపై తలవాల్చి జన్మజన్మాలనించి వచ్చే సంబంధాలను జ్ఞప్తికి తెచ్చాడు. ఈ రోజు యింతవేళకి అతని చావుకబురు మోసుకవెళ్తున్నాడు. మళ్లీ అలాంటివ్యక్తి నింకా జన్మలో యెక్కడ యేవిధంగా కలుస్తానో అన్న ఆలోచన మనసులో ఒక మెరుపులా కదలింది. ఆ మెరుపు తరవాత మనసులో మళ్లీ గాఢాంధకారం ఫులుముకుంది. రిక్షా సందులోకి రాగానే సూర్యం సగం చచ్చిపోయాడు. ఇంటికి వెళ్లే ధైర్యం చిక్కలేదు. చప్పున దిగి యింటి గల యజమాని యింట్లో దూరాడు. అతన్ని చూడగానే 'ఏం బాబూ—ఎలా వుంది?' అని ముందుకొచ్చాడు. సూర్యం జవాబు చెప్పక పోవటం దగ్గరగా వచ్చి అతనిని తాకుతూ 'మాటాడవేం బాబూ?'

'ఏం చెయ్యటమో తోచకండా వుండిపో



చిన్నవాణ్ని ఇక్కడ మీరు తప్పించి నాకెవరూ లేరు'.

'పోయాడా?'

'అవును. రాత్రి. నా చెల్లెలికెలా చెప్పను?' సూర్యం యేడుపు యిక ఆపుకోలేక పోయాడు. ఇంటి యజమాని కళ్ళు నీటితో నిండిపోయాయ్. అతను ఓదారుస్తూ 'నేనున్నా బాబూ! నువ్వేం అధైర్య పడక. రాబోయే ధైర్యం తెచ్చుకో' బలవంతాన వాలుకుర్చీ మీద, కూర్చోబెట్టి 'ఒకరి నొసటి రాత నువ్వు కాదు గదా భగవంతుడు కూడా తప్పించలేడు,'

అతను భార్యను పిల్చాడు. ఆమె మెల్లగా సూర్యం యింట్లో కాలు పెట్టింది. ఒక్కసారి చెల్లెలి గగ్గోలు విన్నాడు. ఎగిరి పోతున్న గుండెను పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నట్లు తన చేతిని వక్షం మీద పెట్టుకుని గట్టిగా పట్టుకున్నాడు. కాళ్ళు చల్లబడే వున్నాయ్. ఒళ్ళంతా నిస్త్రాణతో పీక్కుపోతోంది.

ఇంటి యజమాని, అతని భార్య అంతా స్వంత యింట్లో జరిగిన సంఘటనలా తీసుకున్నారు. సూర్యంని తమ యింట్లో నించి కదల నివ్వలేదు. వెంటనే సూర్యం తండ్రికి టెలిగ్రాం యిచ్చాడు ఆసుపత్రికి వెళ్ళి శవాన్ని తీసుకువచ్చే యేర్పాటులు చేసాడు. ఊర్లో మీవాళ్ళెవరూ వున్నారా?' అని అడిగాడు. లేరని విన్నాక 'తంతులన్నీ నేనే జరిపించనా బాబూ' అన్నాడు. సూర్యం అప్పటికి తలవూపేసాడు.

శవం యింటికి వచ్చాక దుఃఖం భరించరానిదయ్యింది. అందులో చెల్లెలు గగ్గోలు వినలేకపోయాడు. ఆమెవేపు చూడలేదు. తలుచుకుంటేనే హృదయం స్పందిస్తూ బిగజారిపోతోంది. చిన్న ఆమె భర్త దగ్గరకు వెళ్ళనీయకుండా తను జీవితంలో యెన్నడూ చెయ్యని తప్పు చేసానని బాధ పడ్తున్నాడు. దీనికి సంజాయిషీ, సంతృప్తి ఆమెకే కాదు తన అంతరాత్మకు తనే యివ్వుకోలేడు.

అంతా పైవాళ్ళే గోవిందరావు కట్టెను మోసారు. పైవాడే తలకు నిప్పంటించాడు. సూర్యం లేవాలని ప్రయత్నించాడు. గుండెలో నొప్పిగా వుంది. కాలు కదిపితే గుండె దడ హెచ్చవుతోంది. పాదాలు మంచులో ముంచినట్లున్నాయ్. ఇంటి యజమాని యెంత ప్రార్థించినా సూర్యం కదలటానికి ఒప్పుకోలేదు.

ఇంటావిడ గౌరిని విడిచి పెట్టలేదు. 'నువ్వు యేడుస్తూ కూర్చుంటే అన్నయ్య వినలేడు. అప్పుడే గుండె దిగజార్చుకున్నాడు. ఆ బాబు కోసమైనా నువ్వు దుఃఖాన్ని దిగమింగమ్మా' అని ప్రతిమాలింది.

ఆమె యేడుపు వినకపోగానే సూర్యం మనసు పరిపరి విధాల పోయింది అన్నయ్య గురించి దుఃఖాన్ని దిగమింగుతోంది. లేక సూర్చపోయిందేమో? ఎలాగుందోయేమో?

చెల్లెలు యింట్లోనూ, తను యింటి గలవాళ్ళ యింట్లోనూ సాయంత్రం వరకూ గడిపారు. అప్పటికి సూర్యం తండ్రి, మేనమామ, తల్లి దిగబడ్డారు. లబో లబోమని తల్లి తలకొట్టుకుంది. కూతురి గతి అలా వుంచి కొడుకు పరిస్థితి చూసి మరింత కంగారుపడిపోయింది. చీకటి పడ్డాక సూర్యం మెల్లగా యింటి గుమ్మంలో కాలు పెట్టాడు.

'టెలిగ్రాం చూసి నమ్మలేక పోయాం నాయనా' తండ్రి అన్నాడు.

'గోవిందరావు కోపం తెలుసుగదా! కోపం మీద యేం చేసాడో? నిన్ను పోలీసులు పట్టుకొని యేం అల్లరి పెట్టున్నారో అనుకున్నాం. హమ్మయ్యా — బలవంతం చావుకాదు—వాడికి ఆయుస్సు లేదు— మనం యేం చేస్తాం' అని మేనమామ మనసు కుదుటపడి మెల్లగా అన్నాడు.

సూర్యం దేనికీ జవాబియ్యలేదు. మతి తప్పిన మనిషిలా వున్నాడు. జీవితంలో ఒక పెద్ద తుఫానులో చిక్కుకుని దెబ్బలు తిని నీరసపడ్డ మనిషిలా వున్నాడు. తల్లిని దగ్గర వుంచి రెండు రోజుల్లో గౌరిని తోడ్చుకుని తండ్రి మేనమామ తిరిగి యింటికి వెళ్ళిపోయారు. **(ఇంకా ఉంది)**

పిల్లలు—ఆరోగ్యము

ఇతర ఆహార విధానాలు

పసి పిల్లలకి పాలే కాకుండా వాటితో పాటు ఎ, సి, డి విటమిన్లు కల పదార్థాలని యివ్వడం చాలా ముఖ్యం. రెండవ నెల వచ్చినప్పటి నుంచి నీళ్ళు కలిపిన నారింజ రసం ఇవ్వాలి. ఇందులో సి విటమిన్ సమృద్ధిగా ఉంటుంది. ప్రెపేలిన్ లేక అడాక్సోలిన్ డ్రాప్స్ వాడటం వల్ల ఎ, డి విటమిన్‌లు లభ్యమవుతాయి. పలురకాల ధాన్యములతో తయారు చేయబడిన ఫారెక్స్‌లో విటమిన్ బి, ఇనుము గూడా ఉన్నాయి. నాలుగవ నెల రాగానే దీనిని రోజు కొకసారి ఒక స్పూను వేడి పాలతో కలిపి యివ్వాలి. అయిదవ నెలలో రెండుసార్లు యివ్వవచ్చు. ఆరవ నెలలో ఫారెక్సుని వేడినీటితో గాని పాలతో గాని ముద్దగా కలిపి రుచి కోసం పంచదార లేక గ్లూకోజుని కలిపి పిల్లలకి పెట్టాలి. ఇలా పెట్టడం వల్ల పిల్లలకి గట్టిగా ఉన్న ఆహారం మింగటం అలవాటు అవుతుంది. మొట్ట మొదట దీనిని రోజూ ఉదయం పదిగంటల ప్రాంతంలో పెడితే పిల్లలకి తేలికగా జీర్ణం అవుతుంది. కొంచెం అలవాటు పడిన తర్వాత రోజూ రెండుసార్లు పెట్టవచ్చును. ఈ ముద్దలో ఆపిల్ పండు లేక అరటి పండుని మెత్తగా చితకగొట్టి కలిపితే పిల్లలు తినటానికి బాగా యిష్టపడతారు.

పండు : బాగా మాగిన అరటి పళ్ళని మెత్తగానలగగొట్టి పెడితే త్వరగా జీర్ణం అవుతాయి, మింగటం కూడా తేలిక.

కాయగూరలు : కారట్, బీట్‌రూట్ వంటి దుంపలని బాగా కడిగి మెత్తగా ఉడక పెట్టి చెంచాతో బాగా చితుకగొట్టి పంచదార, లేక గ్లూకోజుని కలిపి 7 వ నెల లేక 8వ నెల వచ్చినప్పట్నుంచి పెట్టవచ్చు.


గుడ్డు, మాంసము : 8 వ నెల వచ్చిన తర్వాతనే యివి పెట్టాలి. మొదట గుడ్డులోని పచ్చ సొనని కొద్దికొద్దిగా అలవాటు చేయాలి. తెల్లసొన మంచిదికాదు. పిల్లలకి కూల్ డ్రింకులు, ఐస్‌క్రీములు ఇవ్వకూడదు.

మొదటి సంవత్సరములో ఆహార విధానము : బాగా వండిన అన్నము, పప్పు, కూరలు రోజుకి రెండుసార్లు పెట్టాలి. పళ్ళు కూడా పెట్టాలి. జీర్ణశక్తిని బట్టి గుడ్లు, మాంసములని పెట్టవచ్చును. నీళ్ళు కలపని పాలని బాగాకాచి రోజుకి రెండుసార్లు యివ్వాలి.

రెండవ సంవత్సరములో పిల్లల ఆహారపు అలవాట్లని రెండో సంవత్సరంలోనే పెద్దలు గమనించాలి. ఆహార విధానాన్ని వెంట వెంటనే మార్చకూడదు. ఆహారాన్ని ఎక్కువ తక్కువలు లేకుండా సరిగా యివ్వాలి. అలా యివ్వకపోతే అనేకరకాల వ్యాధులు రాగల అవకాశం ఉంది.

మూడవ సంవత్సరంలో : ఈ వయస్సులో రోజుకి కనీసం మూడుసార్లు ఆహారం తీసుకోడం అలవాటు చేయాలి. పిల్లలు వారి ఆహారం వాళ్ళే నిర్ణయించుకోడానికి పెద్దలు స్వేచ్ఛ నివ్వాలి. పిల్లలకి యిష్టంలేని ఆహార పదార్థాలు బలవంతంగా పెట్టకూడదు.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు



కొమ్మినేని
పార్వతీ శేషగిరిరావ్

ఉదయం తొమ్మిది గంటలు దాటుతోంది. చలికాలం కావడాన సూర్యుడు తన ప్రతాపాన్ని తీవ్రంగా చూపలేక పోతున్నాడు. మద్రాసు మహానగర పురవీధుల్లో, జనం ఉన్న కొద్ది ఎండవేడిని అనుభవిస్తూ తమ తమ గమ్యాలకు బయలుదేరారు.

శాంతి చేతిలో పుస్తకాలు ఊపుకుంటూ చకచకా నడుస్తోంది. తెల్లని ఆమె ముఖం ఎందుకో ఎర్రగా కందిపోయింది. కోపంతో కాబోలు కళ్ళు చికిలించుకొన్నాయి. ఎర్రని చీరా, అదే కలర్ జాకెట్టు వేసుకుందామె వాలు జడలో గులాబీ జారి పడిపోవడానికి సిద్ధంగా వుంది. దారిన పోయే కుర్రకారు ఆమె అందమయిన శరీరాన్ని పరీక్షిస్తూ దృష్టి త్రిప్పుకోలేక అవస్థ పడుతున్నారు.

శాంతి ఇదేమీ గమనించడం లేదు. ఏదో తపనగా, తదేక దృష్టితో ముందుకు పోతు న్నది.

మెయిన్ బజార్ దాటి కుడివైపు సందు లోకి ప్రవేశించింది. పది...పదకొండు... ఆఁ...అదే, పన్నెండవ నంబర్ ఇల్లు. ఆ ఇంటి ముందు ఆగిపోయింది. చిన్న డాబా ఇల్లది. ముందు ఖాళీ స్థలంలో రక రకాల పూల మొక్కలు, అందంగా రంగు రంగుల పూలతో విరగ బూసినయ్! గేటు దగ్గరగా వేసుంది. వాకిట్లో ముగ్గు, చల్లిన బంతి పూలూ, పసుపు, కుంకుమ సంక్రాంతి పండుగ దగ్గరకు వచ్చిందని గుర్తు చేస్తు న్నయ్! గేటు తెరుచుకుని లోపలికి అడుగు పెట్టింది శాంతి. వరండా మెట్ల వరకు నడచి...

'జానకీ' అంటూ పిలిచింది ఆయా సంగా నిట్టూర్చుతూ!

వాకిలి కర్టెను ప్రక్కకు నెట్టుకొని యాభై ఏళ్ళామె బయటికి వచ్చింది.

'జానకి లేదాండీ?' ఈసారి శాంతిగొంతు కొంచెం వణికింది.

ఆమె కళ్ళజోడు సవరించుకొంటూ శాంతివైపు ఎగాదిగా చూసి, 'జానకీ! ఎవరో వచ్చారు చూడు!' అంటూ చిన్న కేక వేసింది.

జానకి బయటికి వస్తూనే శాంతినిచూసి ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

'అరె! శాంతీ! నువ్వా? కమిన్, అడ్రస్ ఎలా తెలుసుకున్నావ్ ?' అంటూ లోనికి ఆహ్వానించింది.

'ఇదివరలో ఒకసారి నువ్వు చెప్పావుగా! అది గుర్తుండిపోయింది' అంటూ ఆమె వెంట లోపలికి నడిచింది.

జానకి కాలేజీకి వెళ్ళడానికి తయారవు తుందిలా వుంది, మంచి హడావిడిలో ఉంది. లోపల గదిలో శాంతిని కూర్చోపెట్టి 'కాఫీ తెస్తానుండు' అంటూ వెళ్ళబోయింది జానకి.

'వద్దు. కాఫీ త్రాగే బయలుదేరాను. నువ్వు త్వరగా డ్రస్సవు, వెళదాం. నీతో మాట్లాడాలి.' అంటూ వారించింది శాంతి.

'నాతో మాట్లాడాలా? ఏమిటబ్బా అంత గొప్ప విషయం?' – నవ్వుతూ అంటూ మరొక గదిలోకి వెళ్ళి డ్రస్ చేసుకోసాగింది జానకి. శాంతి తన ఇంటికి రావడం జానకికి ఆశ్చర్యం, దాంతోపాటు ఏదో తెలియని అనుమానం కలిగినయ్! కాలేజీలో శాంతి తనకంటే సీనియర్! తను కాలేజీలో చేరిన మొదట్లో శాంతి తనతో ఎంతో సరదాగా మాట్లాడేది. అటువంటిది ఒక నెల నుంచి తనతో మాట్లాడడమే మానివేసింది. ఎన్నో సార్లు తన యింటికి రమ్మని ఆహ్వానించినా రానిమనిషి, యిలా చెప్పా పెట్టాకుండా ఎందుకొచ్చిందో? ... ఆలోచనలతోనే పను లన్నీ ముగించుకొంది జానకి, పుస్తకాలు పట్టుకుని శాంతి దగ్గరకు వచ్చి 'పద! వెళదాం' అంది. శాంతి తల ఎత్తి ఆమెను చూసి, లేచింది.

ఆకుపచ్చ జార్జెట్ చీరా, తెల్లనిగ్లాస్కో జాకెట్టు, రెండు జడలు, చేతికి సన్నని వాచీ, నిరాడంబరంగా వుంది ఆమె అలంక రణ. చామనచాయ, పెద్ద అందమయినది గాకపోయినా వికారి మాత్రం కాదు.

'దీనిలో ఏం ఆకర్షణ ఉందని, అతను దీని వెంటబడ్డాడు' అని మనస్సులోనే గొణు క్కొంది శాంతి.

వరండాలో పడే ఎండలో చలి కాచుకుం టున్న తల్లితో, 'వెళ్ళొస్తానమ్మా' అంది జానకి.

'వెళ్ళిరా! అదేమిటే టిఫిన్‌బాక్సు ఏదీ?'

'ఈ రోజు వద్దులే! క్యాంటీన్‌లో టిఫిన్ చేస్తాను' అంటూ గేటుతెరచి వెళ్ళబోయిన జానకి, వెనక్కొచ్చి, బంతిపూలు రెండు కోసుకొచ్చి శాంతి కివ్వబోయింది.

'బంతిపూలు నా కిష్టం వుండదు.' గంభీరంగా అంది శాంతి. ఒక్క క్షణం మొఖం చిన్నబుచ్చుకుని, అంతలోనే నవ్వే స్తూ వాటిని తన జడలో తురుముకుంది జానకి.

సందు దాటి మెయిన్ బజారుకొచ్చా రిద్దరూ. జానకి శాంతి వైపు చూస్తూ ఆలోచిస్తోంది. శాంతి తనతో ఏం మాట్లా డాలి అనుకుంటుంది? ఆమె ముఖం ఎందుకు అలా కందిపోయి, కోపంగా వుంది? ఆమె యిన్నాళ్ళూ తనతో మాట్లాడటం ఎందుకు ఆపేసింది ...

శాంతి మౌనాన్ని భంగపరుస్తూ...'నిన్న సాయంత్రం నువ్వు బీచ్‌కి వెళ్ళావుగదూ?' అనడిగింది. ఆ ప్రశ్నకు ఉలిక్కిపడింది జానకి.

'లే...దు! ఆఁ అవును. ఎందుకు? నువ్వూ వచ్చావా?' కంగారు పడింది జానకి.

శాంతి పేలవంగా నవ్వి 'అవును. వచ్చాను. నీవెంట మరొకతను వున్నాడు. అందుకనే దూరంగా ఉండిపోయాను' అంది.

ఆ మాటతో జానకి నవనాడులు కృశిగి పోయినై! అయితే శాంతి, తను రాజాతో బీచ్‌కి వెళ్ళడం చూసిందన్న మాట. అయ్యో! ఈ విషయం నలుగురికి తెలిస్తే?... గాబరా పడింది జానకి. మళ్ళీ 'తెలిస్తే యేం? తనూ, రాజా త్వరలోనే పెళ్ళి చేసుకోబోతున్నారు. దీనిలో తప్పే ముంది. అయినా, నా స్వవిషయం ఈమె కెందుకు?...అనుకుని మనసు కుదుటపరుచు కుని, యింకేమి అడుగుతుందో అని ఎదురుచూసింది. కానీ, కాలేజీ దగ్గరపడే వరకూ, శాంతి ఏమీ మాట్లాడలేదు.

'అలా తోటలో కొంచెంసేపు కూర్చొం దాం రా' అంటూ జవాబుకి ఎదురు చూడ కుండానే తోటవైపు నడిచింది శాంతి. అప్పటికే బెల్లు అయిపోవ, స్టూడెంట్సు అందరూ తమతమ క్లాసుల్లోకి వెళ్ళి పోతున్నారు.

కాగితం పూలచెట్టు గుబురులో యిద్దరూ కూర్చున్నారు.

'భాస్కరం ఎన్నాళ్ళుగా తెలుసు నీకు?' సూటిగా జానకి కళ్ళల్లోకి చూస్తూ ప్రశ్నించింది శాంతి.

ఒళ్ళు మండిపోయింది జానకికి. యింత సేపూ సస్పెన్సులో పెట్టి యిదా అడిగే అడగదల్చుకుంది?... అదీగాక, ఏమిటా చూపు! కోపంగా, తీక్షణంగా! వచ్చిన కోపాన్ని దిగమింది...

'భాస్కరం ఎవరు?' విసుగ్గా ఎదురు ప్రశ్న ప్రశ్నించింది జానకి

'బుకాయించకు. అతనితో నువ్వు చాలా చోట్ల కనిపించావని వాళ్ళూ వీళ్ళూ చెబు తుంటే యిన్నాళ్ళు నమ్మలేక పోయాను. నిన్న నేనే ప్రత్యక్షంగా చూసాను' కోపంతో కళ్ళు ఉబికినయ్ శాంతికి.

'బుకాయించ వలసిన అవసరం నాకు లేదు. నువ్వు చెప్పే భాస్కరం ఎవరో నాకుతెలియదు.' కఠినంగా జవాబుచెప్పింది జానకి.

'పేరయినా వినలేదుగదూ? అయితే నీకేమి తెలియదంటావ్?' హేళనగా అడి

కింది శాంతి.

జానకి ఓర్పు నశించిపోయి, 'అనవసరంగా క్రాస్ ఎగ్జామిన్ చెయ్యకు. నువ్వు చెప్పే భాస్కరం పేరయినా నేను వినలేదు. నువ్వు పొరబడివుంటావు. నాకు క్లాసుకు టైమయింది. వస్తా' అంటూ విసురుగా లేచి వెళ్ళిపోయింది జానకి.

వెళుతున్న ఆమెను చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తూ అలానే కూర్చుండి పోయింది శాంతి.

* * *

ఆ తరువాత వారంరోజులు జానకి కాలేజీకి రాలేదు. శాంతి జానకికోసం రోజూ ఎదురు చూస్తూనేవుంది. పాఠాలమీద ధ్యాస పోవడంలేదు తనకు. జానకి, తన భాస్కరంతో ఎక్కడెక్కడో షికార్లు కొడుతున్నట్లు ఆలోచనలు వస్తున్నయ్! తను కళ్ళారా చూసింది ఆరోజు. భాస్కరం చేతుల్లో వాలి జానకి, అతనితో ఎంతో చనువుగా మాట్లాడటం! అయితే...అయితే భాస్కరం ఆమెను పెళ్ళిచేసుకుంటాడా? తనని మర్చిపోతాడా? అయితే తనను భాస్కరం మోసం చేసినట్లేనా? అసలు ఆ రోజు...బీచ్‌లో భాస్కరాన్ని జానకిని ఒకటిగా చూసిన రోజు ... వాళ్ళిద్దర్నీ రెడ్ హాండెడ్‌గా పట్టుకునుంటే?... ఛ! ఆ దృశ్యాన్ని చూడలేకేగా, ఒక్కక్షణం అక్కడ వుండలేకేగా, తను టాక్సీలో యింటికి వెళ్ళిపోయింది...అలా వెళ్ళిపోకుండా, ఆరోజే భాస్కరాన్ని నిలదీసినట్లయితే?... ఏమో? యింత పనిచేసినవాడు, తనను గుర్తుపట్టనట్లుగా ప్రవర్తిస్తాడని నమ్మకం ఏముంది? ఆ క్షణంలో తనెవరో అతనికి తెలియదంటే,...జానకిముందు తనకు ఎంత పరాభవం జరిగివుండేది?...అసలు అదే, ఏదో ఎత్తువేసి, అతన్ని వలలో వేసుకుని వుంటుంది. ఎలాగయినా భాస్కరాన్ని ఆమె నుండి తప్పించాలి. తనవాణ్ణిగా చేసుకోవాలి. అప్పటివరకూ తనకుశాంతి, ప్రశాంతతలేవు. ఏవిధంగనయినా భాస్కరం తనవాడుకావాలి. ...అంతే! ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా క్లాసులోంచి బయటకు నడిచింది శాంతి.

తను యిప్పుడు ఎక్కడికి వెళ్ళాలి? ... భాస్కరాన్ని కలుసుకోవాలి. తన వేదన అంతా అతని ముందు వెళ్ళడించాలి. కానీ...కానీ...భాస్కరం యిల్లు ఎక్కడని తను వెతుకుతుంది? ఎన్నిసార్లు అడిగినా భాస్కరం తన అడ్రసు చెప్పలేదు. వెనక్కి వెళ్ళి కాలేజీ హెడ్‌క్లార్కుని అడిగితే?... ఛీ! వాళ్ళంతా ఏమనుకుంటారు?...భాస్కరం!...ఎక్కడున్నావ్ నువ్వు! నా ఆవేదన అర్థం చేసుకోవూ? ... అతని అందమయిన విగ్రహం ఆమె కళ్ళముందు మెరిసింది.

భాస్కరం క్రితం సంవత్సరంతో బి.ఏ. కోర్సు పూర్తి చేసుకొని కాలేజీ వదిలిపెట్టాడు. అతను బి. ఏ. లాస్ట్ ఇయర్‌లో ఉండగా, తను పి. యు. సి. లో ప్రవేశించింది. కాలేజీకల్లా అందగాడయిన అతను చుక్కల్లో చంద్రునిలా ప్రకాశిస్తూ ఉండేవాడు. బాగా డబ్బున్నవాడూ, స్థితిమంతుడు అవడం మూలాన, అతని కారూ, హోదా చూసి, అతని పరిచయానికై అందరూ తహతహలాడుతుండేవారు. కొందరు అమ్మాయిలు తెగించి అతనికి ప్రేమలేఖలు కూడా వ్రాసేవారు. తను మాత్రం అతన్ని ఎప్పుడూ లెక్కచేయనట్లుగా ప్రవర్తించేది. ఆ ప్రవర్తనే, అతనికి తన మీద మంచి అభిప్రాయాన్ని కలిగించి ఉండొచ్చు. ఒక మంచి ముహూర్తాన, అతను తనతో మాట్లాడటం సాగించాడు. కారులో లిఫ్టు యిస్తాననేవాడు. కానీ తనెప్పుడూ ముభావంగానే ఉండేది. కొన్నాళ్ళకు, భాస్కరం పట్టిన పట్టు విడవకుండా, తనకోసం తపన పడటం గమనించి, అతను తనను ప్రేమిస్తున్నాడని నమ్మి, మనస్సు చలించి, పట్టు వీడి, అతని కారెక్కింది. అంతే!... ఆ తరువాత కొన్నాళ్ళు ఆనందంలో తేలిపోయింది తను. సినిమాలు, షికార్లు, పిక్‌నిక్‌లు—యిన్నాళ్ళూ చాలా సరదాగా గడిచింది. తను భాస్కరానికి భార్య నయిపోయినట్లుగానే కలలు గన్నది. తను పెళ్ళి ప్రసావన తెచ్చినప్పుడు, 'నా భార్య కూడా బి. ఏ. అనిపించుకోవాలి. నాతో సమానమైన చదువుండాలి. ఆ తరువాతే పెళ్ళి. ముందు డిగ్రీ కోర్సు పూర్తి చెయ్!' అనేవాడు—అని తనను మురిపించాడు. తను వాళ్ళింటికి వస్తానంటే—'అప్పుడే వద్దు' అనేవాడు. కనీసం అడ్రసయినా చెప్పేవాడు కాదు. ఎక్కడో మాంబళంలో వుంటున్నానని అనేవాడు. తనని కలుసుకోవా లనుకున్నప్పుడల్లా, లోకల్ కార్డు వ్రాసేవాడు. కాని రెండు నెలలనుంచీ అతని జాడ తనకు తెలియలేదు. ఇన్నాళ్ళూ తను ఎన్నో అనుమానాలకూ, ఆలోచనలకూ గురి అయింది. మనస్సు బాగుండక, చదువు మీద ధ్యాస రాక, ఒక రోజు బీచ్‌కి వెళితే......తను చూసింది...భాస్కరాన్ని, జానకిని—కలిసి—ఒకటిగా! జంటగా!...కారు హారన్ల శబ్దంతో ఉలిక్కిపడింది శాంతి తను యిప్పుడు నడిరోడ్డుమీద వుంది. ఆలోచనలు కట్టిపెట్టి ఫుట్‌పాత్ పైకెక్కి, తన యింటికి నడక సాగించింది శాంతి.

* * *

యింటికి చేరుకునే సరికి హాల్లో ఆమె చిన్న తమ్ముళ్ళు బంతి ఆట ఆడుతున్నారు. పుస్తకాలు టేబిల్ పైకి విసిరి ప్రక్కకి తిరిగింది శాంతి. ఆశ్చర్యపోతూ, 'జానకీ, నువ్వా? ఎప్పుడొచ్చావ్' అంది, మూలగా సోఫాలో కూర్చొని వున్న జానకిని చూసి.

నీరసంగా నవ్వింది జానకి.

'కొంచెం సేపయింది. అలా డాబా మీదకు వెళ్దామా?'

'రెండు నిమిషాల్లో వచ్చేస్తాను' అంటూ లోనికి వెళ్ళి, కాసేపటికి తల్లి పెట్టిచ్చిన కాఫీ రెండు కప్పులతో తెచ్చి ఒకటి జానకికి యిచ్చి, ఒకటి తను త్రాగింది శాంతి.

'నేను కాలేజీ నుండి యింత త్వరగా వచ్చేస్తానని ఎలాగనుకున్నావ్?' అడిగింది శాంతి.


'సాయంత్రానికైనా వస్తావు కదా అని, మనస్సు బాగుండక ముందుగానే వచ్చేసాను' జవాబిచ్చింది జానకి. యిద్దరూ డాబా పైకి వెళ్ళారు.

'ఆరోజు అలా అడిగినందుకు కోపం వచ్చిందా?' శాంతే మొదలు పెట్టింది సంభాషణ.

'లేదు' కాస్సేపాగి 'శాంతీ! నీ సహాయం అర్థించడానికి వచ్చాను. హెల్ప్‌మి'...అంది కళ్ళల్లో ఉబుకుతున్న నీళ్ళను తుడుచుకుంటూ!

'చెప్పు ఏమిటో' శాంతి కనుబొమ్మలు ముడివడినయ్! జానకి అడగబోతున్న దేమిటో తనకు తెలుసు. లేని గాంభీర్యాన్ని తెచ్చుకుంది శాంతి.

'నేను రాజాని ప్రేమించాను. అతనికీ, మా అన్నయ్యకు ఏదో సినిమా డియ్యే





కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియూ దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి.

ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!

శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసె పళ్లకు...ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్ట్ కంటె కాల్గేట్‌నే కొంటారు!

పూర్తి దంత రక్షణకు
కాల్గేట్ టూత్ బ్రష్
వాడండి. 15 రకములలో
ప్రతివారికి అనువైనది
లభించును.

...రుతో పరిచయం అయిందట: అప్పు డప్పుడూ మా యింటికివస్తూ వుండే వాడు. నాకుమాత్రం, ప్రతిరోజూ కాలే జీకి వెళ్ళే దోవలో కనపడి బలవంతంగా కారు లిఫ్టు యిస్తుండేవాడు. అలా మా పరిచయం పెరిగింది. నన్ను పెళ్ళిచేసు కుంటానని మాయపుచ్చాడు. మా పరి చయం చాలాదూరం పోయింది. నాకిప్పుడు మూడవనెల అని నిన్న డాక్టరు పరీక్షచేసి చెప్పింది. యింట్లో తెలియకుండా జాగత్త పడ్డాను. రాజు, నాకిచ్చిన ఫోన్ నెంబరు ద్వారా ఈ విషయాన్ని అతనికి తెలియు చేసాను. కడుపుతీయించుకోమని నిర్లక్ష్యంగా చెప్పి, పెళ్ళిమాట ప్రస్తావిస్తే, అది జర గనివని అంటూ ఫోను పెట్టేశాడు. ఏం చెయ్యాలో తెలియలేదు. యింట్లో చెపితే చంపేస్తారు. రాత్రి అన్నయ్యను మాటల్లో పెట్టి రాజా సంగతులు విచారించాను. అతని పేరు......పూర్తిపేరు... భాస్కరరాజు అట. నా తలగిర్రున తిరిగింది. ఆరోజు నువ్వు అడిగిన భాస్కరం, నారాజూ ఒక రేనా? అనే సందేహం కలిగింది. ఏదో అనుమానం వచ్చి, 'అతనికి పెళ్ళయిందా?' అని అడిగాను. 'అంత పరిచయం నాకు లేదు. తెలీదు' అన్నాడు అన్నయ్య. చివ రకు మాయమాటలు చెప్పి, అన్నయ్య దగ్గర అతని అడ్రసు తెలుసుకున్నాను.' కాస్సేపాగి మళ్ళీ ప్రారంభించింది జానకి 'వాళ్ళ యింటికి నేరుగా వెళ్ళి అతని తలి దండ్రులను కలుసుకుందామని బయ ల్దేరాను. ఒక్కదానికే ధైర్యం చాలలేదు. అందుకే నిన్ను తీసుకెళదామని వచ్చాను. ప్లీజ్! హెల్ప్‌మి!' అంది పెల్లుబికివస్తున్న ఏడుపును దిగమింగుతూ!

శాంత నిశ్చేష్టురాలయింది. ఏమిటీ... భాస్కరం...రాజు... భాస్కరరాజు. ఎంత మోసం. అయితే తనగతి?...తన మానం, కాలుజారి అగాధంలో పడిపోయింది. తన జీవితం నాశనమయింది. ఎలా?...ఎలా ?—

జానకి ఏడుపుతో మళ్ళీ ఈ లోకంలో పడ్డది శాంతి. పాపం! జానకి...గర్భవతి... ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డకు ఎవరు రక్షణ?...

'ఏమిటే అలా అయి పోయావు శాంతీ!'

'ఆఁ! ఏంలేదు...ఏంలేదు జానకి! నువ్వా నాడు భాస్కరం తెలియదంటే, నిన్ను అపార్థం చేసుకున్నాను. క్షమించు. భాస్కర రాజు యింత మోసం చేస్తాడా; ఎంతమంది అమాయికుల్ని యిలా నాశనం చేస్తాడో, చూస్తాను. ఈ రోజుతో అతని పాపం పండింది. లే! పద! అతని అంతు తేలు స్తాను' పళ్ళు కొరికింది శాంతి.

జానకి చెప్పిన అడ్రసు ప్రకారం టాక్సీలో బయలుదేరారు యిద్దరూ! శాంతి, తనకూ భాస్కరానికి మధ్య నడిచిన కథ జానకితో చెప్పదలుచుకోలేదు. తనూ, అతని విషయంలో కాలు జారింది. భయంకర మైన భవిష్యత్తు ఆమె కళ్ళముందు తారట్లాడింది. తను స్వతహాగా ధైర్యవం తురాలు. తన జీవితాన్ని ఎలాగయినా దిద్దుకో గలదు. సమాజాన్ని తట్టుకుని నిలువగలదు. కానీ...పాపం ... జానకి...గర్భ వతి ..కాబట్టి— కాబట్టి, అతను నావాడు గాకపోయినా, దేవుడనేవాడుంటే, జానకి కయినా దక్కనిస్తే చాలు, అనుకుంది భగవంతుని స్మరిస్తూ! ఆ రోజు ఉదయం వరకూ లేని తన త్యాగబుద్ధిని తనే ప్రశం సించుకుంది.

* * *

సువిశాలమైన మేడ ముందు ఆగింది

తాంబూలము—గుణాలు

తాంబూలము

భోజనానంతరం లేదా ఫలహారానంతరం తాంబూలం సేవించడం చాలామందికి అల వాటు.

తాంబూలంలో పుచ్చిపోయిన చెక్కలు వాడకూడదు. చెక్కలకు బూజుకాని, క్రిములు కాని లేకుండా చూసుకొని మంచి చెక్కల్ని తాంబూలంలో వాడాలి. తమలపాకుల ఈనెల సందున కీటకాండములుండకుండా చూసు కోవాలి. సున్నంలో రాళ్ళు లేకుండా చూసు కోవాలి. మెత్తని గవ్వసున్నం వాడడం శ్రేష్ఠం! తెల్లని తమలపాకులు శ్రేష్ఠ మైనవి. నవి. ఎండిపోయినవి, ఛిలమయినవి, వడలినవి పురుగులు పట్టినవి వాడకూడదు.

తమలపాకులు నీటిజిగటును, దుర్గం ధాన్ని, శ్లేష్మాన్ని, వాతాన్ని, గుండెలలో భారాన్ని, కడుపులోని వాతాన్ని, రసదోషాన్ని అజీర్ణాన్ని పోగొట్టును. వీర్యానికి వేడి పుట్టిస్తాయి. పొట్టకు, గుండెకు, బుద్ధికి బలమిస్తాయి. జ్ఞాపకశక్తిని హెచ్చిస్తాయి. దంతవాతాన్ని తగ్గిస్తాయి. గొంతుకను, రొమ్మును శుభ్ర పరుస్తాయి. జీర్ణశక్తిని పెంపొందిస్తాయి.

కళ్ళనొప్పులు, రేచీకటి, ఇంకేమయినా కళ్ళ జబ్బులున్నట్లయితే తమలపాకుల రసాన్ని కొంచెం కళ్ళలో పిండండి. ఆ బాధలు చాలా వరకూ తగ్గుతాయి.

తమలపాకుల రసాన్ని లోనికి తగుమోతా దులో కొన్నాళ్ళపాటు పుచ్చుకుంటే కామో ద్రేకం తగ్గుతుంది.

మిరియాలతో తమలపాకులు రోజూ నమిలి తింటూంటే స్త్రీలకు సంతానం కలుగకుండా నిలువరించబడుతుంది. కాని గర్భాశయానికి జబ్బు చేస్తుంది.

తమలపాకులరసం బిడ్డల దగ్గు, క్షయ, శ్లేష్మం, జ్వరం వీనిని హరిస్తుంది.

తమలపాకుకు ఆముదం రాసి కొంచెం వెచ్చచేసి రొమ్ముపైన ఆముదంరాసి— ఆ ఆకును పట్టిలా వేసినచో బిడ్డల దగ్గు, వగర్పు అణగుతుంది. ఆముదం రాసి— కొంచెం వెచ్చచేసి స్త్రీల వక్షోజాలపై పట్టీలా అంటించినచో స్త్రీల పాలు హరి స్తాయి. గడవ బిళ్లలపై వేసిన గడవబిళ్లలు హరిస్తాయి. సెగగడ్డలపై వేసిన అవి అణు గారతాయి.

తాంబూలము లేక కిల్లీ బుగ్గను పెట్టు కొని నిద్రపో కూడదు.

కుష్ఠు, మధుమేహం, మూత్రరోగం, ఉబ్బు, మూత్రకృచ్ఛము, కుసుమరోగం. పాండువు, మతి చాంచల్యం, మూర్ఛ, శ్వాస, హృద్రోగం, రక్తపైత్యం, విసర్పి మొదలగు చర్మరోగాలు, గ్రహణి, అతిసారంగలవారు, శుష్కించిన శరీరం గలవారు, గాయాలు తగిలినవారు, సర్ప దష్టమయినవారు, ఇంకే దయినా విషదోషానికి గురయినవారు తాంబూ లాన్ని వర్జించాలి.

పాలు, నీరు, వెలగపండు, పనసపండు, మామిడిపండు, అరటిపండు, చెరకు, మద్యం, పప్పు, కషాయం, నేతితోవండిన పదార్థం, కొబ్బరికాయ యివి పుచ్చుకొనిన ఒక గంట వరకూ తాంబూలం వేసుకోకూడదు.

తాంబూలంయొక్క దుర్గుణాలకు విరు గుళ్ళు:— 1. కలినీళ్ళు, 2. పంచదార.

సేకరణ: అకుండి నారాయణమూర్తి

టాక్సీ. గేటుప్రక్క బలమైన కుక్కలు రెండు తచ్చాడుతున్నాయి. వాటిని తప్పుకుని, లోపలికి ఎలా వెళ్ళడమా అని చూస్తున్న వాళ్ళకు, ఇరవై ఏళ్ళ యువతి గేటువైపు రావడం కనపడింది. ఆమె నల్లగా, కొంచెం పళ్ళు ఎత్తుగా, ఖరీదైన పట్టు చీరెలో, మెడనిండా విలువైన నగలతో వాళ్ళ ముందు వచ్చి నిలబడింది ఇద్దర్నీ గమనించి 'రండి! అవి ఏమీ చెయ్యవు' అంటూ గేటు తెరిచి లోపలికి ఆహ్వానించింది. ఇద్దరూ లోనికి వెళ్ళారు. హాల్లో కూర్చోబెట్టి 'ఇప్పుడే వస్తా' నంటూ లోనికి వెళ్ళిందామె.

ఎటు చూసినా ఖరీదైన ఫర్నీచరు, గోడకు మూలగా ఫ్రిజిడేర్, పక్కనే రేడియోగ్రాం, గోడపై విలువైన ఆయిల్ పెయింటింగ్స్—వాటి ప్రక్క ... భాస్కరరాజు కలర్ ఫోటో!

అతని ఫోటో చూడగానే ఇద్దరిలో ఏదో కదలిక కలిగింది. అందగాడు—ఆస్తిపరుడు—అతని భార్య కావడం ఎంతో అదృష్టం—కానీ—చంచల స్వభావుడు! జానకీ, శాంతి వరి ఆలోచనల్లో వాళ్ళు ఉన్నారు. భాస్కరరాజుగాని, అతని కారుగాని, ఇంట్లో వున్నట్లు అనిపించలేదు. మరి ఈమె ఎవరు? అతని చెల్లెలా? లేక బంధువా? ఇంట్లో ఇంకెవరూ కన్పించరేం? మౌనంగా ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటున్న సమయంలో, పనిమనిషితో కాఫీలు పట్టుకొచ్చిందామె! తాము ఎవరైనదీ అడక్కుండానే ఆమె చేసే మర్యాద చూసి ఆశ్చర్యపోయింది శాంతి. వాళ్ళకు స్వయంగా కప్పులు అందజేస్తూ, ఎదుటి సోఫాలో కూర్చొంది ఆమె.

'భాస్కరరాజుగారు లేరా?' శాంతి మెల్లిగా అడిగింది.

'లేరండీ ప్రొద్దుటే బెంగుళూరు వెళ్ళారు. మీరు వారి స్నేహితులేనని మొదటే ఊహించాను.' అంది నవ్వుతూ ఆమె. ఎంత నవ్వుతున్నా ఆమె ముఖంలో ఏదో బాధ గోచరించింది శాంతికి.

'మేము వారి స్నేహితులమే నని ఎలా ఊహించారు?' అడిగింది.

'ఆయనకు ఎవరూ మొగస్నేహితులు లేరనుకుంటాను. ఎప్పుడూ ఆడవాళ్ళే ఆయనకోసం వస్తారు. వచ్చినవారిని ఆహ్వానించి, ఆదరించి పంపడమే నా డ్యూటీ. అలా చేయకపోతే ఆయనకు నచ్చదు' అంది, మిమ్మల్ని ఆహ్వానించినందుకు గల కారణం చెబుతున్నాను, అనే ధోరణిలో.

శాంతి, జానకి ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. అయితే ఈమె... భాస్కరరాజుకి...?

'మీ...రు...భాస్కరంగార్కి...?' సగంలోనే ఆగిపోయింది శాంతి ప్రశ్న.

'భార్యను.'


ఒక్కసారి వేయిపిడుగులు మీద పడ్డట్లయింది జానకికి. వంద ఏనుగులు తనని ఊపిరి సలుపనియ్యకుండా తొక్కుతున్నట్లు బాధపడింది శాంతి. యిద్దరూ స్థబ్ధులయ్యారు.

'మీరు వారికోసంవచ్చి వెళ్ళారని చెబుతాను. కానీ ఆయన ఎప్పుడు వస్తారో తెలియదు. వూళ్ళోవుంటేనే యింట్లో ఉండటం నెలకి ఒకరోజో, రెండు రోజులో!...యింతకీ మీరెవరో చెప్పారుకారు' అడుగుతుంది ఆమె.

జానకి, శాంతి బొమ్మల్లా లేచి నిలబడ్డారు. 'వెళ్ళివస్తాం' అని అనడానికిగాని, ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికిగాని, నోరు పెగలలేదు యిద్దరికీ! పోర్టికోలోకి వచ్చారు. ఎదురుగా లాన్‌లో అందంగా అలంకరించబడ్డ కృష్ణునిబొమ్మ కనిపించింది. యిద్దరూ ఒకేసారి భగవంతుని ధ్యానించారు... 'భగవాన్! పాపుల్ని శిక్షించు!'

* * *

ఆ నిముషాన్నే, కారులో బెంగుళూరు ప్రయాణిస్తున్న భాస్కరరాజు, ఏక్సిడెంటులో దారుణంగా మరణించాడని, వారిద్దరికీ తెలియదు.



వారఫలం

14-4-1972 శుక్రవారం మొదలు 20-4-1972 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభించగలదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: నమ్మినవారివల్ల యిబ్బంది కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మిథునం వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో మీ తొందరపాటు వస్తువులు పోవచ్చును. శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కన్య: అనవసరమైన శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో సంతోషకరమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం: వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు: మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారితో మాట పట్టింపులు తగవు. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కల్గుతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం: మీ మంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో యే వ్యవహారంలోను యితరుల మీద ఆధారపడడం తగదు.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మీనం రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

—మహేష్



తల నొప్పా?

అనాసిన్

నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.



ఒలింపియన్ ఫుట్ బాల్ ఆటగాడు నెవిల్ డిసౌజా అనాసిన్ వాడకందారు. 'నేను ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను', అని అతను అంటాడు.


బలీయమైనది ఎందువలనంటే ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు జేసే బాధా నివారక పదార్థాలు అనాసిన్ ఎక్కువగా కలిగియున్నది. అందువలననే అనాసిన్ బాధనుంచి సత్వర నివారణ కలిగిస్తుంది.

సురక్షితమైనది.. ఎందువలనంటే అనాసిన్ డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వంటిది. మీరు దానిని సురక్షితంగా పిల్లలకి గూడా ఇవ్వవచ్చును. అన్ని మందుల విషయంలో వలె, మీ పిల్లలకు దీని సరియైన మోతాదు కోసం మీ డాక్టరును సంప్రతించండి.

జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి,
వడుం నొప్పి, కందరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.

అనాసిన్

'భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి'



Regd. User of TM : Geoffrey Manners & Co. Ltd.

సీరియల్



రాగధార

విమలా రామం

జరిగిన కథ

మాధవరావు ఆ వూళ్ళోకి స్కూలుమాస్టారిగా వచ్చాడు. ఎవరికో ఉపకారం చెయ్యపోతే అతను కుక్కకాటుకు గురి అయ్యాడు. బామ్మగారు అతన్ని యింటికి తీసుకువచ్చింది. అనురాధ తొలి చూపుల్లోనే అతన్ని ఆకర్షించింది. ఆమె తండ్రి అభిప్రాయం ప్రకారం అతను ఆ యింట్లోనే వుండిపోవలసి వచ్చింది. ఆ రోజున తూలుతూ వచ్చాడు మాధవరావు. అతనుకూడా తన తండ్రిలాగా తాగుబోతు అయినందుకు విచారించింది అనురాధ. అతనికి హితబోధ చేసింది. మాధవరావు తప్పు తెలుసుకున్నాడు. ఆతర్వాత అనురాధ అతనికి మరింత చేరువైపోయింది. ఆ తర్వాత అతనిదగ్గర చదువుకోవడం ఆరంభించింది. మాధవి అనురాధ స్నేహితురాలు. ఆమె అనురాధని ఆట పట్టించింది. మాధవరావు స్నేహితుడు డా. వేణు, అతను మాధవరావునుచూడ్డానికివచ్చి మాధవితో పరిచయం పెంచుకున్నాడు. అంతా కలిసి పిక్నిక్‌కి వెళ్లారు.

8

ఐదునిముషాలు మా మధ్య నిశ్శబ్దం బొట్లు పెట్టింది. పక్షుల కిలకిలారావాల నేపథ్యంలో అతను తన గీతాన్ని గానం చేయసాగాడు. అతని స్వీయ కవితను అతని కంఠంతోనే వింటానని నె సెప్పుడూ ఊహించలేదు. నివురుగప్పిన నిప్పులా అతడుండుండి తన ప్రతిభను బయట పెట్టుకుంటున్నాడు. అతని గురించి నాకు మాత్రం ఏమంత తెల్సును కనుక? నిరీక్షణలోనే ఆనందాన్ని అనుభవిస్తున్నాను నేను.

ఆ మధురగీతంతో పులకించిన మానస వీణ మనోజ్ఞంగా శ్రుతి చేసుకుంది. అప్రయత్నంగా చేతిలోకి తీసుకున్న వాణి లయబద్ధంగా పలకసాగింది. స్వరరచనలో అభ్యాసము లేకపోయినా అతని కవిత కనుగుణ్యంగా వీణను పలికించటంలో కృతకృత్యురాలునయ్యాను.

'అరవిరిసిన చిరునవ్వులు, సిగ్గుల బుగ్గల రోజామొగ్గలు, కనుచూపుల విరితూపులు—ఆమెకు వయసిచ్చిన వన్నెలట—చిన్నెలట! గతరాత్రి ప్రియుని స్వప్నసీమలో నాట్యమాడి కందిన పాదంలో తన అదృష్టాన్ని చూసి కనుకుట్టి ఒక కటికవాని కంటిచూపు కంటకమై గుచ్చుకొన్నదట! మధుర గానా వాహినిలో మనో నౌక యానములో గోర్వెచ్చని వెన్నెలలో తడిసి చిక్కి ప్రసొక్కి పయ్యెద నడ్డగా పెట్టుకున్నదట ఆ అభిసారిక ఆమె కోసమే అతని నిరీక్షణ!' అతని కవితలో అతని ఊహాసుందరి జీవించింది. అతని కంఠంలోని మధురభావం తీవలుగా సాగి సాగి నా మనస్సుని ఆ నౌకలోనికి తీసుకొని పోయింది. ఒళ్ళుమఱచి కళ్ళుమూసి ఆ గానములో రాగముగా రంజితమై పోయాను.

అతని గానం పూర్తయిన వెంటనే కరతాళధ్వని చేసింది మాధవి. 'అద్భుతం! ఎక్స్‌లెంట్! సుపర్బ్!...మాటలు రావటం లేదు ... మీరిలా అజ్ఞాతంగా ఉండి ఇన్నాళ్ళూ మమ్మల్ని మోసగించారు'

'నాకు విని ఆనందించటమే తెలుసు! విమర్శించటం తెలియదు. మాధవ్ ఈ గేయాలు వ్రాసి చాల ఏళ్ళయింది!' అన్నాడు వేణుగోపాల్.

'ఆ సుకుమారి కందిన పాదంలో ముల్లు గుచ్చుకుంటుందని కవి ఎన్నో ఏళ్ళకు ముందుగానే ఊహించటం ఎంత చిత్రం!' అర్థయుక్తంగా నవ్వింది మాధవి. అతని చిరునవ్వుల స్పర్శలతో నా ఒళ్ళు రోమాంచితమైంది. కవితలోని కమ్మని భావనే కాకతాళీయమై నిజజీవితంలోని గాయాన్ని కూడా మధురానుభవంగా మార్చేసింది!

అతను తన చిత్రరచన కుపక్రమించాడు. నా ముంగుర్లు సరిదిద్ది, తలలో మరికొన్ని పూలు ముడిచి...నేను కూర్చునే భంగిమ మార్చి తను గజందూరం పోయి నన్ను పరికిస్తూ తల పంకించింది మాధవి.

'ఇక మీ పని కానివ్వండి మహాశయా! మేమందాకా అలా తోటల్లోకి పోయి వస్తాము ..' అని దారి తీసింది మాధవి. వేణుగోపాల్ కులాసాగా అడుగులువేస్తూ ఆమెను అనుసరించాడు

వీణ నొడిలో నుంచుకొని మండపం క్రింద చిరునవ్వుల పలకరింపులతో బొమ్మలాగా కూర్చుండిపోయాను నా చేతివేళ్ళు మృదువుగా స్వర జతుల్ని పలికిస్తున్నాయి. గుండెలు నిండిన మధురానుభూతిలో ఎదురుగా నిలబడిన అతను, అతనిచేత కదిలే కుంచె తప్ప, మరేమి నాకు కనిపించలేదు. ఇలా ఎంతసేపు తన్మయురాలనై ఉన్నానో

తెలియదు.

'అనూ!...అనూ! ..'అతని పిలుపు విని ఉలిక్కిపడ్డాను. మొదటిసారిగా అతి సన్నిహితమైన ఆ పిలుపు నన్నుత్తేజపరచింది. నా దగ్గరగా వచ్చి నా భుజాలు పట్టుకొని అతనెందుకో ఉద్రేకపడుతున్నాడు.

నేను తెల్లపోతూ అతని కళ్ళల్లోకి చూసాను. 'అటు చూడు అనూ! నీ మధుర గానానికి దేవుడే తన్మయుడై ప్రత్యక్షమయ్యాడు...'

సుబ్రహ్మణ్యేశ్వరుని వైపు తిరిగి అప్రతిభురాలి నయ్యాను. దేవుని విగ్రహం ముందుగా నిగనిగ లాడుతున్న గోధుమ వన్నె త్రాచు పడగ విప్పి ఆడుతోంది! నాకు ముచ్చెమటలు పోశాయి. అప్పటి అనుభూతి ఎటువంటిదో నోటితో చెప్పలేను!

అతని కళ్లల్లోకి భీతితో చూసాను. '...నీ గానాన్ని ఆపుచేయకు అనూ! ఈ అపూర్వమైన అవకాశాన్ని వదలకు...' అతని హెచ్చరికతో నా కంపిత హస్తాలు తిరిగి వీణను చేతిలోకి తీసుకున్నాయి. నాగస్వరాన్ని శక్తికొలదీ వీణానాదంలో నే శవించి గానం చేసాను. మరొక అడుగు ముందుకు వచ్చాడు నాగరాజు. నాగరాజుని సంతుష్టిపరచ గలిగిన తృప్తితో నా హృదయం పరమానంద మైంది. అప్పుడు నాకు భయం కలగలేదు. గగుర్పాటుతో బిగిసిన ఒళ్లు పులకరింపుతో కంపించింది. ఏదో దివ్య శక్తితో మనస్సూగిపోయింది.

గానం ఆపిన వెంటనే 'నాగదేవునికి నమస్కరించు అనూ!' అన్న మాధవి కంఠం వినిపించింది. ఎప్పుడు వాళ్లిద్దరూ వచ్చారో నాకు తెలియదు. అతని ప్రక్కగా నిలబడి నాగరాజుకు భక్తితో మనసులోని కోర్కెను చెప్పకుంటూ నమస్కరించాను. కళ్లు తెరిచే సరికి సరసరా ప్రాకుతూ నాగరాజు ఎటో వెళ్లిపోయాడు. చుట్టు ప్రక్కల పొలాల్లో పని చేసేవాళ్ళు పది పదిహేను మంది అక్కడ చేరిన విషయం నే నంతవరకు గుర్తించనేలేదు.

'అమ్మ బాబోయ్! ఇక నుంచి నువ్వు వీణ వాయించేటప్పుడు దగ్గరుండటం అంత మంచిది కాదు! కొండలే కరగి కదలి వస్తాయో! సముద్రమే పొంగి పొరలి వస్తుందో! దేవతలే దిగి వచ్చి ఎత్తుకు పోతారో!...' మాధవి అభినయానికి నవ్వు వచ్చింది.

వేణుగోపాల్ మరింత ఉక్కిరి బిక్కిరి చేసాడు నన్ను. '...సంగీతానికి చెట్లు చిగిరించాయని, నాగులు నాట్యమాడాయని, రాళ్లు కరిగాయని, ఇంతవరకు కథల్లో వినడమే గాని, కళ్ళతో చూడలేదు ... ఈ అనుభవం అపూర్వమయినది.'

ఆ విచిత్రానుభవాన్ని పదే పదే తలచుకొని పులకించిపోతున్న నాకు మలయమారుతంలో పూలవానపై ప్రయాణిస్తున్నంత హాయిగా ఉంది. అతని ఆనందానికి అవధుల్లేవు.

వీణాగానం పూర్తయినాక జనమంతా వెళ్లిపోయారు. మా భోజనాలు పూర్తి చేసాము. చాలసేపు కబుర్లు చెప్పకుంటూ చెట్ల నీడలో గడిపాము.

అతను మరి కొన్ని స్కెచ్‌లు, లేండ్



స్నేహాన్ని చిత్రించాడు: మాధవి, వేణు గోపాల్‌ల పరిహాస ప్రసంగాలతో కడుపుబ్బి పోయింది. వాళ్ళ నిలిపి మాటలకెంత నవ్వు వచ్చిందో వాళ్ళు తీసుకునే శ్రమకు అంత భయం కలిగింది నాకు. మాధవికి పెళ్ళి నిశ్చయమైందన్న విషయం గుర్తుగా రాక పోతే వాళ్ళిద్దర్నీ అలా చూడటంలో ఎంతో ఆనందం అనుభవించి ఉండేదాన్ని. కాని ఏమని చెప్పను? ఎలా చెప్పను?

అప్పటికీ వాళ్ళ జీవితాలేకమైతే ఎంత బాగుండేది!—అన్న కోరిక మనస్సులో తలెత్తుతోనే ఉంది. కాని అది జరగని పని. అది గ్రహించేసరికి వాళ్ళ మనసులు గాయపడకుండ ఉంటాయా? లేక నాగరికత తెచ్చి పెట్టిన పసుపుతన్నే మరేపుకానేమో! విపరీత పరిణామాన్ని ఊహించుకొని అనవసరంగా నేను బాధపడటం లేదుకదా!...... ఎంతకీ నా ఆలోచన తెగలేదు.

'ఏమిటే అనూ! అలా మూగదానిలా కూర్చున్నావ్!...' మాధవి మాటలకు ఉలిక్కిపడ్డాను.

'కొందరు మాట్లాడి సంతోషించగలరు మరికొందరు మాటలు విని ఆనందించగలరు' అన్నాడు వేణుగోపాల్.

'అన్నట్లు మూగతనం అంటే గుర్తుకి వచ్చింది — డాక్టరుగారూ! అనూ వాళ్ళ పిన్నికి పుట్టుకతోనే మూగతనం వచ్చింది. దానికేమీ బాగుపడే మార్గం లేదంటారా?' మాధవి ప్రశ్న నా కెంతయినా సంతోషాన్ని కల్గించింది. ఆత్రుతగా అతని వైపు చూసాను.

'మాధవ్ నాకన్నీ చెప్పాడు. చాలా మందికి తెలియదు-అసలైన మూగతనం ఉన్నవాళ్ళకి అసలు చెవులు వినిపించవని. అంటే, ప్రకృతిసిద్ధమైన శబ్దాలను వాళ్ళు విని వుండరన్నమాట! దేవుడిచ్చిన గొంతుతో భూమిమీద పడిన వెంటనే ఏడ్వడం విషయం మినహాయిస్తే మన మంతా పుట్టినపుడు మూగవాళ్ళగానే వుంటాము—'

'నేను పుట్టిన వెంటనే ఏడ్వలేదుట డాక్టర్‌గారూ!...' అంది మాధవి కళ్ళింత చేసుకొని.

'అప్పుడు దీన్ని తలక్రిందులుగా వేలాడదీసారులెండి ఆ తర్వాత యిల్లదిరిపోయేలా అరవటం మొదలుపెట్టింది'

రాగధార

అన్నాను నేను నవ్వుతూ.

'అసలు విషయం చెప్పండి...లేకపోతే, మళ్ళీ ఎక్కడో తేలతాం!' అంది మాధవి.

'ప్రకృతిసిద్ధమైన ధ్వనులకు నాడులు స్పందించి గ్రహింపుశక్తిని కలిగిస్తాయి. క్రమేపీ అనుకరణ అన్నది అలవడుతుంది. అందుకనే పెద్దవాళ్ళు 'తార' అని అనమంటే పసిపిల్లలు దాన్ని ముద్దుమాటలతో అనుకరిస్తారు. కనుక అనుకరణ బాల్యంలో ధ్వని ప్రధానమని స్పష్టమవుతోంది. కాని, పెద్దవాళ్ళమై స్వయంగా ఆలోచించగల శక్తి వచ్చాక అనుకరణ కంటే స్వభావికమైన జ్ఞాన నాడుల స్పందన ఎక్కువ ఉంటుంది. దాన్నే 'ఒరిజినాలిటీ' అంటాము. ఒక్క చెముడు మినహాయిస్తే ఇటువంటి పరిణామాన్నే మనం మూగవాళ్ళ విషయంలోను సాధించవచ్చు. అలాగని చెముడువల్లనే మూగతనం వస్తుందని కాదు. కంఠ నాళాల లోపాలవల్ల స్వరపేటిక పలకక పోవచ్చు. ఏమైనా ఇంకా మూగతనాన్ని శస్త్రచికిత్సతో సాధించినది చాలా తక్కువ ఆ విషయంలో మెడిసిన్ ఇంకా అభివృద్ధి చెందలేదు. ఇక పోతే, మనం కొంతవరకు వాళ్ళకు మేలు చేయాలంటే అక్షరజ్ఞానాన్ని కలిగించాలి!'

'ఈ అక్షరాన్ని ఇలా ఉచ్చరించాలని వాళ్ళకు తెలియద్దూ!' అన్నాను నేను సందేహంగా.

'అక్కర్లేదు. మీ పెదవుల కదలికను బట్టి వాళ్ళు గ్రహించగలరు. మూగవాని శరీరంలో కొన్ని నాడులు వింత నిరుపయోగమైనా మరికొన్ని నాడులు మన శరీరాల్లో పని చేసేదానికంటే అద్భుతంగా స్పందిస్తాయి. వాళ్ళకి గ్రహింపు శక్తి మరొక విధంగా ఉంటుంది. మీ పిన్నిగారి విషయంలో నీ వట్టే శ్రమపడక్కర్లేకుండానే వ్రాయటం నేర్పవచ్చు. అలా వ్రాయటంవల్ల ఈ లోపాన్ని అధిగమించిన మూగవాళ్ళెందరో నాకు తెలుసు.'

'అయితే, రేపటినుంచే మీ పిన్నికి వ్రాయటం నేర్పవే అనూ! డాక్టరుగారి సలహా ఎంతవరకు ఉపయోగపడుతుందో చూద్దాం!'

'తప్పకుండా! ఆరు నెలలు పోయాక... మీ పిన్నిగారిచేత నా కుత్తరం వ్రాయించ గలనని హామీ యిస్తాను. సరేనా!'

నాకు అతని మాటలెంతో ధైర్యాన్నిచ్చాయి. చిత్రకారుడు తపస్సు ముగించుకొని వచ్చాడు.

వెంకన్న పేలాల పాకెట్ తీసుకువచ్చాడు. మాధవి డాక్టరుచేత కడుపు నిండా త్రాగించింది. నేమంతా రుచి చూసాను. ఖాళీ పెంకులు ఏటవాలుగా నీళ్ళలోకి విసురుతూ కాసేపు బాల్య స్మృతులతో మాధవి, నేను ఆడుకున్నాము. పెంకు బిళ్ళలు నీటి మీద పోటీలు పడి గెంతుతూ పోతుంటే మా నైపుణ్యాన్ని పరికిస్తూ మిత్రులిద్దరూ ఆనందించారు.

'ఇక చీకటి పడలా ఉంది, ఈదురుగాలి తిరిగింది. బండి కట్టెయ్యనా అమ్మా!' అని వెంకన్న అడిగాడు.

'ఏమంటారు డాక్టర్లు' మాధవి వేణుగోపాల్ వైపు చూసింది.

'టిఫిన్ కారియరు, సజ్జలు, ఫ్లాస్కు... అన్నీ ఖాళీ అయిపోయాయిగా ఇక పోదాం..'

అతని మాటలకు అంతా గలగల నవ్వుకున్నాము.

'ఈ రోజు నా జీవితంలో మరుపురానిది మరువలేనిది!' అన్నాడు వేణుగోపాల్.

'స్నేహ మాధుర్యం పంచి పుచ్చుకొన్న క్షణాలు ఎవరి జీవితంలోను మరువ లేనివిలవుతాయి...' అన్నాడు అతను.

తిరుగు ప్రయాణం పట్టాము. ఎడ్ల మెడల్లోని మువ్వల మంజుల నాదాన్ని విని పిస్తున్నాయి. కొంత సేపటికి ఓ శంపాలత మెరిసింది. చిరు మేఘం పులకరించింది. పూల వాన కురిసింది. చక్కలిగింతలుగా ఒళ్ళు తడిసింది. చెప్పని ఊర్పులతో మధుర భావాలు ఉప్పతిల్లాయి.

'డాక్టరుగారి మాటలు నిజమయ్యాయి. పూల వాన కురిసింది...' అంది మాధవి.

'కాదు. యువ హృదయాన్ని కవ్వించాలని ప్రకృతికి చిలిపి ఊహలు వచ్చాయి...' అన్నాడు అతను.

'కవి హృదయం నరనన వుంటే ఆ ఊహలకేం కొదువ?' అన్నాను నేను.

'ఫర్వాలేదు. గురువుగారికి శిష్యురాలు పాఠం అప్పగించేస్తోంది!' అన్నాడు వేణుగోపాల్.

మా నవ్వులు పసక్కా కాలి అందెల

గ్లాక్సోస్-డీ వేసవి అలసటను తక్షణం పోగొట్టగలదు!



గ్లాకోస్-డి ఎన్నో రుచికర మార్గాలలో తీసుకోండి!

రోజులు వేడెక్కిన కొద్దీ, మీరు తేలికగా అలిసి పోగలరు. మీ శక్తి అంతా ఏమైందా అని ఆశ్చర్యం మీకు కలుగుతుంది. బల్లపరచు గ్లాకోస్-డి తెచ్చుకోండి. ఒక గ్లాసు నీళ్లతో రెండు చెంచాలను కలపండి.

మీరు త్రాగేటప్పుడు, ఉప్పొంగే శక్తిని పొందండి.

ఎందువలనంటే గ్లాకోస్-డి మిమ్మల్ని కార్యాచరణకు శక్తి గూర్చగలదు—తక్షణమే.

అదొక మహత్తరానుభూతి.



నీళ్లతో | [illegible] | నిమ్మ పానీయంతో | టీ లేక కాఫీతో

ఉచితం!

3 గ్లాసుల సెట్

రూ. 1.25 విలువగలది

ప్రతి 700 గ్రా. ల

గ్లాక్సోస్-డి టిన్‌తో పొందండి.

త్వరపడండి!
సరుకు ఉన్నంత వరకే
ఈ సదుపాయం!





గ్లాక్సోస్-డి
తక్షణ శక్తి కోసం

dCP/GL/27 tel

వివ్వడులతో . కలసిపోయాయి.


రాగిధార

డాక్టర్ వేణుగోపాల్ వెళ్ళిపోయాడు. కాని, అతని ధైర్యోక్తులు, అతడితో గడి పిన క్షణాలు మనస్సు కెంతో ఆహ్లాదాన్ని, ప్రోత్సాహాన్ని ఇచ్చాయి.

డాక్టరు సలహా ప్రకారం పిన్నికి అక్ష రాలు నేర్పడం మరునాడు మొదలుపెట్టాను. అదేం చిత్రమో! నా కాట్టే శ్రమ లేకుండా ఆమెకు గంటలో నాల్గు అక్షరాలు వచ్చే శాయి. ఈ లెక్కని ఆమె మూడు నెలలకే వాక్యాలు వ్రాయగల్గుతుంది. నా ముఖం లోని మెచ్చుకోలుకి ఆమె ఎంతో మురిసి పోయింది.

కాలేజీకి వెళబోయే ముందు చెప్పిపోదా మని మాధవి వచ్చింది.

మనస్సులోని మాట చెప్పకుండ ఉండ లేకపోయాను. 'మధూ! పెళ్లి నిశ్చయం చేసుకున్నావు కూడ! నీ అల్లరితో మరెవ్వ రినీ ఆడించకూ!...' అన్నాను.



పక్కున నవ్వింది మాధవి. 'డాక్టరు గురించేనా నువ్వనేది?'

'ఎవరి విషయమైనా నే ననేది ఒకటే! మగవాడి ఆశలు పెంచేదీ మనమే! త్రుంచే సేదీ మనమే!'

'అది వాళ్ల గుండె బలం మీద ఆధార పడి ఉంటుంది' అన్నది ఆమె పెంకెగా.

'కావచ్చు. అజాగ్రత్తలో పూలను ముడిచే చేతికికూడ సూది గ్రుచ్చుకోక మానదు!'

'అబ్బ! జీవితాన్ని వడబోసిన దానిలా ఏమిటే ఈ కబుర్లు!'

'మాట దాటవేయకు! డాక్టరుతోటి నీ చనువుకు ఎంత ఆనందించానో అంత భయ పడ్డాను నేను.'

'ఏం...ఎందుకని?'

'పిచ్చి నవ్వుతో నీ ముఖ భావాల్ని దాట వేయకు. నా కళ్లల్లోకి చూసి చెప్పు. నీ మనస్సులోని సంచలనాన్ని నేను గుర్తించలే ననుకున్నావా?'

గబుక్కున నన్ను కౌగలించుకొని 'అనూ! అనూ! నన్ను కంగారు పెట్టకే!' అంది మాధవి. ఆమె కంపిత కంఠం నా భయాన్ని నిజమని చెప్పింది.

'నిన్ను హెచ్చరిద్దామని ఎంతో ప్రయ త్నించాను. కాని, మీలా సరదాగా త్రుళ్ళుతూ మాట్లాడటం నాకు చేతగాకపోయినా ఆ మాటలు విని ఆనందించటం నాకు తెలుసు. అందుకనే, మీ ఆనందానికి అడ్డు పెట్టలేక పోయాను...సరే, జరిగిందేదో జరిగిపోయింది మనస్సు గట్టిపరచుకో! అదొక మధుర భావనగా మాత్రం మనసులో దాచుకొని పెద్ద లేర్పరచిన బంధానికి కట్టుబడి ఉండు.'

అంత చిలిపిగా ఉండే మాధవి నీరుకారి పోయి సజల నేత్రాలతో కనిపించేసరికి నా మనస్సు వికలమై పోయింది. 'పిచ్చిదానివే నువ్వు! అన్నీ తెలిసినట్టు మాట్లాడుతావు కాని ఏమీ తెలియదు. జీవితంలో కలిగే మధురానుభవాల్లో కొన్నే మనకు అనుభూ తులుగా మిగిలేవి! అటువంటి అనుభూతులు కొన్ని జీవితాంతం మనస్సు మత్తెక్కిస్తూ ఉండాలంటే మన కోరికలు కొన్ని తీరవు. తీరకూడదు కూడా! అవి తీరితే మన కా అనుభూతులు మిగలవు. అంతేనే మధూ! అంతే!...'

ఒక్క క్షణం పాలోచనగా చూసి కళ్ళు

కుదుముకుంటూ, 'నీ వన్నది నిజం!...... ఏమీ తెలియని అమాయకురాలిగా కనిపించే నువ్వే నాకంటె జీవితాన్ని ఇంకా బాగా అర్థం చేసుకున్నావు...మరి వస్తానే అనూ!' అని నా బుగ్గలపై ముద్దు పెట్టుకొని తిరిగి ఎప్పటిలా గలగల నవ్వులతో నాల్గు కబుర్లు చెప్పి నా మనస్సుని మురిపించి అలాగే వెళ్ళిపోయింది మాధవి.

బరువుగా నిట్టూర్చాను. 'ఓ మాధవీ! గుండె బలం ప్రసాదించ' మని దేవుణ్ణి ప్రార్థించాను.

రాగధార

పరీక్షలు దగ్గఱకి వచ్చాయి. అతను పెట్టిన టెస్టు పేపర్లు బాగా ఆన్సర్ చేశాను. మరి కొన్ని మెళకువలు అతను చెప్పాడు. తప్పక ఫస్టు క్లాసు రావచ్చునన్న ధైర్యం కల్గింది.

స్వయంగా నాన్నగారే టౌన్‌కి తీసుకు వెళ్లి తెల్సినవాళ్లింట్లో నన్నుంచారు. పరీక్షలు జరిగినన్నిరోజులూ అక్కడేవున్నాను. వాళ్లెంతో ఆదరించారు. సాంత మ్మాయి లతో సరదాగా గడిచింది. నా విషయం విని ఎవరిదో వీణ తెప్పించి నాల్గుపాటలు విని పించుకొనికాని వాళ్లు వదలేదు. ఎంత అజ్ఞాతంగా ఉంచుకున్నా కొన్ని విషయాలు బయటపడిపోతుంటాయి! పరీక్షలు బాగా వ్రాశానన్న తృప్తితో తిరిగివచ్చాను.

నేను వచ్చిన వెంటనే గుమ్మంలోనే ఎదురయిన సిన్ని చిరునవ్వులతో ఒక కాగితం అందించింది. దానిమీద 'పరీక్షలు బాగా వ్రాశావా?' అన్న వాక్యం వుంది. ఆశ్చర్యానందాలతో ఉక్కిరిబిక్కిరయి పోయాను. సిన్నిని పిచ్చి ఆవేశంతో గట్టిగా కౌగిలించుకున్నాను రాజు నడిగి ఆ వాక్యం నేర్చుకుందిట! ఆమె కింత బుద్ధికుశలత ఉందని తెల్సుకునివుంటే ఆమె కెప్పుడో చదువు చెప్పివుండేదాన్ని. ఆలస్యమయినా ఒక మంచిపని చేయగలిగాను. వేణుగోపాల్ రావటం నిజంగా అదృష్టమే. అతను లేక పోతే వేణుగోపాల్ వచ్చివుండేవాడు కాదు. అవును! ఇన్ని శుభాలకీ అతడే కారకుడు!

ఇప్పుడిలా పరీక్షలు వ్రాసి తృప్తిగా రాగలిగానంటే అతడు ఎగదోసిన దీపమే మరి!

సాయంత్రం అతడు స్కూలునుంచి వచ్చి పలకరించేసరికి నాకు పరమానంద మయింది.

'పరీక్షలు బాగా వ్రాశావా రాధా!'

నాలో చిలిపితనం చివ్వున చిలికింది. 'బాగా వ్రాయలేదు.'

'ఏం?'

'బాగా వ్రాయలేదు కాని, చాలా బాగా వ్రాశాను.'

అతడు గలగల నవ్వాడు. 'పదవాళేదు మాటలు నేర్చుకున్నావు.'

'సాంగత్యదోషం...అన్నారు పెద్దలు. మనకా ఆరునెలల పరిచయమాయె!'

'అయితే ఇక గురువును నేను. శిష్యు డుని నేను కాబోలు!'

'కాదు. ఎప్పటికీ మీరే నాకు గురువులు. నేను మిమ్మల్ని అనుసరించవల్సిన దానినే! అందులోనే నా కానందం.' అన్న మాట లెలా చెప్పగలిగానో మరి!

అతనేమీ మాట్లాడలేదు నా కళ్లల్లోకి కదలించేలా చూసి గబుక్కున నా అరిచేతిని తీసుకొని గోరింటాకు రంగుని పెదవుల కద్దుకున్నాడు. ఆ వెచ్చనిస్పర్శకు పులకించి నా ఒడలు ముద్దుగా ముడుచు కుంది. అతను వెంటనే నా చెయ్యి వది లేసి తల త్రిప్పుకొని సంభాషణ మార్చే శాడు...

(ఇంకా ఉంది)

అండర్‌స్కర్ట్

ఈ అండర్ స్కర్ట్‌కి మందపాటి బట్ట బాగుంటుంది. మెత్తటిది పలచటిది అసలు ఉపయోగించకూడదు.

వెడల్పు 36 అంగుళాలదయితే, రెండు గజాలు లేక రెండు మీటర్లు తీసుకోవచ్చు. తెల్లటి తెలుపయితే దానికి తగిన చక్కటి లేసులు మన ఇష్టానుసారం అతుక్కోవచ్చును.


36 అంగుళాల వెడల్పున్న బట్టను 18 అంగుళాలు వచ్చేటట్టు మడత పెట్టుకొని, దానిలాగే ఇంకో ముక్కకూడ అలాగే మడిచి రెంటిని జంట చేసుకోవాలి.

A బొమ్మలో మాదిరిగా క్రాసుగా (రెంటిని ఒకేసారి) మడవాలి. అనాలుంచుకుని— పైన వచ్చే భాగాలకి సరిగా 5 అంగుళాలుండాలి--అనగా మనకి కావలసినది సరిగా 20 అంగుళాలు. నడుము చుట్టుకొలత సరిగా 18 అంగుళాలొస్తుంది. 20 వచ్చేటట్లు మనం కత్తిరించుకుంటే, కుట్టేందుకు ఖర్చయాక మిగిలేది 18 అంగుళాలు. పైనుండే వెడల్పంతా క్రిందికి దిగిపోతుంది కాబట్టి దిగువ భాగం బాగా వెడల్పుగా మనక్కావలసినంత వీలుగా వుంటుంది.

B బొమ్మలోలాగ క్రాసులన్నీ ఒకచోటికి సాదా అతుకులు రెంటిని ఒకటి యెదురు భాగంలో 'లాడా' ఎక్కించే వయిపుకి రానిచ్చి రెండవ సాదా అతుకు దానికి వెనుకభాగంలో కరెక్టుగా వచ్చేటట్లు అతుక్కుంటే సరిపోతుంది. ఇక మిగిలేది ఒకటిన్నరా లేక రెండంగుళాల బెల్టు. ఇది మామూలుగా లాడా ఎక్కించేవిధంగా అతుక్కుంటే సరిపోతుంది.

దిగువ భాగం అన్ని క్రాసుల్లోను టేపుతో కొల్చుకుని 36 లేక 37, 38 మన కెన్నంగుళాలు కావాలంటే అంతగా సరి పెట్టుకుని, జాగ్రత్తగా క్రాసుల్లో యెక్కువ వున్న ముక్క తీసెయ్యాలి. కావాలంటే లేసు వద్దనుకుంటే, దాన్నే కావలసిన ప్రమాణాల్లో మడవవచ్చు.

— కృష్ణప్రియ



కాలానికి బానిసలం



కె. రామలక్ష్మి

కూర్చున్నదల్లా గభాలునలేచి నిలబడి చేతి గడియారం చూసుకుని "నే పోతానోయ్ టైమైంది" అంది అనసూయ. ఎన్నాళ్ల తరవాతనో కలుసుకున్నాం. ఎన్నెన్నో మాట్లాడుకుంటున్నాం. మధ్యలో ఇంత హడావిడి దేనికి చెప్మా! అంటూ ఆలోచనలో పడింది నా బుర్ర. "వెళ్లాలా? అప్పుడే. ఇంకా పదిన్నరేనా కాలేదే" అన్నాను. "అవుననుకో. అయినా యిక యిల్లు చేరాలికదా?" అంది. "ఎందుకంత తొందర?" పిల్లలు స్కూళ్ళకి వెళ్లారు. భర్త ఆఫీసుకు వెళ్లాడు. ఇక సాయంత్రం దాకా ఏ పనీలేదే. అయినా దేనికీతొందర? అంటే ఈ తికమక అర్థం కాలేదు నాకు. "నే వెళ్లాలోయ్. ఎంతోసేపైంది నె వచ్చి" అంది. "అయితేనేం పనీ పాటా లేనప్పుడు పాత స్నేహితులం కాస్త కబుర్లు చెప్పుకుంటుంటే ఎందుకింత హడావిడి నీకు? అంటూ నిలదీశాను. ఇక తప్పించుకోలేకపోయింది అనసూయ. 'ఎంత పనీపాటా లేకపోతేమటుకు నలుగురూ ఏమనుకుంటారు? ఈవిడగారు ఇల్లు పట్టకుండా తిరుగుతుంది అనుకోరా?" అంది. "ఎవరేనా అనుకుంటారనా? నువ్వే అనుకుంటున్నావా?" అన్నాను. "యింట్లో ఎన్నో పనులుంటాయి. అవన్నీ వదిలి యిలా బాతాఖానీ కొడుతూ కూర్చోడం తప్పుకదూ?" అంది. అదీ అసలు సంగతి. ఎవరో ఏదో అనుకుంటారనికాదు. అన్ని పనులుండగా పాత స్నేహితురాలితో వో గంట ఏ పనీ చేయకుండా కబుర్లు చెప్పుకొందుకు తప్పు చేసినట్టు బాధపడుతోంది అనసూయ. ఒదేం కర్మో ప్రతి గృహిణీ అంతే. ప్రతి తల్లీ అంతే. నిజానికి చాలామంది స్త్రీలే అంత. తమ కానందాన్నిచ్చే చిన్న చిన్న విషయాలలో నిమగ్నమవడమే వృధా కాలయాపనగా ఫీలవుతారు. భర్తలు కష్టపడి పని చేస్తున్నారు కనుక తామిలా సరదాగా కాలక్షేపం చేయడం పాపంగా భావిస్తారు.

స్నేహితులతో బాతాఖానీ వేస్తూ కాఫీ తాగుతూనో, క్రాస్‌వర్డ్ చేస్తూనో ఏదో పుస్తకమో పత్రికో పట్టుకునో వినోదిస్తూండేకంటే ఆ సమయంలో ఉపయోగించేవీ ఫలవంతమైనవీ, ఫలితాలనిచ్చేవీ పనులు చేయకూడదా అనిపిస్తుంది. కాబోలు. నిజానికి మనం ఏ పనిలోనూ తృప్తిపొందకపోడానికి కారణమే యిది— ఒక పని చేస్తూ అస్సలా టైములో ఏంచేస్తూవుంటే నయమో ఆలోచిస్తూ ఆనందాన్ని సహితం భారం చేస్తూ వుంటాం. అందుకే హాయిగా కాలక్షేపం చేశామన్న ప్రశ్నేలేదు మనకి. నేను— నిజానికి ఏ ఆడదీ యిలాంటి "వృధా కాలయాపన" అన్న జబ్బునుంచి తొలగిపోలేదులెండి— అయినా నేనో పద్ధతి కనిపెట్టాను. సినిమాకివెళ్లాలన్నా, బజార్లు చుట్టి రావాలన్నా హాయిగా స్నేహితులం ఏ మహాబలిపురమో పోయి బీచిలో కూర్చుని కబుర్లుచెప్పుకోవాలన్నా—నన్నునేనే ప్రశ్నించుకుంటాను.

[illegible]హాయ్, ఈ సమయంలో బట్టలు [illegible] చేయవచ్చు. బూజులు దులిపి [illegible] పిల్లల బట్టలకి బొత్తాములూ [illegible] చేయవచ్చు. ఆయనగారి కిష్టమైన కందిపప్పు పచ్చడి చేయవచ్చు. అయితేనేం—నాకు నేను సరదాకో పని చేద్దామనుకుంటున్నాను. అదే సినిమాకి. నే నా పని వృధా కాలయాపన అనుకోకుండా ఎంజాయ్ చేస్తాను, అని నచ్చచెప్పుకుంటాను. అప్పుడలాంటి పాపం చేస్తున్నానని, టైము వేస్టు చేస్తున్నానని నా మనసు నన్ను పీడించదు. పోనీ—పీడించినట్లు ఉండదు. మగవాళ్లకీ మనకీ అదే తేడా. ఉద్యోగంనించి యింటికి రాగానే వారి స్వంత యిష్టాలు ప్రారంభం అవుతాయి. హాయిగా ఎంజోయ్ చేస్తారు. మనకి పని ముగియడం అంటూ ఉండదు కనుకనే—యీ బాధ. మనకి మనమే బాస్. ఎప్పుడు పని ప్రారంభం—ముగింపు అన్న నిర్ణయాలు మనవే. మన పని ఇంతుంటే చాలు అనడానికి యూనియన్ లేదు. రూల్సు అంతకంటే లేవు. అంచేతే—మనకి మనమే మనకోసం "వ్యవధి" సృష్టించుకోవాలి. ఆ వ్యవధిని వినియోగించుకుంటున్నప్పుడు దండుగ చేస్తున్నాం అన్న బాధపడ్డం మానేయాలి. అప్పుడే మనం చేద్దామనుకున్నవి చేయవలసినవి కూడా సరదాగా చేయడానికి అవకాశం ఉంటుంది. అందుకే హాబీలు—సరదాకి చేసే పనులు. అడపా తడపా యిలా కాలానికి బానిసయ్యే బతక్కుండా తన కిష్టమైన పనులు చేస్తూవుంటే—ఆ గృహిణి తనకి తనేకాకుండా యింటిల్లిపాదికీ— ఆనందం అందించకలుగుతుంది. చేయాలనుకున్న పని చేయలేక చేస్తున్న పనిలో ఉత్సాహంలేక—అసంతృప్తిగా చిటపటలాడుతూ దైనందిన జీవితం గడిపే ఆడవారే— యింట్లో ఉత్సాహం చంపేస్తారు. డిసిప్లిన్ పేరిట నవ్వనీయక ఆడనీయక కబుర్లు చెప్పుకోనీయక పిల్లలకీ తమ విసుగుతో, మొండితనంతో ఆర్ద్రతలేని హృదయంతో భర్తలకీ—దూరం అవుతారు. గడియారం మన జీవితాలని రూల్ చేస్తే ఫరవాలేదు. మనం గడియారాలం అయిపోతేనే కష్టం. ●

అలిగావా ఒకనాడు నామగారోళ్లాడు



రాధారాఘవ్

మల్లెపూలు తలలోపెట్టుకొంటూ గడియారంకేసి చూసింది శారద.

గడియారం అయిదున్నర చూపిస్తోంది. ఈ పాటికి ట్రయిను వచ్చేసి ఉంటుంది అనుకుంది.

సాయంత్రం మెయిల్లో వస్తున్నానని, తన కిష్టమైన తెల్లజరీ చీరలో, తల నిండా మల్లెలతో ఎదురు చూస్తూండవల సిందనీ వ్రాశాడు శేఖరం.

పెళ్ళయ్యాక మొదటిసారి రావడం. అతన్ని తీసుకురావడానికి వాళ్ళన్నయ్య స్టేషనుకెళ్ళాడు. ఇంకొంచెం సేపట్లో వచ్చేసేయొచ్చు.

కాళు వీధిలోకివెళ్ళి నిలబడమని తొందర చేస్తున్నా, ఒకచోట స్థిరంగా నిలబడనీకుండా కంగారు పెడుతూ మారాం చేస్తోన్న మనస్సుని, అనతలి కెళ్ళి చూద్దామని ఉరకలేస్తోన్న కళ్ళనూ మభ్య పెడుతూ అక్కడే నిలబడిపోయింది శారద.

—ఇంకేమైనా ఉందా? తను వీధిలోకి వెళ్ళడం చూసిందంటే వదిన చంపేస్తుంది. 'అబ్బ. అప్పుడే ఎంత తొందరొచ్చేసింది; పెళ్ళయి నాలుగునెలలు కాలేదు' అంటూ ఏడిపించేయదూ? ... ఇందాక పిల్లలు దెబ్బలాడుకుంటున్నారని, వీధిలోకెళ్తే—ఎక్కడ్నించి చూసిందో, 'ఇంకా టైము చాలా ఉంది మరదలా! ఇప్పట్నుంచీ వీధికి కావలా కాయకు' అంటూ కేకపెట్టింది.

శరీరం యిక్కడేఉన్నా, మనస్సును స్టేషనుదాకా పంపేసి, చెవులు వీధికి అప్పగించి, కోటికోరికలు నింపుకున్న మనస్సుతో, ఒళ్ళంతా కళ్ళుచేసుకు ఎదురు చూస్తోంది—భర్త రాకకోసం శారద.

కాలింగ్ బెల్ టింగుమంది.

ఏమరుపాటుగా ఉన్న శారద ఉలిక్కిపడింది

'అక్కా! బావగారొచ్చేశారు' అంటూ వాళ్ళ తమ్ముడు ఒక్కకేక పెట్టి, పరగెత్తుకెళ్ళి తలుపు తీశాడు.

అతని రాకకోసం ఎదురుచూస్తోన్న శారదకు, ఒక్కసారిగా గుండెల్లోకి వేడి ఆవిర్లు వచ్చినట్లయింది. రెండడుగులు ముందుకు వేసినదల్లా చటుక్కున ఆగిపోయింది,

హాల్లోంచి మాటలు వినపిస్తున్నాయి.

'రండి!' అంటూ ఎదురెళ్ళి, సాదరంగా ఆహ్వానించి క్షేమ సమాచారాలడుగుతోంది

తల్లీ, వాళ్లన్నయ్య సామాన్లు లోపల పెట్టేస్తున్నాడు.

అవతల గదిలో క్లయింట్లతో కూర్చున్న విశ్వనాథంగారు కూడ, 'వచ్చేశారేమిటి?— ఏరీ?' అంటూ హడావుడిగా యివతల కొచ్చారు కళ్ళజోడు సవరించుకుంటూ.

'ప్రయాణం సాఫీగా జరిగిందా? ఇంటి దగ్గర అందరూ క్షేమమేనా?' అంటూ కుశలమడిగారు అల్లుడ్ని.

'బాగా అలిసిపోయొచ్చారు; ఆ తర్వాత మాట్లాడుకుందాంలెండి. ముందు స్నానం చేసి, కొంచెం విశ్రాంతి తీసుకోండి.' అంటూ భార్యకేసి తిరిగి, 'ఏదే అమ్మాయి? ముందు అబ్బాయికి కొంచెం కాఫీ పంపు' అనేసి వెళ్లిపోయారాయన.

'ఆ గదిలోకి వెళ్లండి బావగారూ! నాకు ఫుట్‌బాల్ మేచ్‌కి టైమయింది; నేను మళ్ళీ వస్తా' అంటూ నిష్క్రమించాడు అన్నగారు.

తను తెచ్చిన బిళ్లలు బిస్కట్లు, పిల్లలచేతుల్లో పెట్టి, గదిలోకి వచ్చాడు శేఖరం.

ఇక్కడ శారద ఉవ్వెత్తుగా లేస్తోన్న ఆనందతరంగాలను అణచి పెట్టుకుంటూ నానా అవస్థా పడుతోంది. ఎక్కడ నిలబడాలో ఏంచేయాలో అర్థంగాక, కాళ్ళు భూమికి అతుక్కుపోయినట్లుగా ఉండి పోయింది అక్కడే

ఒకసారి చూడాలని దగ్గరగా వెళ్ళి మాట్లాడాలని మనస్సులో ఉన్నా—ఏదో తెలీని సిగ్గు, నిలబడ్డా, కూర్చున్నా ప్రొద్దుట్నించి వేళాకోళాలు పట్టిస్తున్న వదినగారి మాటలభీతో సంకోచిస్తూ అక్కడే ఉండిపోయింది.

'నమ్మల్ని తిట్టుకుంటూ ఎంతసేపు నిలబడుంటావుగాని, ముందీ కాఫీ తీసుకెళ్లి, మా తమ్ముడిగారికిచ్చిరా' అంటూ వచ్చింది వాళ్ళ వదిన.

'మీ మాటలు వినములెండి. ప్రీగా మాట్లాడుకోండి. మరేం ఫరవాలేదు; నేను వంటింట్లోకి వెళ్ళిపోతున్నాను' అంటూ వెళ్ళిపోయిందావిడ.

సిగ్గుతో ఎర్రబడ్డ ముఖంతో, ఒళ్ళంతా సన్నగా కంపిస్తూండగా, అడుగులో అడుగేస్తూ, భర్త ఉన్న గదిలోకి వచ్చింది శారద.

నీటుగా సర్ది ఉన్న గదిని, డ్రెస్సింగ్ టేబులుమీదున్న భార్య ఫోటోను చూస్తూ కూర్చున్న శేఖరం, శారదను చూడగానే చటుక్కునలేచి దగ్గరగా వచ్చాడు.

'కాఫీ తీసుకోండి' అంటూ కప్పు అందించింది శారద.

'ఊహు. కాఫీకోసం రాలేదింత దూరమూ. ముందు కావాల్సింది మరొకటి: తర్వాతే కాఫీ' అంటూ ఒకచేత్తో ఆమెను దగ్గరగా తీసుకుని, తలుపులు దగ్గరగా వేశాడు.

'ఒద్దు ఒద్దు అందరూ నవ్వుతారు' అంటూ కంగారుగా వారించబోయింది శారద.

'మరేం ఫర్వాలేదులే. ఆ నవ్వేవాళ్లకు మాత్రం మనలాంటి తొందర లేదంటావా?' అంటూ కప్పుతీసి, టీపాయ్‌మీద పెట్టి, రెండు చేతులతోనూ చుట్టేశాడు.

శారద అతని నుంచి విడిపించుకుంటూ, 'ముందు కాఫీ తీసుకోండి; చల్లారిపోతుంది' అంది.

తర్వాత కాఫీ త్రాగుతూ అన్నాడు శేఖరం.

'వచ్చేశానమ్మాయ్! వండక్కు తప్పకుండా రండీ! రండీ! అంటూ పిలిచావుగా. నీ కోరిక తీర్చేశాను. మరి నా కోరికేం చేస్తావో?'

'మీ కోరికేమిటి?' అంది శారద తెల్లబోతూ.

'అదే. మొన్న ఉత్తరంలో వ్రాయలేదూ?— మా ఫ్రెండ్సందరూ స్కూటర్ల వెనుక పెళ్ళాలనేసుకు తిప్పుతూంటే, నాక్కూడా ఎప్పుడలా నిన్ను కూర్చోబెట్టుకు తిరగాలా అనుంది.'

గుండెలమీంచి పెద్దబరువు దింపినట్లయింది శారదకి. 'ఓస్. ఇంతే గదా! ఇంకా ఏదో అనుకున్నాను' అంది.

'అన్నట్టు యింకో గుడ్ న్యూస్.'

'ఏమిటది?'

'నా ఫ్రెండు లక్ష్మీపతి అని చెప్తూంటానే, వాడికి వాళ్ళ మామగారు మొన్నే స్కూటరు కొనిచ్చాడు. మొత్తానికి మనవాడు సాధించాడులే......ఎంత రభస జరిగిందని!— వాళ్ళ మామగారు మహా ఘటికుడు. చస్తే డబ్బు వదలడు ఆఖరికి ఎలా అయితేనేం, కొన్నాళ్ళు బెదిరించి, అత్తారింటికి వెళ్లడం మానేశాక కొనిచ్చాడు మహానుభావుడు.

అదే అడగ్గానే యిచ్చేస్తే ఎంత బాగుండను! ఏ గొడవా లేకే పోనుగదా. పెళ్లాం ఉత్తరాలు వ్రాస్తే వాడు సమాధానాలివ్వకపోవడం, ఆ అమ్మాయి గాభరా యెత్తిపోయి ఏడుస్తూ కూర్చోవడం, చాలా ఫార్సు జరిగిందిలే.

వాళ్ళు మాత్రం ఏళ్లెల్లకాలం పెడతారా? వీళ్ళు మాత్రం అడగబోయి అడుగుతారా? ఏదో క్రొత్త ల్లుడు!—అచ్చట్లు ముచ్చట్లు అన్నారు.

పాపం! రాజు మామగారు మాత్రం చాలా మంచివాడులే. 'క్రొత్త దంపతులు సరదాగా తిరగండని' పెళ్లిలోనే స్కూటరు కొనిచ్చేశాడు.'

భర్త చెప్పేదంతా దేనికి నాందీ హో అర్థంగాక తెల్లబోయి చూస్తోంది శారద.

శేఖరం దగ్గరగావచ్చి, భార్య బుగ్గమీద చిటికవేస్తూ అన్నాడు. 'మందిదానివిగా మరి మీ నాన్నగారితో చెప్పి, నా కోరిక కూడా తీరిపిస్తావుగదూ? లేకపోతే ఫ్రెండ్సందరిముందూ. ఎంతో అవమానంగా ఉంటుంది. నాకు...అఫ్‌కోర్స్! ఇంటికి పెద్దకూతురువాయె; ఆ మాత్రం ముద్దూ ముచ్చటా వాళ్ళకూ ఉండక పోదనుకో.'

భర్త మనస్సులో ఉన్న కోరిక పూర్తిగా అర్థమయేసరికి, శారదకు నెత్తిమీద ఎవరో సుత్తితో కొట్టినట్లయింది.

ఆప్యాయంగా మాట్లాడుతూ, అనురాగాన్ని చిందిస్తూ, చల్లగా చెప్పిన ఆ వార్త ఆమెను భయకంపితురాలిని చేసింది.

అంటే ???— అంటే పరోక్షంగా తనను బెదిరిస్తోన్నట్టేగదా.

అతనిగురించి చెప్పడంలో యితని ఉద్దేశ్యం ?— పండుగ బహుమానంగా స్కూటరివ్వకపోతే, లక్ష్మీపతిలా నేనూ అలా చేయాల్సి వస్తుందని చెప్పటమేగా దానర్థం.

ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది, అంతదాకా గులాబీలు పూయించిన ఆమె చెక్కిళ్ళు, రక్తంలేనట్లు అయిపోయాయి. శరీరమంతా ఎక్కడలేని నిస్సత్తువా వ్యాపించినట్లయింది.

... కన్నుముందున్న సుందరస్వప్నం చెదిరి

పోతోన్నట్టు, తను కట్టుకున్న ఆకాశ హర్మ్యాలు మొదలంటా కూలిపోతోన్నట్టు అనిపించ సాగింది.

ఎవరైతే తన జీవిత సర్వస్వం అను కుందో, ఏ వ్యక్తయితే తనకోసం తహతహ లాడిపోతూ, యింతదూరం రెక్కలు కట్టు కొచ్చి, తన సన్నిధిలో వ్రాలాడని మురిసి పోయిందో, 'ఇతను నావాడు' అనుకుని, ఎవర్ని చూసి యిన్నిరోజులుగా గర్వపడు తోందో—అతని విషయంలో తను పొర బడిందా? కేవలం అదంతా తన భ్రమేనా?

అతను వచ్చింది తనకోసం కాదన్న మాట. ఇంతదూరం పరుగెత్తు కొచ్చింది, యీ కోరిక తీర్చుకోడం కోసమా? అతనికి స్కూటరే కాని తను అక్కర్లేదా? దాని తర్వాతేనా తను? ఇంతవరకూ అతను తనపైద చూపిన ప్రేమ, ఆ తహతహ అంతా బూటకమేనా? అదికూడా తన కోరిక తీర్చుకోడం కోసంచేసిన నటనేనా? ఇదేనా తను భర్తనుంచి ఆశించినది???'—ఆమె మనస్సంతా గజిబిజి అయి పోతోంది.

హృదయం నిండుగా అనురాగాన్ని నింపు కుని, అందులో భర్త మూర్తిని ప్రతి ష్ఠించుకుని, అంతదాకా అతనే తన సర్వస్వం అనుకున్న శారదకు, ఆక్షణంలో అతను ఎంతో పరాయివాడిలా, తనకూ అతనికీ మధ్య ఎంతోదూరం ఉన్నట్టూ అనిపించసాగింది.

అప్పటివరకూ అతని సన్నిధిలో స్వర్గ సుఖాలు రుచిచూసిన శారదకు, ఎప్పుడు అక్కడ్నుంచి లేచిపోదామా అనిపించ సాగింది. అంతదాకా తియ్యగా వినిపించిన అతని పలుకులు ములుకుల్లా గుచ్చు కోవడం మొదలెట్టాయి.

అతని మాటల ప్రభావంనుంచి తేరు కుని, మామూలుగా ఉందామని ఎంత ప్రయత్నించినా ఉండలేక పోయింది.

అతని ప్రేమ, అనురాగం, తియ్యటి మాటల వెనకనుంచి తొంగి చూస్తోన్న ధనపుకోరిక ఆమెను నిలవనీయడంలేదు.

ఎంత అసమంజసమైన కోరిక! స్కూటరంటే మాటలేనా? వేలకువేలు కట్నాలు పోసింది కాక, యింతంత బహు మానాలు ఎక్కడ్నుంచి తెచ్చివ్వగలరు? తండ్రి ప్రాక్టీసు చూస్తే బాగా పడి

అల్లుడూ ఒకనాడు...

పోయింది. అన్నగారి సంపాదనతో సంసారం జరుగుతోంది. ఏటా తిండిగింజలకు లోటు లేకుండా జరిగిపోయే పొలం అమ్మేసి తనకు పెళ్లిచేశారు. ఇంకా తమ్ముళ్ల చదువు, చెల్లెలిపెళ్లి, అన్నగారి పిల్లల భవిష్యత్తు—ఎన్నో ఉన్నాయి.

ఇలాంటిస్థితిలో యింటిసంగతులు తెలు స్తున్నతనే, ఏముఖం పెట్టుకు వాళ్ళనడుగు తుంది? భర్త ఎలా తన నర్థం చేసు కుంటాడు?

భగవంతుడా! ఆడపిల్లకు యిది మరో పరీక్షా?

తనకోసం ఎంతో ఖర్చుపెట్టి గుండెల మీద కుంపటి దించుకున్న తల్లిదండ్రుల దగ్గర, కావాలని అడిగితీసుకునే హక్కు కోల్పోయి నట్లయింది. క్రొత్తగా భర్త జీవితంలో అడుగు పెట్టడంవల్ల, అటు అతనిదగ్గరా పూర్తి చనువు లేదు.

ఇలాంటి సమయంలో ఎవరికేమని చెప్ప గలదు? ఆడపిల్లలా జన్మించేకంటే, అడవిలో మానయి పుట్టినా బాగుండిపోను గదా. అని కుమిలిపోసాగింది.

శేఖరం ఏవో కబుర్లు చెప్తున్నాడుగాని, శారద చెవులు పనిచేయడంలేదు. తలంతా గిర్రున తిరుగుతోంది.

ఓరకంట ఆమె అవస్థ గమనిస్తూనే, ఏమీ ఎరగనట్టు ఊరుకున్నాడు శేఖరం.

ఆ రాత్రి భార్యను దగ్గరగా తీసు కుంటూ, 'స్కూటరు విషయం మీ యింట్లో చెప్పావా? ఏమన్నారూ?' అనడిగాడు.

అతనలా అడుగుతూంటే, యిద్దరి మధ్యా ఉన్నదూరం, మరింత పెరుగుతో న్నట్టే, అనిపించింది శారదకు.

—ఎవరి కౌగిట్లో సర్వం మరిచి ఒదిగి పోయేదో, ఎవరి ఆప్యాయమైన పలుకులతో మనస్సు పరవశించి పోయేదో ఆ వ్యక్తేనా యితను?

కాదు, కాదు. ఈ శేఖరం వేరు. యీ శేఖరం వేరు. 'శారూ!' అంటూ ఆప్యా యంగా చూస్తూ, అనురాగాన్ని చిందించే ఆ శేఖరానికి, 'తప్పక స్కూటరు యిప్పి స్తాగదూ?' అంటూ తియ్యగా మాట్లాడుతూనే నిర్బంధిస్తోన్న యీ శేఖరానికీ అసలు పోలికేలేదు.

ఇన్నాళ్ళూ తన ప్రేమస్వరూపాన్నే చూపించిన భర్త, యీనాడు తనలోని మరోరూపం కూడ చూపిస్తున్నాడు.

వెన్నెలజల్లులు కురిపించే అతని సన్ని ధిలో, అగ్నిజ్వాలల్లో ఉన్నట్టనిపించే సరికి, అతనినుంచి విడిపించుకుని, కొంచెం యివతలకు జరిగింది శారద.

కాని తప్పదు. అతను భర్త. తను భార్య. ఈ బంధం తెంచుకుంటే తెగేది కాదు. మనస్సులు దూరమయ్యాక, మమ తలు చిగురించడం కష్టం. పంతాలకు, పట్టుదలలకు పోయినా, నష్టపోయేది తనే గాని భర్త కాదు.

ఉన్నదంతా ఖర్చుచేసి, ఆడపిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు, ఆ కూతురు, నాలుగుకాలాలపాటు సుఖంగా ఉంటేనే వాళ్లకు ఆనందంగాని, గొడవలతో ఉంటే కాదు.

కోపంతో తను రెండంటే, దానికి అతనూ రెండు జవాబిస్తాడు, యిద్దరి మధ్యా దూరం మరింతదూరం పెరగడమే గాని, ఏం లాభంలేదు అనుకుంది శారద.

తను యీనాటి ఆడపిల్ల. నవ్యసంస్కా రాల మధ్యనుంచి వచ్చిన వ్యక్తి. తన తొందరపాటుతో భర్తకు కోపం తెప్పించి, తల్లిదండ్రులకు మనఃక్లేశం కలిగించే కంటే, స్త్రీగా ఓర్పువహించి, భర్తకు నచ్చచెప్పి చక్కబర్చుకోవడం తన కర్తవ్యం.

ఈ విషయం తల్లిదండ్రులకు తెలిసి, వాళ్ళు బాధపడకముందే, తెలివితేటలతో భర్తను మార్చుకోవాలి అనుకుంది.

హృదయంలో ఉన్న బాధంతా దిగమింగు కుని, లేనినవ్వు తెచ్చిపెట్టుకుంటూ అంది.

'ఈ ప్రేమలో కూడా మనిద్దరిమధ్యా ఆ స్కూటరెందుకు బాబూ! — పాన కంలో పుడకలా. కొంతసేపు దాన్ని మర్చిపోదురూ' అంది

'అయ్యయ్యో! ఎంత మాటన్నావ్? దాన్ని మర్చిపోతే యింకేమైనా ఉందా? గ్రంధమంతా చెడిపోదూ?' అంటూ ఆమెను మరింత దగ్గరకు లాక్కున్నాడు శేఖరం.

తనను ఆప్యాయంగా చూస్తోన్న, భర్త చేతులలో యిమిడిపోతూ, 'ఇదంతా నిజం ప్రేమేనా? లేక స్కూటరు ప్రేమా?


అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?
''అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?''
నెల తరువాత—
Binaca
Bi Binaca
50 g
Binaca Green
CIBA Cosmetics
శ్వాసను తాజాగా మధురంగా ఉంచగల, ప్రకృతి యొక్క స్వకీయ దుర్గంధ నివారిణి క్లోరోఫిల్ బినాకా గ్రీన్‌లో గలదు.
cm/cg/13a tel

అంది శారద.

శేఖరం గట్టిగా నవ్వేశాడు!

'భలేదానివే. స్కూటరు నాకొక్కడికే అనుకుంటున్నావా?— నీకోసమే రాణీగారు కాలు క్రింద పెడితే నేను చూడలేను.'

'నాకోసమైతే అక్కర్లేదులెండి. నేనేమీ కాలు క్రిందపెట్టి నడవలేనంత సుకుమారి నేం గాను.'

'అమ్మో! పాదాలు కందిపోతేనో??!'

'మరేం ఫరవాలేదు. ఆ భయమక్కర్లేదు. నా పాదాలు అంత సున్నితాలేం కావు—

'అబ్బ. ఏంతమంచి మనసండీ మీది! పెళ్లాం కందిపోతుందనీ, పాదాలు అరిగిపోతాయని భయమైతే, స్వంత డబ్బుతో స్కూటరు కొని ఎక్కించి తిప్పండి. అప్పుడు నాకూ సంతోషం.

'అయినా స్వంత డబ్బుతో కొని, భార్యను ఎక్కించి తిప్పినప్పుడున్న తృప్తి మామగారి సొమ్ముతో కొన్నప్పుడుండదుగా?'

'ఏం? మీవాళ్లు ఆ మాత్రం యివ్వలేరేమిటి? వాళ్లమ్మాయికి యింత పెద్దాఫీసరు — మొగుడొచ్చినందుకైనా, వారు మాట్లాడకుండా ఆ మాత్రం కానుక యివ్వవచ్చునే!'

'అందుకనే, సరిపడా కట్నం యిచ్చారుగా.'

'కట్నం నాకిచ్చారేమిటి? మా వాళ్లకిచ్చారు... ముచ్చటపడి స్కూటరడుగుతున్నాను. మీవాళ్లూ మావాళ్లూ ఏం లావాదేవీలు పడ్డారో నాకనవసరం. నేనడిగింది యిదొక్కటి.'

'ఇది మరీ బాగుంది. మీవాళ్లకు కట్నం మీకు కానుకలు అంటూ వేలకు వేలు గుమ్మరించడానికి యిక్కడ డబ్బులచెట్టేం లేదుగా...ఆడపిల్ల గలవాళ్ళం, స్వామీ! ఏదో కొంచెం దయతలచండి' అంది నాటక ఫక్కీగా.

'దయతలచాం గాబట్టే ఇరవైలూ, ముప్పయిలూ కట్నాలొస్తే వదిలేసుకు పదివేలకు దిగాం...ఈమాత్రం చిన్నకోరికా తీర్చకపోతే, నీ పతిదేవుడికి రేపు నలుగురిలో ఇన్సల్ట్! గ్రేట్ ఇన్సల్ట్! డియర్.'

'సిగ్గులేకపోతే సరి. ఇందాకగూడ మీ ఫ్రెండ్సు చేసినపనులు పెద్ద ఘనకార్యాల్లా

అల్లుడూ ఒకనాడు...

చెప్పుకొచ్చారు. కట్టుకున్న పెళ్ళాలను ఉస్సూరు మనిపించి, వాళ్ల సుందర స్వప్నాలు అల్లకల్లోలం చేసి, కట్నభారాలతో కృంగి ఉన్న మామగార్లను మరింత బాధపెట్టి, అప్పుల్లో ముంచడం అదీ ఒక గొప్పేనా? పైగా పెద్ద ఘనకార్యం చేసినట్టు చెప్పుకొస్తున్నారు. మీ ఫ్రెండ్సు, నాముందు అనాల్సింది చెప్పుదును.'

'స్టాప్! స్టాప్! —లెక్చరు చాలా బాగుందిగాని, పాపం! అలసిపోయావు. కొంచెం మంచినీళ్లివ్వనా?'

'స్కూటరు విషయంలో పట్టుదల వదిలేసుకోండి. నాకింకేం ఒద్దు. మంచి నీళ్లిచ్చినంత పుణ్యం మీకు.'

శారద కళ్లలో నీళ్ళు గిర్రునతిరిగాయి. అతనికి కనబడనీకుండా ప్రక్కకు తిరుగుతూ అంది.

'పెళ్లిచేసి, ఖర్చుల భారంలో కృంగి ఉన్నారు మావాళ్ళు. ఇంకా తేరుకోనే లేదు. ఎలా అడగమంటారు? వాళ్ల కష్టాలూ ఆలోచించాలిగా.'

'ఎంతసేపూ కష్టం! కష్టం! అంటూ అటుసైడే మాట్లాడ్తావు. కట్టుకున్నవాడి మనస్సుకూడ కొంచెం తెలుసుకో. నేనేం వజ్రవైడూర్యాలు అడిగానా? మడిమాన్యాలు కావాలన్నానా?'

శారద కళ్లనుంచి బొటబొటా నీళ్లు రాలాయి. 'మీరు నన్ను అర్థం చేసుకోడం లేదు. ఆడపిల్లగా నాస్థితి ఒక్కసారి తలచుకోండి... మీకు నాకంటే స్కూటరే ఎక్కువన్నమాట.'

'పిచ్చిపిల్లా!' అంటూ దగ్గరకు తీసుకుని, కళ్ళు తుడిచాడు, శేఖరం. 'ఇంతే నన్నమాట నన్నర్థం చేసుకున్నది' అన్నాడు.

'ఏమోమరి. ఏం చేసుకున్నానో ఏంలేదో నాకే తెలీడంలేదు. నాభర్త బాగా చదువుకున్నవారని, పెద్ద ఆఫీసరని తెలీగానే ఉప్పొంగి పోయాను. ఇన్నాళ్ల పరిచయంతో, ఎంతో సంస్కార వంతుడనీ, సహృదయుడనీ తెలుసుకుని మురిసిపోయాను. కాని... రోజులయితే మారాయిగాని, ఆనాటి అల్లుడికీ యీనాటి అల్లుడికీ మార్పు నాకేమీ కనబడంలేదు.'

'అంటే?' ముఖం సీరియస్‌గా పెట్టి నుదురు చిట్లిస్తూ అడిగాడు.

'చిన్నప్పుడు మాబామ్మ చెప్తూండేది. అలకపానుపుమీద అడిగింది యివ్వలేదని, మా తాతయ్యావాళ్లూ ఆవిడను రెండేళ్లదాకా కాపరానికి తీసుకెళ్ళలేదట. చూడగా చూడగా దానికీ దీనికీ తేడాఏమిటో అనిపిస్తోంది.

కాదంటే ఆనాటి స్త్రీ అక్షరజ్ఞానం లేనిది. ఈనాటి ఆడపిల్లలా యిన్ని ఆలోచనలు పెట్టుకోకుండా 'కర్మ!' అని సరి పెట్టుకునేది.

చేతుల్లో ఉన్న శారదను చటుక్కున వదిలేసి, కొంచెం దూరంగా జరిగాడు శేఖరం.

'అంటే? — ఆనాటి సంస్కారంలేని ఆ మనుష్యులకూ, నాకూ తేడా లేదు. అంతేనా? వాళ్లూ నేనూ ఒక్కలానే ఉన్నామన్న మాట. అదేగా నీ ఉద్దేశ్యం. సరే. ఇంక నీకు చెప్పేదేం లేదు.' అంటూ కోపంగా అటు తిరిగి పడుకున్నాడు శేఖరం

శారదకు నవనాడులూ కృంగినట్లైయింది. అయినా ధైర్యం తెచ్చుకుంటూ నచ్చచెప్పబోయింది గాని, అతను వినిపించుకో లేదు.

నవ్వుతూ సరదాగానూ చిలిపిగానూ ఉండే మనిషి ఒక్కసారిగా సీరియస్‌గా మారిపోవడంతో, వైవాహిక జీవితంలో యీ రకం చేదు అనుభవించలేని శారద దిగాలు పడిపోయింది.

ముభావంగా ఉండడం, అడిగిన దానికే సమాధానం చెప్పడం, పెట్టిన టిఫిన్ను సగానికి పైగా తీసేయడం, ఏ పిండి వంటలు వడ్డించినా ఒద్దనడం—కాలేజీలో స్త్రీ పురుషుల సమానత్వం గురించి వాదించిన శారద, నిజజీవితంలో ఓడిపోయింది.

ఈ విషయం యింట్లో ఎలా చెప్పాలో తెలీదు భర్తచూస్తే తన అవస్థ అర్థం చేసుకోడంలేదు దిక్కుతోచని శారద అయోమయంలో పడింది.

భగవంతుడా! ఈయనా ఒకనాడు మామగారవుతాడు గదా! ఆ సత్యం తెలుసుంటే యిప్పుడెందుకు యిలా ప్రవర్తించాలి? దేవుడనే వాడుంటే, యీయనకి ఒక ఆడపిల్ల పుట్టి, అల్లుడువచ్చి, ఆ అల్లుడూ యిలా ఏడిపించుకు తిన్ననాడు ఆ కష్టం

తెలిసొస్తుంది; అనుకుంది శారద.

ఆడపిల్ల కన్నీటినుంచి వచ్చినమాట వృధాపోదు.

ఆ శారదే యీనాడు శారదాంబ అయింది.

ఆనాటి అల్లుడు శేఖరం, యీనాడు మరో అల్లుడికి మామగారు చంద్రశేఖర్రావు గార్లై పోయారు.

కూతురు టిఫిను ప్లేటు వెనక్కు తెచ్చేస్తూంటే. చిన్ననాటి స్మృతులు కల బోస్తున్న శారదాంబగారు యీ లోకం లోకి వచ్చింది.

'అదేమిటి? టిఫిను తినలేదా అతను?' ఆదుర్దాగా అడగబోతూ మాటల్ని మధ్య లోనే ఆపేసింది చటుక్కున.

తనకుమాత్రం తెలీదూ? కళకళ లాడాల్సిన ఆముఖం చిన్నబోవడం, చిరు నవ్వులు చిందించే తరుణంలో, వయస్సుకి మించిన గాంభీర్యం – వాటినిచూస్తే అర్థంగావడంలేదూ? ఇవన్నీ తనకుమాత్రం తెలీని సంగతులా?

తను చూస్తే ఎక్కడ బాధపడు తుందోనని, నెమ్మదిగా పళ్ళెంతీసుకుని వంటింట్లోకి వెళ్ళిపోతున్న కూతురు, తనమాటలకి కంగారుపడి పోయింది. 'ఆ ఏమిటమ్మా? టిఫినా?... ఆకలిలేద టమ్మా ... ఒంట్లో బాగుండలేదేమో.?' కూతురు మాటల్లో తొట్రుపాటు చూస్తూంటే శారదాంబ హృదయం ద్రవించింది.

నిన్న మొన్నటిదాకా ఓణీల్లో చీకూ చింతా అంటే తెలీకుండా గడిపిన పిల్ల. కన్నెపిల్లగా కలలుకని, వాస్తవంలోకి వచ్చే సరికి, ఎదురవుతున్న కఠిన సమస్యలు ఎదుర్కోలేక సతమత మవుతోంది.

తనకోసం యింత ఖర్చుపెట్టిన తల్లి దండ్రులందు ఎక్కడలేని కృతజ్ఞతా ఒకవైపు, ఈ విషయం తెలిస్తే తల్లి దండ్రులు ఎక్కడ నొచ్చుకుంటారో అన్న బాధ మరోవైపు, భర్తకు చెప్పుకోలేక పోయినంత అసమర్థురాలినే అనే దిగులు మరికొంత—అన్నీ కలిసి కృంగదీసిన మనిషి ఎలా ఉంటుంది?

ఆ బాధ తనకూ తెలిసినదే. ఒకనాడు దాన్ని తనూ అనుభవించినదే:

ఆనాడూ యిలాగే తను దిగులుగా విచారంగా తిరగడం చూసి, వదిన గుచ్చి గుచ్చి అడిగింది. ఆఖరికి తప్పలేక, చెప్ప లేక చెప్పి ఏడ్చేసింది, తను. —'వదినా! నాకెందుకి పెళ్లిచేశారు' అంటూ.

తను తల్లి! సాటి ఆడదానిగా అయినా, కూతురి హృదయంలో బాధ అర్థం చేసుకోలేదా?

ఆరాత్రి మంచినీళ్లు తీసుకుని, గది లోకి వెళ్తున్న కూతురుతో అంది. 'డబ్బు గురించి నువ్వేం బెంగపెట్టుకోకు. ఆ విష యాలు—పెద్దవాళ్లం మేము చూసు కుంటాంగా. నీకెందుకు దిగులు? మీరు సరదాగా ఉండండి.' అని.

తల్లికి తెలిసిపోయిందే అన్న ఆశ్చర్యం, ఆమె మాటల్లో వినిపిస్తున్న ఆప్యాయతకి ఆ అమ్మాయి కళ్ళు చమర్చాయి.

'పెద్దచదువులు చెప్పించారు. రిసెర్చి కూడ చేస్తానంటే ఒద్దని పెళ్లిచేశారు. పెళ్లిఖర్చులే తలకుమించిన భారమయ్యాయి. ఇంకా ఎక్కడ్నుంచి తెచ్చిస్తారమ్మా నాన్న గారు' అంది దిగులుగా.


'ఆనాటికంటే యీనాడు స్త్రీల పరిస్థితి మెరుగంటున్నారు. స్త్రీలకు పురుషులతో సమాన హక్కు లొచ్చాయంటు న్నారు. ఎక్కడమ్మా? ఏవి? —కాలం అయితే మారిందిగాని, మనుష్యులు ఎక్కడ మారారమ్మా?' ఈ ప్రశ్నే పద్దెనిమి దేళ్ల క్రితం తనూ వేసుకుంది. కాని జవాబు—ఆనాడూ యీనాడూ ఒకటే అయింది.

చంద్రశేఖరం ఆఫీసునుంచి, బాగా పొద్దుపోయి యింటికి వచ్చాడు. 'పాపా! కాసిని మంచినీళ్లు తే' అంటూ కూతుర్ని కేకేసి, వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

శారద మంచినీళ్లు తీసుకెళ్లి అతని కిచ్చింది. 'ఫేన్ పెట్టుకోకుండా కూర్చు రేం?' అంటూ ఫేన్ వేసింది.

అతని ముఖం చూడగనే అనుకున్న పని కాలేదని తెలిసింది. ఇంకేం అడగ్గలదు?

కాఫీ త్రాగుతూ కొంతసేపయాక అన్నాడు. 'ఏ రకంగా ప్రయత్నించినా డబ్బు సమకూడలేదు. ఇప్పుడేం జేయడం? నాకేం అర్థం గావడంలేదు శారదా! మతి పోతోంది' అన్నాడు భారంగా.



అల్లుడూ ఒకనాడు...

సంసారభారంలో కృంగి, నిస్సహాయుడిలా ఉన్న భర్తను చూసేసరికి శారద మనస్సంతా ఏదోలా అయిపోయింది.

'అల్లుడు డబ్బు కావాలని అడిగాడటండి. కొత్త ఫియట్‌కి అప్లయి చేశాడట. గవర్నమెంటిచ్చే లోను చాలదుగా? పైడబ్బు కొంత మనల్ని సర్దుబాటు చెయ్యమన్నాడట.'

'కట్నమిచ్చాంగా. అందులోంచి తీసుకోండి' అందట మన కమల.

మాటామాటా వచ్చి ముఖం ఎత్తిపెట్టుకు తిరుగుతున్నాడతను. అన్నమూ సరిగ్గా తినడంలేదు. ఏవి పెట్టినా తీసి పడేస్తున్నాడు' అంటూ అంతక్రితం రోజు భర్తతో చెప్పింది శారద.

నెలకి పదహారువందలు జీతం వస్తోందిగాని, నెలాఖరయేసరికి డబ్బుకు తడుముకోవడం తప్పడంలేదు. ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, కారుకి తెచ్చిన డబ్బు తీర్చడం, ప్రావిడెంటుఫండు, ఇన్స్యూరెన్సులనీ, టాక్సు—అన్నీ పోయేసరిక చేతిలో కానీ నిలవడం లేదు. ఇవన్నీగాక పెళ్ళికి చేసిన అప్పుకొంత ఉండిపోయింది. నెలనెలా జీతంలోంచి తీసి యిచ్చేయడంలో ఖర్చుకి నానా అవస్థా అయిపోయింది.

'పైగా కట్నమిచ్చి సలక్షణంగా పెళ్ళి చేస్తే. ఇంకా డబ్బట! డబ్బు. తింటే తినమను. లేకపోతే పొమ్మను. కానీలేదు నా దగ్గర' అంటూ విరుచుకు పడ్డాడతను.

భర్త మాటలకి ముందు నవ్వొచ్చింది. 'కొంపతీసి అతను వినగలడు. అమ్మాయి విన్నా బాధపడుతుంది...ఇది మీ ఒక్కరికన్న మాటేం? లోకరివాజు! ఆనాడు నానా గొడవచేసి మీరు స్కూటరు కొనిపించుకోలేదూ?' అంది.

అంతెత్తున ఎగిరిన మనిషి, చటుక్కున క్రిందకు దిగిపోయాడు.

ఆ మన్నాడు నోరెత్తి చెప్పకపోయినా, ఉదాసీనంగా తిరుగుతోన్న కూతుర్ని చూస్తే, అంతా అర్థమయింది, శేఖరానికి. భార్య సలహామీద డబ్బుకోసం ప్రయత్నం చేశాడు. కాని ఎక్కడా దొరక్కపోవడంతో మనిషి దిగాలుపడి పోయాడు.

'ఒక్కగా నొక్క ఆడపిల్లని దాన్ని మరీ ప్రాణంలా పెంచాను. ఏరి, కోరి, విదేశాల్లో చదివొచ్చిన అబ్బాయిగదాని, తాహతుకి మించిన కట్నమైనా, యిచ్చి పెళ్ళిచేశాను. అది కళకళ్లాడుతూ తిరక్కపోతే ఏదోలా ఉంది. ఏంచేద్దాం శారదా! ఏదైనా సలహా చెప్పవూ?' అంటూ పసిపిల్లాడిలా, బేలగా అంటోన్న భర్తను చూసేసరికి, అల్లుడిమీద ఎక్కడలేని కోపం వచ్చింది; శారదకి

'ఏమల్లుడో! బుద్ధిమంతుడులా ఉన్నాడని కోరి చేసుకుంటే, కాల్చుకు తింటున్నాడు. ఇతనికీ ఒక ఆడపిల్ల పుట్టి, అల్లుడొచ్చి, ఆ అల్లుడూ యిలా'... చటుక్కున తెగిపోయాయి శారద ఆలోచనలు.

'ఒద్దు! ఒద్దు! ఈ అనుభవం నా కూతురికేకాదు; ఏ ఆడపిల్లకూ ఒద్దు.' అనుకుంది.

ఆనాడు పెళ్ళయిన క్రొత్తలో, స్కూటరుకోసం భర్త నిర్బంధిస్తోన్నప్పుడు, వ్యథిత హృదయంతో అనుకుంది. అతనూ ఒకనాడు మామగారయి, ఆ అల్లుడు ఒత్తిడి చేసిన్నాడు, ఆ కష్టమేమిటో తెలిసివచ్చునుగదా అని.

ఆడపిల్ల హృదయావేదన — కన్నీటి మధ్య నుంచివచ్చిన వాక్కు వృథాపోదేమో?

అక్షరాలా అదీనాడు నిజమయింది.

కాని జరిగిందేమిటి?

—ఆనాడు తల్లిదండ్రుల కష్టం చూసి ఆడపిల్లగా దిగులు చెందితే: యీనాడు భర్త పాట్లుచూసి, యిల్లాలుగా ఆవేదన చెందుతోంది.

అతని బాధ తనబాధ కాలేదా? ఆకూ—ముల్లూ సామెతలా ఏటుతిరిగినా ఆడదానికేగదా' అనుకుని, నిట్టూర్చింది శారదాంబగారు.

లేచివెళ్ళి, స్టీల్ అల్మరాతీసి, లాకర్లోంచి పెళ్ళినాటి చంద్రహారాలు, వడ్డాణ్ణం, గాజులు తెచ్చి భర్తచేతిలో పెట్టింది.

'శారదా! ఏమిటిది?' అన్నాడు శేఖరం విస్తుపోతూ.

శారద నవ్వింది. 'మరేం లేదు. అంత బంగారం పెట్టుకు తిరగడం ఫాషనూ కాదు; ఇంట్లో పడేసి ఉంచినా దొంగల భయమూను. ఇన్నాళ్లకు వీటి అవసరం వచ్చింది. మరేమీ ఆలోచించక, అమ్మేసి డబ్బుతెచ్చి అమ్మాయికివ్వండి. ఆ కారేదో కొనేసుకుంటే అతని ముచ్చటా తీరిపోతుంది' అంది. ●

ఒక వారం విపరీతం పొలాక్షుడు

శాసనసభ్యుని హత్య

బీహారు రాంఘర్ నుంచి చట్ట సభకు ఎం. ఎల్. ఏ.గా ఎన్నికయిన మంజ్రూల్ హసన్ పాట్నా లోని యమ్మెల్యే వసతి గృహంలో వుండగా 19వ తేదీ ఎవరో హో గుర్తు తెలీని వ్యక్తి అక్కడకు వచ్చి, ఆయన్ని తుపాకితో కాల్చి చంపి, పారిపోయాడట.

కొత్త పద్ధతులలో కొన్సారు దొంగతనాలు !

కాన్పూరు దొంగతనాలు నూతన విధానాలను అవలంబిస్తున్నాయట. ముఠా నాయకుడు పట్ట పగలు తీరుబడిగా వచ్చి తాను రాత్రికి చేపట్ట దలచిన చోటు చూసుకుంటాడట. ఆ రాత్రి 8గంటలకు రివాజుగా షాపులన్నీ మూసేశాక, ముఠా నాయకుడు తానా వుదయం ఎన్నుకున్న షాపును మారు తాళంచెవులతో తీసి, లోపల లైట్లన్నీ వెలిగించి, తాను ఆ షాపు యజమానిలా గల్లాపెట్టె ముందు కూర్చుంటాడట. ఆనక అతని ముఠా వా లారీతో సహా వచ్చి, సరుకంతా ఆ లారిలోకి లాగేస్తారట. పనంతా లయ్యాక, ముఠా నాయకుడు లైట్లార్పి, తాళాలు మళ్ళా సరిగా వేసి, హాయిగా వెళ్ళిపోతాడట. ఈ రకం దొంగతనం వల్ల లోకులు ఎంతమంది చూసినా అనుమాన పడ్డానికి వీలు లేదు. అతను అంత జబర్దస్తీగా వచ్చి, సామాను లారికి ఎక్కిస్తూంటే ఆత నెజమాని కాదని ఎవరికి అనుమానం వస్తుంది!

మాటతప్పని మనిషి !

ఇంఫాల్‌లో బలదేవ్‌సింగ్ అనే ఆయన కొత్త కాంగ్రెసు జయం మీద విపరీతమైన నమ్మకతో ఆ పార్టీ వ్యక్తి నెగ్గకపోతే తాను చేతి వేలిని తెగ్గోసు కుంటానని మైపాల్‌సింగ్ అనే అతనితో పంచెం కాశాడట. మైపాల్‌సింగ్ బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అక్కడ ఎన్నికలలో గెలవడం వల్ల, తా నాడిన మాట తప్పువాడను కానని బలదేవ్‌సింగ్ తన చేతి వేలును సర్రున నరికేసుకున్నాడట— భారతదేశంలోనే కదా ఏకలవ్యుడు, హరిశ్చంద్రుడు వంటి వారు పుట్టినది!



కేంద్రమంత్రికి పరీక్ష !

మేము సోషలిస్టులం, గాంధిజీ సిద్ధాంతాలంటే నమ్మకంలేదు కాబట్టి స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెసుని వదిలి వెళ్లిపోయాము. గాంధిజీ ధనవంతులని రక్షించేవారు. మేము జనంలో పేదరికాన్ని పారదోలాలనుకున్నాము. జవహర్‌లాల్జీగారి సంగతి వేరు. గాంధిజీ సంగతి వేరు. అందుకనే కాంగ్రెసు జవహర్‌లాల్జీ అధీనంలోకి వచ్చినప్పుడు మేమంతా మా అసలు పార్టీలోకి వెళ్లిపోయాము. ఇప్పుడు మేము ఇందిరాజీ నాయకత్వం కింద పండిత నెహ్రూ అసంపూర్ణంగా వదిలివేసిన కార్యాన్ని ముందుకి తోస్తున్నాము, అన్నారుట ఇటీవలే కేంద్రమంత్రి శ్రీ మోహన్‌ధారియా. ఆయన ఒక సర్వోదయ సేవకుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్న మాటలుట. ఇవి.

'ఇది విన్న ఒక సర్వోదయ సేవకుడు ఇలా అన్నాడుట, కొన్ని దశాబ్దాల క్రితం ప్రజలు పేదరికాన్ని నిర్మూలించటానికి సహాయపడటానికి గాంధిజీ ఆదేశానుసారం ఇక్కడికి వచ్చాము. గాంధిజీ గురించి జనంతో కొన్ని విషయాలు చెప్పే ముందు మా సర్వస్వాన్ని మేము వదులుకోవలసి వచ్చేది. సేవకులు కూడా పేదవారి లాగే బతకాలని గాంధిజీ మాకు చెప్పారు. అందుకని మేము కార్యకర్తలుగా అర్హత పొందటానికి మా ఆస్తులన్నీ వదులుకున్నాము. గాంధిజీ గురించి కొన్ని మాటలు అన్న మన మినిస్టరు సాహెబ్‌గారు దారిద్ర్యాన్ని బహిష్కరించారని గట్టిగా అనవచ్చు— వారు దారిద్ర్యాన్ని తమ ఇంటి నుంచి మాత్రం బహిష్కరించారు. ఆయనకి ఒక పెద్దనగరంలో ఒక ఇల్లు ఉంది. మనందరికీ ఒక చిన్న పరీక్ష పెడ్తాను. మనం అంతా స్వతంత్రులం అయిన తర్వాత మన దగ్గర ఏమాత్రం ఉండేది, ఈనాడు ఏమాత్రం ఉంది? మినిస్టర్ సాహెబ్‌గారు ఈ పరీక్ష తీసుకుంటారా? మనదేశం స్వతంత్రం అయినప్పుడు 'నా ఆర్థిక పరిస్థితి' ఎలాగ ఉందో నేడూ అలాగే ఉందని నా మట్టుకు నేను చెప్పగలను.' (ఆర్గనైసర్ పత్రిక నుంచి.)

గుర్తు తెలీని శవాలు


బెంగుళూరు వయ్యాలి కావల్‌కు చెందిన హో నీటి కొలనులో 45 ఏళ్ళ స్త్రీ శవం దొరికిందట. ఆమె పేరేమిటి, ఏ ఊరు? ఆత్మహత్యా, హత్యా అనే విషయాలు పోలీసులు ఆరా తీస్తున్నారు. బెంగుళూరు పన్నీరై కట్ట సర్కిలు వద్ద నడిరోడ్డు మీద హో 35 ఏళ్ళమ్మాయి శవం రక్తపు మడుగులో వున్నదట. రోడ్డు మీద ఆమె నడుస్తుండగా ఏ వాహనమో ఇలా ఘాతుకం చేసి, పారిపోయి వుండుండాలని పోలీసు అనుమానిస్తోంది.

నూతిలో విషవాయువు !

కేరళకు చెందిన త్రిపునితుర అనే ఊరిలో రామచంద్రపిళ్లె అనే 22 ఏళ్ళ అతని స్పానరు సెట్టు (పంపులు బాగుచేసే పనిముట్లు) జారి, నూతిలో పడిపోయిందట. దాని కోసం అతను నూతిలో దిగి నీటి మట్టానికి వెళ్ళి గట్టిగా గావు కేకలు వేశాడట. అతని వాలకం అర్థంకాని కొంత మంది నూతిలోకి తాడు విసిరారట. కానీ అతనా తాడు పట్టుకోలేక నీళ్ళలో మునిగిపోయాడట. అతనికి సహాయం చేద్దామన్న ఆత్రంతో 21 ఏళ్ళ చంద్రన్‌పిళ్లె 61 ఏళ్ళ అయ్యప్పపిళ్లె అనే వారిద్దరూ నూతిలోకి దిగి, అదే రకంగా అరిచి, స్పృహకోల్పోయి, నీళ్ళల్లో మునిగి, చనిపోయారట. ఈ విషయంలో పోలీసులు పరిశోధించి, ఆ నూతిలో విషవాయువు పుట్టిందని అన్నారట. ఆ నూతికి కొంచెం దూరంలో పెట్రోలు బంకువున్నదని, ఈ విషవాయువు ఆ పెట్రోలు బంకువల్ల పుట్టిన దేమోనని కూడా వీరు అనుమానించారట.

కడుపునొప్పి భరించలేక ఆత్మహత్యలు

తెంకాసికి చెందిన సెందమంగళం అనే వూరిలో సుబ్రహ్మణ్యానాయుడు అనే ఆయన భార్య బాలమ్మ తన కడుపునొప్పి భరించలేక, విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నదట. బెంగుళూరు మాగడి రోడ్డుకు చెందిన 43 ఏళ్ళ రాజమ్మ కడుపునొప్పి భరించలేక మార్గాంతరం, గత్యంతరం లేక కిరసనాయిలు మీద పోసుకుని, నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నదట.



ఒకహోరా విపరీతం

సర్కస్ పెళ్లి!

(అమెరికా) ఒక్లహామాసిటీ అనేచోట ఓ సర్కసులో 28 ఏళ్ళ డాన్ మార్టినెజ్ అనే ఆయన 21 ఏళ్ళ ఆలిసియా ఫార్మాన్ అనే ఆమె వింత పద్ధతిలో వివాహం జరుపుకున్నారట. సర్కసులో 12 అడుగుల ఎత్తున వున్న ఓ తీగ మీద ఆడుతున్నవారల్లా టక్కున నిలబడి, అక్కడే వివాహం చేసేసుకున్నారట. ఈ విధంగానే వివాహం చేసుకోవాలని వారంతకు ముందే నిశ్చయించుకున్నారట. డబ్బిచ్చి సర్కసు చూడ వచ్చిన ప్రేక్షకులంతా వీరి పెళ్లికి ఆహూతులయ్యారు.

గర్భనిరోధక మాత్రలు— పరిశోధకుల అభిప్రాయాలు!

గర్భనిరోధక మాత్రలు మింగిన స్త్రీలకి రానురానూ చనుబాలు తగ్గిపోతాయని, అవి తగ్గిపోవడమే గాక, ఆ చనుబాలలో మాంసకృత్తులు క్రొవ్వు పదార్థం, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ధాతువులు కూడా తగ్గిపోడం జరుగుతుందని, భారత వైద్య పరిశోధక మండలి వెల్లడి చేసింది.

60 ఏళ్ళ వృద్ధులకి వాసక్టమీ!

తిరుచ్చిలో 60 ఏళ్ళు పైబడ్డ వృద్ధులకో 31 మందికి సంతాన నిరోధక శస్త్రచికిత్స చేశారట కుటుంబ నియంత్రణ శాఖవారు— హవ్వ!!

చీఫ్ ఇంజనీరు అయిన తొలి మహిళ!

భారతదేశంలో చీఫ్ఇంజనీరుగా నియమింపబడిన తొలి మహిళ కుమారి పి. కె. త్రెస్సియా అనే ఆమెట. కేరళ ప్రభుత్వంలో ఆమె భవనాలూ, రహదారుల శాఖ సూపరింటెండెంటుగా వున్నారట.

ట్రక్కులో 12 మణుగుల నల్లమందు!

గౌహతిలో కస్టమ్స్ శాఖవారు అనుమానం మీదో ట్రక్కును నిలిపేసి, సోదా చేస్తే (24వ తేదీ) దానిలో 16 లక్షల విలువ చేసే 12 మణుగుల నల్లమందు దొరికిందట—వార్నీ!!

రష్యాన్ భారతానికి గిరాకీ!

మహాభారతంలోని కొన్ని ఘట్టాలు తీసి, రష్యను భాషలోకి అనువదిస్తే అవి 30 వేలకాపీలు అమ్ముడుపోయాయటిటీవల.



పార్లమెంటు సమావేశానికి హాజరైన పిచ్చుక

మొన్న 22వ తేదీ పార్లమెంటు సమావేశానికో పిచ్చుక హాజరై, తన ఉనికికి సరైన వసతి దొరకక, సభ్యుల సీట్ల మీద ఎగుర సాగిందట. ఈ సందర్భంగా పీలుమోడి అనే ఆయన లేచి నిలబడి ఎన్నికలలో బ్రహ్మాండమైన ఇందిరా ప్రవాహం ధర్మమాని పక్షులు కూడా లోక్‌సభకు ఎన్నిక అయినాయి. అన్నారట. వ్యాఖ్యాతయుడైన ఆయన్ని చూసి ఏది ఏమైనా మీఅంత పెద్ద పక్షి సభలోకి రాగలదని మాత్రం అనుకోకండి అన్నారట, సభాపతి— అయ్యా పార్లమెంటులోని ఆర్నమెంటులంటే ఇదేనా!!

అవీ...ఇవీ:

భారతదేశంలోని బాంకుల సంఘం (ఇండియన్ బాంక్స్ ఎసోసియేషన్) వారు తాము యుద్ధవీరులకి కల్పిస్తున్న కొన్ని సదుపాయాలని గురించి వివరంగా రాశారు. వాటిలో ముఖ్యమయినవి కొన్ని—

1. ఉద్యోగాలు: యుద్ధంలో పాల్గొన్న దరఖాస్తుదార్లకి తక్కినవారికి వర్తించే పరిమితులు పెంచటం, విద్యార్హతలు తగ్గించటం జరిగింది.

2. ఆర్థికసదుపాయాలు: యుద్ధంలో క్షతగాత్రులయినవారికి, మరణించిన వారి కుటుంబాలకీ. రు. 5000 దాకా అప్పు సౌకర్యాలు ఇస్తారు. ఇతర సహాయాలు ఇంకా ఎన్నో ఉన్నాయి.

3. ఉచిత సేవ: కొన్ని రకాల బాంక్ సేవలకి యుద్ధవీరులు ఏమీ ఇవ్వనవసరంలేదు.

"శ్రీకృష్ణాంజనేయ యుద్ధం"

పూర్ణిమా పిక్చర్స్ నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం యిది. మనం ఎన్నో పౌరాణికాలను చూశాం. ఈ చిత్రంలో కృష్ణుడికి, అంజనేయుడికి జరిగిన యుద్ధం యొక్క పర్యవసానం యేమిటో తెలుసుకుంటాము. 'రాముడే కృష్ణుడు; కృష్ణుడే దేముడు' అన్న సత్యాన్ని హనుమాన్ తెలుసుకుంటాడు. మహావిష్ణువు లోక కళ్యాణార్థమై వివిధ అవతారాలను దాల్చి, శిష్ట రక్షణ దుష్టశిక్షణ గావించాడు అనే ధర్మసూత్రాన్ని అంజనేయుడు గ్రహించి, లోకానికి ఎరుకపరుస్తాడు. ఈ చిత్రానికి దర్శకుడు సి. ఎస్. రావ్, ఛాయాగ్రాహకుడు జి. కె. రాము, రచయిత సముద్రాల తీసుకున్న శ్రద్ధ, శ్రమ వృథా పోవు. చిత్రం ఒక దృశ్య కావ్యంగా తయారవుతూ వుంది.

శ్రీకృష్ణ పరమాత్ముడిగా ఎన్టీ రామారావు 'మాయాబజార్'ను మరపిస్తారు. సత్యభామగా వాణిశ్రీ అద్భుతంగా నటించిందట. అంజనేయుడి పాత్ర రాజనాలకి కొత్తదేమీ కాదు. అలాగే నారదుడి పాత్ర కాంతారావుకు. బలరాముడిగా ఎస్వీరంగారావు, రుక్మిణిగా దేవిక ఆ పాత్రల్లో లీనమై నటించారట. డి. ఎస్. రాజు నిర్మాత; తారకరామ పిక్చర్స్ విడుదల.

వింతపాత్రకి వేడైన వ్యంగ్య రచన


'బుల్లెమ్మ—బుల్లోడు' యింకా విజయవంతంగా ప్రదర్శింపబడుతూనే వుంది. చలంకి ప్రజాభిమానం ఎంత వుందో తెలిసింది. ఆ అభిమానాన్ని మూలగానే మరొక వింతపాత్రను చలం 'సోమరిపోతు'లో నిర్వహించారు. అభినవ కుంభకర్ణుడిపాత్ర. తినడం, నిద్రించడం తప్ప మరొక పని తెలియని అమాయకుడిపాత్ర యిది. ఈ చిత్రంలో చలంతోబాటు జ్యోతిలక్ష్మి—వి. నిర్మల నాయికలుగా నటించారు, భమిడిపాటి వ్యంగ్యరచనా వైభవం యీ చిత్రంలో కనిపిస్తుంది. ఇటీవల వస్తున్న సాంఘికాలలో యిదొక వెరైటీ. ప్రేక్షకులు నావల్టీని కోరడంవల్ల, యీ




'కృష్ణాంజనేయ యుద్ధం'లో కృష్ణుడిగా ఎన్టీరామారావు, సత్యభామగా వాణిశ్రీ.

సినిమా

కథకి గ్యారంటీ వుంటుంది. కల్పనాచిత్ర పేరిట కె. వి. కె. బాబూరావు నిర్మించిన యీ చిత్రం ఏప్రిల్ మొదటివారంలో పూర్ణా ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి వెంకటేష్ సంగీతాన్ని, కె. ఎస్. ప్రసాద్ ఛాయను, శ్రీహరిరావు కూర్పును, సూరన్న కళను నిర్వహించారు. 'అమ్మమాట' ఫేం వి. రామచంద్రరావు—భమిడిపాటి కాంబినేషన్‌లో విడుదలవుతున్న మరొక చక్కటి చిత్రమే 'సోమరిపోతు'. చలం సమర్పిస్తున్న యీ చిత్రంలో మాటలు, పాటలు [illegible] మార



'పండంటి కాపురం' సెట్లో దర్శకుడు లక్ష్మీదీపక్‌తో జమున, ఎస్వీరంగారావు.



'మానవుడు-దానవుడు'లో సత్యనారాయణ, కృష్ణకుమారి.

గొంటాయని చెప్పవచ్చు.

ఇద్దరు నటులు కలిసి నిర్మిస్తున్న చిత్రం

నటుడు ప్రభాకరరెడ్డి—హీరో కృష్ణ కలిసి నిర్మిస్తున్న ఈస్ట్మన్ కలర్ చిత్రమే 'పండంటి కాపురం.' కథను రెడ్డి రాసారు. హీరోగా కృష్ణ నటిస్తున్నారు. ఈ చిత్రం సాంకేతికాల్లో సరికొత్త ప్రయోగం. చిక్కటి చక్కటి కథాంశంగొన్న యీ చిత్రానికి [illegible] మారి మాటలను సమకూర్చారు.

మొదటి షెడ్యూలు మార్చి 17 నుండి 26వరకు జరిగింది. నాలుగు రీళ్ళు తయారైంది. కృష్ణ, ఎస్వీరంగారావు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, మిక్కిలినేని, జమున, విజయనిర్మల, సరోజాదేవి పాల్గొన్న ముఖ్య సన్నివేశాలను యువ దర్శకుడు లక్ష్మీదీపక్ చిత్రీకరించారు.

సినిమా డైరీ

● మమతా ప్రొడక్షన్స్ 'కాలం మారింది' షూటింగ్ మార్చి 27 నుండి ఏప్రిల్ 1 వరకు వాహినిలో జరిగింది. శోభన్, శారద, సూర్యకాంతం పాల్గొన్నారు. కె. విశ్వనాధ్ దర్శకుడు.

● జై శంకర్ అండ్ కో 'ప్రొడక్షన్ నెం. 1' షూటింగు మార్చి 23 నుండి ఏప్రిల్ 2 వరకు వీనస్‌లో జరిగింది. కృష్ణ, నాగభూషణం, రాజబాబు, అల్లురామలింగయ్య, కె. ఆర్. విజయ పాల్గొన్నారు. ఎం. మల్లికార్జునరావు దర్శకుడు.

● సుభాషిణీ ఆర్ట్స్ పిక్చర్స్ మొదటి షెడ్యూలు మార్చి 24 నుండి 27 వరకు ప్రసాద్‌లో జరిగింది. జమున, నాగభూషణం, పేరుమాళ్ళు పాల్గొన్నారు. కె. హేమాంబరధరరావు దర్శకుడు.

● రవీంద్రా ఆర్ట్స్ పిక్చర్స్ 'దత్తపుత్రుడు' మార్చి 15 నుండి 23 వరకు సారథిలో జరిగింది. అక్కినేని, వాణిశ్రీ పాల్గొన్నారు. లెనిన్‌బాబు దర్శకుడు.

● అన్నపూర్ణా ఆర్ట్స్ పిక్చర్స్ 'ప్రొడక్షన్స్ నెం. 2' షూటింగు మార్చి 23 నుండి ఏప్రిల్ 3 వరకు సారథిలో జరిగింది. నాగేశ్వరరావు, వాణిశ్రీ, గుమ్మడి, అల్లురామలింగయ్య, రాజబాబు సత్యనారాయణ, రమాప్రభ పాల్గొన్నారు. ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

● కల్పన చిత్రశాల 'సోమరిపోతు' మార్చి 27 నుండి 30 వరకు రీరికార్డింగ్ జరిగింది. ఏప్రిల్ మొదటి వారంలో పూర్ణా ద్వారా విడుదల. వి. రామచంద్రరావు దర్శకుడు.

ఏప్రిల్ 4న సి. నా. రె. రాసిన ఒక డ్యూయెట్‌ను సుశీల — బాలసుబ్రహ్మణ్యం పాడారు. కోదండపాణి సారధ్యం వహించారు.

'ఈనాడు కట్టుకున్న బొమ్మరిల్లు
కావాలి ముందు ముందు పొదరిల్లు.'

అనే పాటను కృష్ణ—విజయనిర్మలపై చిత్రీకరిస్తారు. ఈ పాటతో నాలుగు పాటలు రికార్డింగు పూర్తయింది. శరవేగంతో నిర్మితమవుతున్న యీ చిత్రం అన్ని తరగతుల ప్రేక్షకులకు నచ్చే అంశాలను గొనియున్నదని, హీరో కృష్ణ చెప్పారు. పూర్ణా విడుదల. జి. హనుమంతరావు నిర్మాత.

తన ప్రేమని త్యాగం చేసి తల్లిలేని పాపని పెంచిన కన్య

మమకారంగల ప్రతి స్త్రీ మాతృమూర్తియే: తల్లిలేని పిల్ల గుక్కతిప్పుకోకుండా ఏడుస్తుంది. ఆ పాపను వేరొక స్త్రీ ఓదార్చ గలదా? తన బావకి పుట్టిన పాపను, ప్రేమను త్యాగం చేసి ఇందిర ఎత్తుకుంది. లాలించింది. పాలించింది. కాని ఆ శిశువు హారాం చెయ్యడాన్ని మానలేదు ఆ పాపాయిని ఉయ్యాలలో పడుకోబెట్టింది. ఒక జోలపాటను పాడి, ఆ పాపను జోకొట్టింది.

'నవ్వరా బాబు నవ్వరా—ఆ
నవ్వే నిను పెంచు పాల బువ్వరా
మొలకగా పుట్టేవు ఒక తల్లి
కడుపున
మొగ్గగా పెరిగేవు ఒక కన్నె చేతిలో'

అంటూ ఆ పాపను నిద్ర పుచ్చింది ఇందిర. ఈ పాటను 'అబ్బాయిగారు — అమ్మాయిగారు' చిత్రానికిగాను సి. నా. రె. రాయగా, మహదేవన్ సారధ్యంలో సుశీల భావావేశంతో పాడింది. చిత్రంలో వాణిశ్రీపై చిత్రీకరించబడింది.

'డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ యొక్క అంతస్తును పెంచే చిత్రం యిది. సాంఘిక ప్రయోజనం వున్న చిత్రం యిది. ప్రతి స్త్రీ హృదయాన్ని కదిలించి, కరిగించే చిత్రం యిది. వాణిశ్రీ నటన తారాస్థాయి నందుకున్న చిత్రం యిది. కృష్ణ — గీతాంజలి పాత్ర పోషణలో ప్రత్యేకత వున్న చిత్రం యిది,' అంటున్నారు, రమస్



పొద్దుటి తాజాతనము గంటల గంటలకొద్దీ

ఈ ప్రాతః కాలపు అభినవ చైతన్యాన్ని స్నానం అయిన తరువాతకూడా గంటలకొద్ది వుంచుకోండి. పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌తో.

భారతదేశంలో విస్తారంగా అమ్ముడయే టాల్క్ కోమలమైన పరిమళం వస్తూనే వుంటుంది

పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్ చర్మపు తేమను పీల్చుకుంటుంది. సన్నిహితమైన లాలిత్యాన్ని కల్గించి మండు వేసవికాలంలో ఉక్కబెట్టేటప్పుడు కూడా చల్లదనాన్ని నవచైతన్యాన్ని సువాసనను మీకు కలిగిస్తుంది. వీటికేడాదీ అన్ని కాలాలలోను మీరు ఉపయోగించగల టాల్క్.

3 సైజులలో లభిస్తుంది:
ఫ్యామిలీ – లార్జి – మీడియమ్.



పాండ్స్

డ్రీమ్ ఫ్లవర్ టాల్క్

మీ తాహతుకు మృదువైన లక్జరీ టాల్క్

చీస్‌బ్రో-పాండ్స్-ఇన్‌కార్పొరేటెడ్.
(పరిమిత బాధ్యతతో U.S.Aలో స్థాపితము)



'గూడుపుఠాణి'లో శుభ, కృష్ణ.

చూసిన వ్యక్తులు. డి. బి. నారాయణ నిర్మించే యీ చిత్రానికి వి. రామచంద్రరావు దర్శకుడు. శ్రీఫిలింస్ విడుదల.

సినిమా

దేముడు దేముడెందుకయినాడు?

శాంతి అంటరానిపిల్ల. ఆమెను శ్రీనివాస్ ప్రేమిస్తాడు. తన యింటికి తీసుకొస్తాడు. ఒకరోజున దేవునికి నైవేద్యం పెట్టవలసిన పరిస్థితి యేర్పడింది శాంతికి. ఆమె సందిగ్ధంలో పడింది. తనకు అర్హత లేదని భావించి, భయపడింది. శ్రీనివాస్ ఆమెను ఓదార్చాడు. నువ్వు నైవేద్యం పెట్టవచ్చు. ఎందుకు భయపడుతున్నావ్, అంటూ శాంతిని ప్రోత్సహించాడు. అతడు యింకొక వుదాహరణను కూడా ఆమెకి వివరించాడు. 'దేముడు దేముడెందుకయ్యాడో తెలుసా! శబరి ఎంగిలివళ్లు యిస్తే తిన్నాడు. అందుకని! భగవంతునికి నీలాటి వాళ్లంటేనే యిష్టం. ఊ...పద...పద...' అంటూ పూజాగదిలోకి పంపాడు. ఏ క్షణమైతే భగవంతుని సన్నిధిలో కాలు పెట్టిందో, ఆ మరుక్షణమే ఆమెలో దైవశక్తి ఆవరించింది. అంతు తెలియని భక్తి పారవశ్యంలో శాంతి ఆ భగవంతుని స్తుతించింది. ఏమనో తెలుసా?

'ఓమ్ నమో నారాయణాయ!
ఆ శతసహస్ర ఘంటాస్వనము నా
కొరకేనా
ఆ శతసహస్ర వీణాగానము నా కొరకేనా
ఆ శతసహస్ర శంపాప్రభా దివ్యమూర్తి
నా కొరకేనా'

అంటూ ఆలాపించింది. ఇదంతా మధులతా ప్రొడక్షన్స్ 'కాలం మారింది' చిత్రంలో కనిపిస్తుంది. శ్రీనివాస్‌గా శోభన్, శాంతిగా శారద నటించే యీ ప్రయోజనాత్మక చిత్రానికి కె. విశ్వనాథ్ దర్శకుడు. నాశిరాజు — బొమ్మిశెట్టి నిర్మించే యీ చిత్రానికి లక్ష్మీ పంపిణీదారులు.

నాగభూషణం ద్విపాత్రాభినయం

తెలుగు చిత్రరంగంలో నాగభూషణంకి వున్న స్థానం మీకు తెలియదా! ఆయన వున్న చిత్రాలకి ప్రజలు ప్రత్యేక ఆదరణను చూపెడుతూనే వున్నారు. ఆయన విలన్ పాత్రలనూ పోషిస్తున్నారు; కామెడీ వేషాల్నూ రాణిస్తున్నారు. పెద్దమనిషిగానూ సరిపోతారు; పెద్ద మోసగాడి పాత్రలోనూ అతికినట్టు వుంటారు. అదే నాగభూషణంలోని ప్రత్యేకత. డైలాగు చెప్పడంలో ఆయనకు ఆయనే పోటి.

విభిన్న పాత్రల్లో రాణిస్తున్న నాగభూషణం జైశంకర్ అండ్ కో వారి తొలి చిత్రంలో వైవిధ్యం వున్న అన్నదమ్ముల పాత్రలను ప్రతిభావంతంగా పోషిస్తున్నారట. రూపం ఒక్కటే; కానీ వేషాలు మాత్రం వేరు. ఈ రెండు



'అబ్బాయిగారు—అమ్మాయిగారు'లో వాణిశ్రీ, [illegible].

పాత్రలకి నాగభూషణం పరిపూర్ణత చేకూరుస్తున్నారట. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను కృష్ణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, కె. ఆర్. విజయ, అంజలీదేవి, పండరీబాయి పోషిస్తున్నారు.

తమిళంలో విజయఢంకా మ్రోగించి, కె ఆర్. విజయకి పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టిన ఒక చక్కటి కుటుంబగాథా చిత్రం యొక్క తెలుగు రూపమే యీ చిత్రం. ఈ చిత్రానికి ఎం. మల్లికార్జునరావు దర్శకుడు. ఆయనకి యిదొక వెరైటీ. క్రయిమ్ మాత్రమే గాదు—సాంఘిక చిత్రాలను కూడా బాగా డైరెక్టు చెయ్యగలడు అన్న పేరును తెగల అవకాశం వున్న చిత్రం యిది.

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్

మార్చి 24న ప్రసాద్‌లో షూటింగు ప్రారంభమైంది. 26 వరకు జరిగింది. జమున, నాగభూషణం, పెరుమాళ్ళు పాల్గొన్నారు. మూడరీళ్లు తయారైంది. అన్నారు దర్శకుడు, కె. హేమాంబరధరరావు, తాతినేని ప్రకాశరావు క్లాప్ కొట్టగా, పూర్ణా కామరాజు స్విచ్ ఆన్ చేసారు.

భమిడిపాటి కథ, మాటలను రాసారు. కోదండపాణి సంగీతాన్ని, బి. ఎస్. కృష్ణ కళను, శేఖర్ — సింగ్ ఛాయను, మహేంద్ర ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు.

రెండు ప్రత్యేకతలు !

'రంగులరాట్నం' చిత్రం తర్వాత చంద్రమోహన్‌కి యీ చిత్రంలో మంచి పాత్ర లభించింది. మంచి అంటే ఆయన నటనా శక్తిని పరీక్షించే పాత్ర అన్న మాట. జమున—నాగభూషణం ముఖ్య భూమికలను నిర్వహిస్తున్నారు. కృష్ణంరాజు, జమున దంపతులుగా నటించడం ఒక ప్రత్యేకత. నాగభూషణం—కృష్ణకు మారి ఒక జంటగా కనిపించడం మరొక ప్రత్యేకత.



'మేనకోడలు'లో జమున, రాజబాబు.

సినిమా

జూన్‌లో మరొక చిత్రం ప్రారంభం!

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ జూన్‌లో మరొక చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు. కథ–మాటలను భమిటిపాటి రాస్తారు. నాయకుడు శోభన్; ముఖ్యపాత్రను నాగభూషణం ధరిస్తారు. ఇకపై ఏడాదికి రెండు చిత్రాలను యీ సంస్థ ద్వారా ఎదురు చూడవచ్చు.

తాత—మనవడు

ఫల్గుణా సంస్థలో ఒక భాగస్వామిగా వున్న కె. రాఘవ నిర్మిస్తున్న ప్రయోగాత్మక చిత్రమే 'తాత–మనవడు.' ఈయన యీ కథను ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట నిర్మిస్తారు. జూన్‌లో షూటింగు ప్రారంభం. ఈ సంస్థ కొత్త నటీనటులకు అవకాశం యివ్వాలనుకుంటూ వుంది. అంతా కొత్తవాళ్లే అనుకునేరు సుమా! అనుభవజ్ఞులయిన కళాకారుల సరసన కొంతమంది నూతన తారలకు అవకాశం యిద్దామని నిర్మాత ఆలోచిస్తున్నారు. కథ, మాటలు, సినిమా అనుకరణ, దర్శకత్వం—యీ నాలుగు బాధ్యతలను దాసరి నారాయణరావు స్వీకరించారు.

మేనకోడలు

రవిశంకర్ పిక్చర్స్ నిర్మించే 'మేనకోడలు' 12రీళ్లు తయారైంది. ఏప్రిల్ షెడ్యూలు జరిగితే, షూటింగు పూర్తయినట్టే. వై. సునీల్‌చౌదరి నిర్మిస్తున్న యీ చిత్రానికి మాదిరెడ్డి సులోచనగారి 'శిక్ష' నవల ఆధారం. మాటలను దాసరి, సంగీతాన్ని ఘంటసాల, ఛాయను రామ్‌ చౌదరి నిర్వహించే యీ చిత్రానికి బి. ఎస్. నారాయణ దర్శకుడు. ముఖ్యపాత్రలను కృష్ణ, గుమ్మడి, రాజబాబు, కె. వి. చలం, నల్ల రామ్మూర్తి, ఆనందబాబు, జమున, రేణుక, సూర్యకాంతం, శ్యామల, శ్రీదేవి, గాంధీ పోషిస్తున్నారు. అనిల్ ప్రభాస్ ద్వారా నవయుగ విడుదల.

జీవనతరంగాలు

ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణిచే రాయబడి ప్రజాదరణనందుకున్న మరొక నవల 'జీవనతరంగాలు' యిప్పుడు సినిమా కథగా రూపొందబోతూంది. సురేష్ అధినేత డి. రామానాయుడు యీ చిత్రాన్ని రెండేండ్ల క్రితమే నిర్మించదలిచారు. మొదట్లో నాగేశ్వరరావుతో తీద్దామనుకున్నారు. కానీ హీరోకి అందులో పని తక్కువగా వుండడం వల్ల నల్గురు రచయితలను కథపై కూర్చోబెట్టి, పటిష్ఠమైన చిత్ర కథను తయారు చేయించారు. అక్కినేని కాల్‌షీట్లు డిశంబరు వరకు దొరకనందువల్ల, మాధవి ప్రసాద్‌తో కలిసి రామానాయుడు 'జీవనతరంగాలు' శోభన్‌బాబుతో నిర్మించడానికి ప్రక్రమించారు. పినిశెట్టి – మాటలను రాస్తున్నారు.

నాయికగా వాణిశ్రీ తప్ప మరొకరు రోజా పాత్రకి పనికిరారు. సహాయ పాత్రలను సూర్యకాంతం, సత్యనారాయణ, చంద్రమోహన్ ధరించవచ్చు, మేలో ప్రారంభమయ్యే యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు'.

కలర్ లో దేశంకోసం

సురేష్ మూవీస్ ఈస్ట్మన్ కలర్ తో 'దేశంకోసం' చిత్రాన్ని నాగేశ్వర్రావుతో భారీఎత్తున నిర్మిస్తారు. వాణిశ్రీ నాయిక.

సారథీ స్టుడియోస్ చిత్రంలో శోభన్ బాబు

సారథీ స్టుడియోస్ నిర్మించనున్న చిత్రంలో తాను నటించడానికి అంగీకరించినట్టు, ఆ చిత్రాన్ని తాతినేని ప్రకాశరావు డైరెక్టు చెయ్యనున్నట్టు, శోభన్ చెప్పారు ఇదిగాక హేమాంబరధరరావు చిత్రం, అన్నపూర్ణా కంబైన్స్ చిత్రం, శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ చిత్రం త్వరలోనే సెట్స్ కి వెళ్ళనున్నట్టు శోభన్ బాబు చెప్పారు వీటన్నింటిలోనూ తమకు వెరైటీ పాత్రలే లభించినట్టు, తమపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలను యినుమడింపచేసేట్టు పాత్ర పోషణ చెయ్యనున్నట్టు వెల్లడించారు.

—శ్రీనివాస్

పుస్తకాలు

ఎసెన్స్ ఆఫ్ సైడీరియల్ హిందూ ఎస్ట్రాలజీ (ఇంగ్లీషు)

రచన — మిసెస్ డరోతీ రాబర్ట్సన్. న్యూజర్సీ, అమెరికా 188 పేజీలు సాదాప్రతి రూ 12—00. మేలుప్రతి రూ 15—00. ప్రకాశకులు— భారత్ ఎస్ట్రాలజీ యిన్స్టిట్యూట్ మ్యాకోలనీ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్, ఇండియా

రాకపోకల సౌకర్యాలు అంతగా లేని ప్రాచీన కాలం నుంచి కూడా హిందూ జ్యోతిశ్శాస్త్రం పాశ్చాత్యులను ఆకర్షిస్తూనే ఉంది రాకపోకల సౌకర్యాలు తపాలా సదుపాయం విరివిగా లభించడంవలన యీ కాలంలో హిందూ జ్యోతిశ్శాస్త్రాన్ని అభ్యసించే పాశ్చాత్య విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది వారిలో శ్రీమతి డరోతీ రాబర్ట్సన్ ఒకరు

ఆమె కూర్చిన యీ పుస్తకంలో మొత్తం 23 అధ్యాయాలు ఉన్నాయి వీటిలో నక్షత్రాల పేర్లు, రాసులపేర్లు, వాటి అధిపతులు, రాసుల స్వభావాలు, గ్రహాల ఉచ్ఛనీచలు వంటి ప్రాథమిక విషయాలు మొదలుకొని ద్వాదశభావ విచారణ దశాభుక్తుల ఫలితాలవరకు గల విషయాలు వివరించబడ్డాయి కాని జ్యోతిశ్శాస్త్రానికి సంబంధించిన గణితభాగం పూర్తిగా వదలివేయబడింది.

రచయిత్రి తాను రాసిన గ్రంథ పరిచయంలో యిలాగ అన్నది. 'చిక్కులతో కూడిన గణిత భాగాన్ని తప్పించి వేశాను. .... శాస్త్రాన్ని సులభంగాను వెంటనే అన్వయించుకోవడానికి వీలుగాను ఉండేలాగున పాఠకులకు అందించడమే నా అభిప్రాయం, అందుచేత విసుగు కలిగించే విషయాలను దూరంగా ఉంచాను' అని ఆమె చెప్పుతూ పాశ్చాత్య పద్ధతిలో ఉన్న గ్రహస్థితులలో నుండి అయనాంశాలను తీసివేయడం ద్వారా హిందూ జ్యోతిష పద్ధతి ప్రకారం గ్రహస్థితులను సాధించవచ్చునని ఆమె సూచించింది.


ఒక శాస్త్ర గ్రంథాన్ని రాసేటప్పుడు అవశ్యమైన విషయాలు యెంత విసుగు కలిగించేవి అయినప్పటికీ, వాటిని గురించి చర్చించాలి. కాని వాటిని యెట్టి పరిస్థితిలోను వదలివేయకూడదు. కథల్లోను, నవలల్లోను అయితే విసుగు కలిగించే వివరాలను వదలివేయవచ్చును

శాస్త్ర గ్రంథాల్లో ఒక విషయాన్ని రాసేటప్పుడు, ఆ విషయం అవసరమా? అనవసరమా? అనే ఆలోచించాలి కాని అది విసుగును కలిగిస్తుందా? విసుగును కలిగించదా? అని ఆలోచించకూడదు..

రచయిత్రి గణితభాగాన్ని వదలివేయడంవలన యీ పుస్తకం యొక్క ఉపయోగం చాలవరకు తగ్గిపోయింది.

పాశ్చాత్య పద్ధతిలోని జ్యోతిశ్శాస్త్రంలో బాగా ప్రవేశం ఉన్నవారు హిందూ జ్యోతిశ్శాస్త్రం నేర్చుకోదలచుకొన్నట్లయితే వారికి యీ పుస్తకం ఉపయోగ పడుతుంది

లగ్నం కట్టడం, భావచక్రం వేయడం, దశాంతర్దశలను కట్టడం వంటి గణితభాగానికి సంబంధించిన విషయాలను తగు ఉదాహరణలతో సహా ఒక అనుబంధం తయారుచేసి దీనికి జతపరచడం అవసరం. అప్పుడు యీ పుస్తకం యింగ్లీషు భాషలో జ్యోతిషం నేర్చుకోదలచిన వారికి ఉపయోగ పడుతుంది.



యన్. టి. రామారావు కుమార్తె వివాహం

పిన్ని పెళ్ళి

ప్రముఖ నటుడు, 'నటరత్న' పద్మశ్రీ యన్. టి. రామారావుగారి ప్రథమ పుత్రిక చి. సౌ. లోకేశ్వరి వివాహం ఈ సంవత్సరం జరుగనున్నది. క్రింద టేడాది శ్రీ యన్. టి. ఆర్. తమ పెద్దబ్బాయి జయకృష్ణ వివాహాం ఘనంగా జరిపించిన సంగతి పాఠకులకు తెలిసినదే.

ఏడాది తర్వాత మళ్ళీ రామారావు గారింట జరిగే యీ కళ్యాణానికి కావలసిన ఏర్పాట్లన్నీ చురుకుగా సాగుతున్నాయి.

వరుడు చి. డాక్టర్ గణేశ్వరరావు. ఈ యువకుడు ఏలూరు తాలూకా నాయుడు గూడెం వాస్తవ్యులయిన శ్రీ గారపాటి చిన కనకయ్య చౌదరిగారి రెండవ కుమారుడు. వధువు చి. సౌ. లోకేశ్వరి ప్రస్తుతం మెడిసన్ చదువుతున్నది. త్వరలో డాక్టర్ కాబోతున్నది. ఈ వివాహం మే 24 వ తేదీ తెల్లవారు ఝూమున గం. 4.27 ని.లకు మద్రాసులోని మైలాపూర్‌లో గల రాజేశ్వరీ కళ్యాణమంటపంలో జరుగుతుంది.

సినిమా రంగంలోని ప్రముఖుడూ, రాజకీయ రంగంలోని ప్రముఖుడూ ఇలా కలిసి వియ్యమందటం ముదావహమనీ, ఆ వివాహ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగగలదనీ పరిశ్రమలోని పరిశీలకులు భావిస్తున్నారు.

కృష్ణ తమ్ముడి పెళ్లి

'మోసగాళ్ళకు మోసగాడు' చిత్రం నిర్మించి, సంచలనం సృష్టించిన నిర్మాత జి. ఆదిశేషగిరిరావు—హీరో కృష్ణకు రెండవ తమ్ముడు. ఈ యువ నిర్మాత వివాహం ఏప్రిల్ 9న జరుగబోతున్నది. వధువు చి. సౌ. లలితా ప్రమీల. తెనాలి తాలూకా, బుర్రిపాలెం వాస్తవ్యులయిన శ్రీ శాఖమూరి భాగ్యరామయ్య గారి పుత్రిక. వరుడు చి. ఆదిశేషగిరిరావు స్వగ్రామమూ బుర్రిపాలెమే.

కృష్ణ చెల్లెలి వివాహం

హీరో కృష్ణ— తన తమ్ముడి పెళ్లితో పాటు చెల్లెలు చి. సౌ. లక్ష్మీతులసీదేవి వివాహం కూడా తలపెట్టారు. వరుడు చి. సూర్యనారాయణ. గుడివాడ తాలూకా, రిమ్మనపూడి వాస్తవ్యులయిన లేటు ఉప్పల పాటి పూర్ణసుబ్బారావుగారి పెద్దకుమారుడు. ఈ రెండు వివాహాలూ ఏప్రిల్ 9న మద్రాసులోని రాజేశ్వరీ కళ్యాణ మంటపంలో జరుగుతాయి. చి. ఆదిశేషగిరిరావు వివాహం తెల్లవారు ఝూమున గం. 4—5 మధ్యనా, చి. సౌ. లక్ష్మీతులసీదేవి వివాహం ఉదయం గం. 7—20 ని.లకూ జరుగుతాయి.

—మోహన్ కుమార్

పుస్తకాలు

హిస్టారికల్ అటాస్ (తెలుగు)

రచన— ముప్పాళ హనుమంతరావు. యం. ఏ. 72 పేజీలు. వెల: రూ. 3—00. ప్రచురణ— కమలా పబ్లికేషన్స్, రాజమండ్రి.

దేశంలో అన్ని రంగాల్లోను అనేకమైన మార్పులు వస్తున్న యీ సమయంలో ప్రజలు చరిత్రను గురించి తెలుసుకోవలసిన అవసరం రోజురోజుకు పెరుగుతున్నది. కాని ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులకు చరిత్ర గ్రంథాలు అందుబాటులో లేవు. దీనికి కారణం అవి అన్నీ యింగ్లీషు భాషలో ఉండడమే.

ఈ పరిస్థితిలో దేశ చరిత్రను గురించి దేశభాషల్లో పుస్తకాలు ప్రచురించడం చాలా అవసరం. ఈ రంగంలో విశ్వవిద్యాలయాల ద్వారా యింతవరకు జరిగిన కృషి చాలా తక్కువ. అందుచేత ఆ శాఖకు సంబంధించిన వ్యక్తులు తెలుగు భాషలో చరిత్రకు సంబంధించిన పటాల పుస్తకాన్ని వెలువరించడం మిక్కిలి సంతోషించవలసిన విషయం.

సింధునదీ నాగరికత కాలం మొదలు కొని ఆంగ్లేయులు పూర్తిగా మన దేశాన్ని ఆక్రమించుకొన్న కాలంవరకు గల మధ్యకాలంలో ముఖ్యమైన రాజులు పరిపాలించిన ప్రాంతాలను సూచించే పటాలు 31 యీ పుస్తకంలో ఉన్నాయి.

ఆ పటాలకు సంబంధించిన చరిత్ర వివరణతో పాటు ఆయా కాలాల్లో ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను గురించి కూడా క్లుప్తంగా చెప్పబడింది. దీనివలన యీ పుస్తకం యొక్క ఉపయోగం పెరిగింది.

హర్ష సామ్రాజ్యాన్ని గురించి డాక్టరు మజుందారు అభిప్రాయం, ఇల్‌టిట్‌మష్ సామ్రాజ్యాన్ని గురించి డాక్టరు శ్రీవాస్తవ అభిప్రాయం కూడా యిందులో వివరించ బడ్డాయి.

విద్యార్థులకు, తెలుగు భాషలో దేశ చరిత్ర తెలుసుకోదలిచిన వారికి యీ పుస్తకం మిక్కిలి ఉపయోగకరంగా ఉంటుంది.

ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన దేశ పటాలతో కూడా యిటువంటి పుస్తకం యీ రచయిత త్వరలో కూర్చగలరని మనం ఆశిద్దాం.

—మహేష్

నవల—నాటకరంగం:

రెండో పెళ్లి

రచన: శ్రీ భూపతి. (ఎమెస్కో నవల) 142 పేజీలు. రు. 2— ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాద్.

సుశీల నష్టజాతకురాలని ధృవపరచింది లోకం. పుట్టగానే తల్లినీ, తరవాత నాయనమ్మనీ, ఆ తర్వాత సవితల్లి కొడుకునీ మింగిందట.

పోనీ— పెళ్లి సంబంధమేనా కుదిరిందా? మొదట అనుకున్న పెళ్లికొడుకు అర్థాయుష్షువాడై పోయాడు. తను ప్రేమించిన సంబంధమూ కలిసిరాలే. రామం తనని ప్రేమించబోతే అది ప్రమాదించింది. ఛ— పెళ్లి పెటాకులూ వొద్దనుకుని సుశీల మళ్లీ చదువు సాగించింది. ఆమె జీవితం, దానితోపాటు ఆమె తండ్రి జీవితం కూడా కొత్త మలుపు తిరిగాయి.


మళ్లీ ఆమె పెళ్లి ప్రస్తావన తెచ్చారు పెద్దలు. 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అన్న పెద్దల మాటకి తలవంచింది. ఆమె మెళ్లో మూడుమూళ్లూ పడ్డాయి. చెల్లెలు సరోజ కాపరంకంటే తన కాపరం నయమనుకుంది సుశీల. సవితల్లి కాంతమ్మా అలానే అనుకుంది. తండ్రీ నమ్మాడు.

అయితే— నిలకడలేనిదాకాని నిజం తెలియతే. భర్త అనురాగాన్ని పంచుకునేందుకు సుశీలకు పూర్తి హక్కు లేకపోయింది. ఆమె స్థానం అంతకుముందే మరోవ్యక్తి ఆక్రమించుకున్నది. పెళ్లికి ముందు ఎన్ని చిక్కులు భరించిందో, సుశీల పెళ్లయ్యాక అంతకు మించిన సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది.

చూడగా— లోకంలో మానవుల సంకల్పాలన్నిటినీ దేవుడు సాఫీగా సాగనివ్వడనే పరమసత్యాన్ని ఈ నవలలో సొగసుగా మలిచారు రచయిత. అయితే 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అనే సూక్తిని ఈనాడు వనితాలోకం ఆమోదిస్తుందా!—

— [illegible]

Printed and Published by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1; and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.
Editor : S. Sambhu Prasad.



అందాలుచిందే ఈ సుందరికి రెండు పెంపుడు పిల్లులున్నాయి. అందుకే జాకీస్ట్రీ వెన్‌ఎన్
ఉన్నఊళ్లోనే వుంటూ వేసవిలో సముద్రస్నానాలు, ఈతకొట్టడం,
తైలవర్ణ చిత్రాలు గీయడం లాంటివి చేస్తుంది.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

